ఈనాడు
రాజన్న సిరిసిల్ల

మంగళవారం 29 ఆగస్టు 2017 | 16 పేజీలు

రాజన్న సన్నిధిలో భక్తుల రద్దీ



స్వామి దర్శనానికి బారులు తీరిన భక్తులు

వేములవాడ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు స్వామివారి దర్శనానికి తరలి రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ముందుగా భక్తులు కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించుకొని ధర్మగుండంలో పవిత్ర స్నానాలు చేసి స్వామి వారికి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామి మిగతా 2లో..

స్వచ్ఛత సరే.. పరిశుభ్రత పట్టదా?



ఇల్లంతకుంటలో డంపింగ్ యార్డు లేక రహదారి పక్కన చెత్త నిల్వ

- మూలకు చేరిన ట్రైసైకిళ్లు
- ముందుకు సాగని డంపింగ్ యార్డుల నిర్మాణం

రాజన్న సిరిసిల్ల జిల్లా స్వచ్ఛభారత్ మిషన్ దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో 652 జిల్లాలతో పోటీ పడి 20వ ర్యాంకును కైవసం చేసుకుంది. తెలంగాణ రాష్ట్రంలో మొదటి బహిరంగ మల మూత్ర విసర్జన రహిత (స్వచ్ఛ) జిల్లాగా చోటు సాధించుకుంది. జిల్లా వ్యాప్తంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో వందశాతం ప్రగతి సాధించిన జిల్లా.. పల్లెల్లో చెత్తసేకరణ.. డంపింగ్‌యార్డుల నిర్మాణంలో మాత్రం పూర్తిగా వెనకబడటం గమనార్హం.

జిల్లాలో డంపింగ్‌యార్డుల తీరు
నిర్మించాల్సినవి: 293
ప్రగతిలో ఉన్నవి: 206
పూర్తయినవి: 1
కేటాయించిన నిధులు: రూ.4.28 కోట్లు
ఖర్చు చేసినవి: రూ.1.88 కోట్లు

సిరిసిల్ల

గ్రామీణ ప్రాంతాల్లో చెత్తాచెదారాన్ని దూరం చేయాలనే సదాశయం చిన్నబోతోంది. పంచాయతీల ప్రణాళిక లోపం.. పారిశుద్ధ్య సిబ్బందిలేమి.. అధికారుల పర్యవేక్షణ లోపం పల్లెలు పరిశుభ్రతకు దూరమవుతున్నాయి. జిల్లాలో డంపింగ్ యార్డుల నిర్మాణం అనే ఊసేలేకుండా పోయింది. కూలీల శ్రమ ఫలించేలా.. ఇంటి నుంచి చెత్త దూరమయ్యేలా రూపొందించిన కార్యక్రమం మొక్కుబడిగా మారిపోయింది. జిల్లాలో 211 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రతి పంచాయతీ, అనుబంధ గ్రామాల్లో డంపింగ్ యార్డులను నిర్మించి, రోజువారీగా గ్రామాల్లోని ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించి డంపింగ్ యార్డులకు తరలించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలనేది ప్రభుత్వ లక్ష్యం. దీని కోసం జిల్లాలో 297 నిర్మాణాలకు ఉపాధి హామీ పథకంలో ప్రతిపాదనలు పంపారు. వీటిలో 293 పనులకు రూ.4.28 కోట్లతో అనుమతులు మంజూరుకాగా 206 పనులను ప్రగతి దశలోనే ఉన్నాయి. డంపింగ్ యార్డుల నిర్మాణానికి ఉపాధి హామీ పథకంలో రూ.1.88 కోట్ల నిధులను ఖర్చు చేయగా ఇప్పటికి మిగతా 2లో..



నిరుపయోగంగా మారిన ట్రైసైకిళ్లు

ఇసుకే బంగారమాయె!



- మానేరు, మూలవాగులో 1.32 కోట్ల క్యూబిక్ మీటర్ల లభ్యత
- టీఎస్ఎండీసీ ఆధ్వర్యంలో తీసింది 23 లక్షల క్యూబిక్ మీటర్లే
- ప్రభుత్వానికి రూ. 126.50 కోట్ల ఆదాయం
- మధ్యమానేరులో నీటి నిల్వతో మునగనున్న ఇసుక



గత ఏడాది జలాశయంలోనికి నీరు వచ్చి చేరడంతో మునిగిన ఇసుక నిల్వలు

మధ్యమానేరు జలాశయ నిర్మాణం పూర్తికావస్తుండటంతో ఈ ఏడాది పది టీఎంసీల నీటిని నిల్వ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. అయితే జలాశయంలో ఉన్న మానేరు, మూలవాగులోని ఇసుక నీటి నిల్వతో మునగనుంది. 1.32 కోట్ల క్యూబిక్ మీటర్ల ఇసుక లభ్యత ఉండగా టీఎస్ఎండీసీ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 23 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను మాత్రమే తరలించారు. ఇసుక తరలింపు ద్వారా ప్రభుత్వానికి సుమారు రూ.126.50 కోట్ల ఆదాయం సమకూరింది. దీంతోపాటు రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలకు మధ్యమానేరు ముంపు వాగుల్లో నుంచి ఇసుక తరలింపునకు అనుమతులు ఇస్తున్నారు. అయినప్పటికి జలాశయంలో నీటిని నిల్వ చేయాలన్న నిర్ణయంతో లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక నీట మునగనుంది.

బోయినపల్లి, న్యూస్‌టుడే

బోయినపల్లి మండలం మాన్వాడ వద్ద ప్రభుత్వం 25.873 టీఎంసీల సామర్థ్యంతో మధ్యమానేరు జలాశయ నిర్మాణం చేపడుతున్నారు. జలాశయ నిర్మాణంలో బోయినపల్లి, వేములవాడ గ్రామీణం, తంగళపల్లి మండలాల్లోని గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి. ఆయా మండలాల్లో మానేరు, మూలవాగులు ఉన్నాయి. ఇక్కడి వాగుల్లో నాణ్యమైన ఇసుక లభ్యత ఉండటంతో ఇసుకకు మంచి గిరాకీ ఉంటుంది. బోయినపల్లి మండలంలో కొదురుపాక, శాభాష్‌పల్లి, వరదవెల్లిలో మూలవాగులు, రుద్రవరం, అనుపురం, కొడుముంజ, చీర్లవంచ, చింతల్‌ఠాణా, మాన్వాడలో మానేరు వాగులు ఉన్నాయి. జలాశయంలో పది టీఎంసీల నీటిని నిల్వ చేయాలన్న లక్ష్యంతో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జలాశయంపైన ఉన్న నర్మాల వాగులోనికి వరద నీరు వచ్చి చేరుతుండటం, వర్షాలు కురుస్తుండటంతో మధ్యమానేరు జలాశయంలోనికి నీరు వచ్చి చేరే అవకాశం ఉంది. జలాశయంలోనికి నీరు వచ్చి చేరితే వాగుల్లోని ఇసుక నీట మునుగుతుంది.

ఇసుక తరలింపుతో...

జలాశయంలోని ఇసుక నీట మునిగే మిగతా 2లో..

మర నేత.. మారేనా రాత

- మగ్గాల ఆధునికీకరణకు ప్రభుత్వం మొగ్గు
- నాణ్యత మారితేనే ప్రయోజనం
- భయపెడుతున్న గత అనుభవం

వ్యవసాయం తర్వాత కీలకంగా ఉన్న నేత పరిశ్రమను ఆదుకోవడం... ఆ రంగంపై ఆధారపడిన వారికి భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో కీలకమైన అడుగు వేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మరమగ్గాల ఆధునికీకరించాలని నిర్ణయించుకుంది. ఇందుకయ్యే వ్యయాన్ని సగం తాను భరించడంతో పాటు మిగతా సగం కేంద్రం నుంచి రాబట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటోంది. తాత్కాలిక ఉపశమనాలతో పరిస్థితి మారకపోవడంతో శాశ్వత మార్పు తెచ్చేందుకు ప్రయత్నిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యతో ఉమ్మడి జిల్లాకే ఎక్కువ ప్రయోజనం కలగనుంది.



ఈనాడు, కరీంనగర్

రాష్ట్రవ్యాప్తంగా 68 వేల మరమగ్గాలు ఉండగా ఇందులో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రమైన సిరిసిల్లలో 35 వేలు, కరీంనగర్ జిల్లా పరిధిలోని చొప్పదండి, గర్షకుర్తి, చామనపల్లి, కొత్తపల్లిల్లో మరో మూడు వేలు కలిపి మొత్తంగా 38 వేల మర మగ్గాలున్నాయి. రాష్ట్రంలో మరమగ్గాల్లోని 56 శాతం మరమగ్గాలు ఈ రెండు జిల్లాల పరిధిలోనే ఉన్నాయి. ఇవన్నీ పాతవే. వస్త్రోత్పత్తి రంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటున్న తమిళనాడు, గుజరాత్, మహారాష్ట్రల్లోని నేత కేంద్రాల్లోని ఉత్పత్తిదారులు మర మగ్గాలను ఎప్పటికప్పుడు ఆధునికీకరించుకుంటూ మారుతున్న కాలానికి అనుగుణంగా వస్త్రాలను తయారు చేస్తూ పోటీరంగంలో ముందంజలో నిలుస్తున్నారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు వారికి వెన్నుదన్నుగా నిలుస్తుండడం, యజమానులు, కార్మికుల్లో చొరవ, మార్కెటింగ్‌తో వస్త్రోత్పత్తి రంగాన్ని ఆ రాష్ట్రాలు శాసిస్తున్నాయి. మన దగ్గర ఇవన్నీ లోపించడంతో నానాటికీ మర మగ్గాల పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోతోంది..

నవీకరణతో

ప్రస్తుతం 38 వేల మర మగ్గాలను ఆధునికీకరించాలని ప్రభుత్వం మిగతా 2లో..

వ్యయానికి తగ్గ ఫలితం రావాలంటే...

ఒక్కో మర మగ్గం ఆధునికీకరణకు రూ.40 వేలు వెచ్చించనున్నారు. ఈ లెక్కన మన రెండు జిల్లాల పరిధిలోని 38 వేల మర మగ్గాలకు రూ.152 కోట్లు వ్యయం కానుంది. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరి సగం భరించనున్నాయి. ఇంత మొత్తం వెచ్చిస్తున్నప్పుడు దానికి తగిన ఫలితం రావాలంటే రెండు ప్రభుత్వాలు, యజమానులు, కార్మికులు తగిన చొరవ చూపాల్సి ఉంది. మగ్గాల నవీకరణ పూర్తయిన తర్వాత మేలు రకం వస్త్రాల ఆర్డర్లు వచ్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూడాలి. ప్రస్తుతం బతుకమ్మ చీరలు, ఏక రూప దుస్తులు ఇలా పలు రకాల ఆర్డర్లు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోంది. వీటితో పాటు మరిన్ని ఆర్డర్లు వచ్చేలా చూడాలి. యజమానులు, కార్మికులు సైతం నవీకరణతో ద్వారా లబ్ధిపొందేందుకు అవసరమైన వస్త్రం ఆర్డర్లు తెచ్చుకోవడం పాటు అవసరమైన నైపుణ్యం పెంపొందించుకోవాలి. అప్పుడే ప్రయోజనం ఉంటుంది.

ఇసుకే బంగారమాయె!

(మొదటి పేజీ తరువాయి) అవకాశం ఉండటం, రాష్ట్రంలో ఇసుక కొరత ఉండటంతో ప్రభుత్వం మధ్యమానేరు ముంపు వాగుల్లో టీఎస్ఎండీసీ ఆధ్వర్యంలో ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేసింది. వేములవాడ గ్రామీణ మండలం ఆరెపల్లిలో 8 లక్షల క్యూబిక్ మీటర్లు, బోయినపల్లి మండలం కొదురుపాక ఇసుక రీచ్‌లో 10 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వగా ఇసుక తరలింపు పూర్తయింది. వేములవాడ గ్రామీణ మండలం కొడుముంజలోని వాగులో 10 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వగా ఇప్పటి వరకు సుమారు 5 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక తరలించినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇసుక తరలింపు ద్వారా ఇప్పటి వరకు ప్రభుత్వానికి రూ.126.50 కోట్ల ఆదాయం సమకూరినట్లు సమాచారం.

జలాశయాలు, రెండు పడక గదుల ఇళ్లకు...

మధ్యమానేరు జలాశయంలో 1.32 కోట్ల క్యూబిక్ మీటర్ల ఇసుక లభ్యత ఉండగా టీఎస్ఎండీసీ ఆధ్వర్యంలో 28 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక రవాణాకు అనుమతి ఉంది. ఇప్పటికే 23 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక తరలింపు పూర్తయింది. మిగిలిన 1.5 కోట్ల క్యూబిక్ మీటర్ల ఇసుక తరలింపునకు జలాశయాల నిర్మాణాలు, రెండు పడక గదులు, నిర్వాసితులు నిర్మించుకుంటున్న ఆర్అండ్ఆర్ కాలనీలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారు. రెండు పడక గదుల ఇళ్లు, నిర్వాసితులకు ఉచితంగా ఇసుక రవాణాకు అనుమతులు ఇస్తున్నారు.

4 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకకు అనుమతి

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలకు బోయినపల్లి మండలం కొదురుపాక, శాభాష్‌పల్లి మూలవాగుల్లో నుంచి ఇసుక తీసుకెళ్లడానికి అనుమతులు ఇచ్చారు. జగిత్యాల, సిద్ధిపేట, గజ్వేల్, చందుర్తి, గ్రేటర్ హైదారాబాద్ పరిధిలోని ఇళ్ల నిర్మాణాలకు 4 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక తరలింపునకు రెవెన్యూ అధికారులు అనుమతులు ఇవ్వగా ఇసుక తరలింపు కొనసాగుతుంది.

నీట మునకతో ఎదురుకానున్న ఇబ్బందులు

గత ఏడాది సెప్టెంబరులో జలాశయంలోనికి ఎగువ మానేరు, వరదకాలువ నుంచి నీరు రావడంతో నాలుగు టీఎంసీల నీరు వచ్చి చేరింది. దీంతో కొదురుపాకలో టీఎస్ఎండీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రీచ్ మూతపడింది. మధ్యమానేరు ముంపు నిర్వాసితులు ఆర్అండ్ఆర్ కాలనీల్లో జోరుగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. జలాశయంలో పది టీఎంసీల నీటిని నిల్వ చేసినట్లయితే మానేరు, మూలవాగుల్లో నీరు ఉండటం వల్ల ఇసుక కొరత ఏర్పడుతుంది. నిర్వాసితులతోపాటు జలాశయాలు, రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలకు ఇబ్బందులు ఎదురుకానున్నాయి. అయితే ఇప్పటికే ముంపు నిర్వాసితులు అనేక మంది ఇసుకను ముందస్తుగా నిల్వ ఉంచుకున్నారు. జలాశయంలో నీటి నిల్వ ఉండటం వల్ల లక్షల ఎకరాలకు సాగు నీరు అందనుంది.

నీరు తగ్గుముఖం పడితేనే...: రాజిరెడ్డి, టీఎస్ఎండీసీ జీఎం



మధ్యమానేరు జలాశయంలోని వాగుల్లో టీఎస్ఎండీసీ ఆధ్వర్యంలో 28 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక తరలింపునకు మూడు రీచ్‌లు ఏర్పాటు చేయగా ఇప్పటికే 23 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక తరలింపు పూర్తయింది. కొడుముంజ వాగులో రీచ్ కొనసాగుతుంది. జలాశయంలో నీరు నిల్వ ఉంటే ఇసుక తరలింపు సాధ్యపడదు. నీరు తగ్గుముఖం పట్టి ఇసుక తరలించేందుకు వీలుంటే ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాము. ఇతర ప్రాంతాల్లో ఇసుక రీచ్‌లు ఉండటం వలన ఇసుక కొరత ఉండదు.

విశ్వబ్రాహ్మణులకు సంక్షేమ అభివృద్ధి నిధులు కేటాయించాలి

సిరిసిల్ల(విద్యానగర్), న్యూస్‌టుడే: విశ్వబ్రాహ్మణులకు సంక్షేమ అభివృద్ధి నిధులను కేటాయించాలని తెలంగాణ విశ్వబ్రాహ్మణ సమాఖ్య జిల్లా అధ్యక్షులు తిప్పవరం రవీందర్ ఒక ప్రకటనలో కోరారు. స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలవుతున్నప్పటికీ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి పథకాలు కేటాయించకపోవడం బాధాకారమని పేర్కొన్నారు. ప్రస్తుతం 200 కోట్ల రూపాయలు కేటాయించినట్లు ప్రకటించినప్పటికీ దాదాపు ఆరునెలలైనా నిధులు విడుదల చేయలేదని తెలిపారు. విశ్వబ్రాహ్మణులకు వెయ్యి కోట్ల రూపాయల సంక్షేమ నిధిని కేటాయించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలిపారు. విశ్వబ్రాహ్మణ జయశంకర్ స్మారక భవనంకై 5 ఎకరాల స్థలం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

సిరిసిల్లలో రైస్‌బకెట్ ఛాలెంజ్ ప్రారంభం



రైస్ బకెట్ ఛాలెంజ్ పథకాన్ని ప్రారంభిస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు

సిరిసిల్లపట్టణం, న్యూస్‌టుడే: సిరిసిల్లలోని ధరణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైస్ బకెట్ ఛాలెంజ్ పథకాన్ని సోమవారం భావనరుషినగర్‌లో ప్రారంభించారు. గత మూడేళ్ల నుంచి ఈ కార్యక్రమాన్ని స్వచ్ఛంద సంస్థ సభ్యులు నిర్వహిస్తుండగా ఈ ఏడాది ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో ప్రజలంతా భాగస్వాములు కావాలని, తోచినంత బియ్యాన్ని రైస్ బకెట్‌లో పోయాలని సంస్థ సభ్యులు పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఐదు క్వింటాళ్ల బియ్యాన్ని సేకరించి వంద మందికి పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ధరణి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు వింధ్యారాణి, జయసింహారెడ్డి, రాము, దిలీప్, కుమారస్వామి, పునిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత సరే.. పరిశుభ్రత పట్టదా?

(మొదటి పేజీ తరువాయి) పూర్తయింది మాత్రం ఒక్కటే కావడం గమనార్హం.

పనుల్లో జాప్యం.. ట్రై సైకిళ్లు నిరుపయోగం

ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతి గ్రామంలో రెవెన్యూ అధికారులు ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి పంచాయతీ అధికారులకు అప్పగించారు. ఇలా గుర్తించిన స్థలంలో అవసరాల మేరకు 500 గజాల స్థలంలో డంపింగ్‌యార్డులను నిర్మించాలి. ఇందులో కూలీల వేతనం వారు చేసిన పని దినాలుగా చెల్లిస్తారు. చెత్త సేకరణకు జిల్లాలో 412 ట్రై సైకిళ్లు కొనుగోలు చేశారు. పారిశుద్ధ్య సిబ్బంది లేని పంచాయతీల్లో ఉపాధి కూలీలను కేటాయించి ట్రై సైకిళ్ల ద్వారా గ్రామంలోని చెత్తను సేకరించేందుకు వారంలో సగటు వేతనాన్ని నిర్ణయించారు. ఆయా గ్రామ పంచాయతీలు వీలును బట్టి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే విధానాన్ని అమలు చేస్తే పల్లెలు స్వచ్ఛత దిశగా అడుగేయాలనే ఉద్దేశంతో ప్రణాళికలు రూపొందించారు. చెత్త సేకరణతోపాటు సేంద్రియ ఎరువు తయారీ చేయాలనేది ఈ పథకం పూర్తి ఉద్దేశం. కాగా గ్రామాల్లో ఎక్కడా డంపింగ్ యార్డుల నిర్మాణం పూర్తికాలేదు. ఫలితంగా చెత్త సేకరణ కోసం కొనుగోలు చేసిన ట్రై సైకిళ్లు నిరుపయోగంగా మారాయి.

అడ్డంకులే అధికం

గ్రామాల్లో పరిశుభ్రతకు పెద్దపీట వేసేవిధంగా డంపింగ్ యార్డుల నిర్మాణానికి పనుల ప్రణాళికలు రూపొందించిన ఉపాధి హామీ సిబ్బంది వాటిని పూర్తిచేయడంలో మాత్రం వెనుకంజ వేస్తున్నారు. గుర్తించిన స్థలంలో నిర్మాణాలకు ప్రజాప్రతినిధులు సహకరించకపోవడం.. ప్రభుత్వ స్థలాల కబ్జాల కారణంగా మొదలుపెట్టిన పనులను అడ్డుకోవడం వంటివి జరిగాయి. వీటికి తోడు గ్రామాలకు దూరంగా ఉండటం, ఇరుగ్రామాల పొలిమేరలో సమస్యగా మారుతున్నవి కొన్ని ఉన్నాయి. మధ్యమానేరు పునరావాస కాలనీల్లో స్థలాభావ సమస్య ఉంది. కొన్ని కాలనీల్లో ప్రభుత్వ స్థలం ఉన్నా నిర్మాణాలకు ముందుకు రావడం లేదు. కారణం ముంపు గ్రామాల్లో పంచాయతీ కార్యాలయం ఉండటం, సిబ్బంది ముంపు గ్రామాలకే పరిమితం కావడంతో కాలనీలపై పట్టింపు లేకుండా పోయింది.

మర నేత.. మారేనా రాత

(మొదటి పేజీ తరువాయి) నిర్ణయించింది. ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా త్వరలోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. మర మగ్గాల ఆధునికీకరణతో వస్త్రోత్పత్తి పెరగడంతో పాటు నాణ్యత పెరగనుంది. నవీకరణను ఎనిమిది మగ్గాలకే పరిమితం చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. మన దగ్గర ఒకొక్కరికి తక్కువలో తక్కువగా ఎనిమిది మరమగ్గాలున్నాయి. ఇళ్లలో.. చిన్న చిన్న షెడ్లలో ఎనిమిది నుంచి నలభై మగ్గాలు నడిపే వారి సంఖ్య ఎక్కువ. రెండు వందల వరకు మగ్గాలున్న వారు ఉన్నారు. టెక్స్‌టైల్ పార్కులోని మగ్గాలు పెద్ద వ్యాపారుల చేతిలో ఉన్నాయి. ఎనిమిది మగ్గాలు కాకుండా కనీసం 15 నుంచి 20 మగ్గాల వరకు నవీకరణ చేయాలని యజమానులు కోరుతున్నారు. అప్పుడు మిగిలిన వాటికి తాము చేసుకోగలమనే భావన వారిలో వ్యక్తమవుతోంది. ప్రస్తుతం సిరిసిల్లలోని మర మగ్గాలపై పాలిస్టర్ వస్త్రాలు ఉత్పత్తి మాత్రమే జరగుతోంది. నవీకరణతో ఇతర వస్త్రాలు చేసే వీలుంటుందని భావన వ్యక్తమవుతోంది. అలాగే వేగంగా వస్త్రోత్పత్తి సాగడం, ఎక్కడైనా పొరపాట్లు జరిగితే మగ్గం నుంచి సూచనలు రావడం.. ఇతర రాష్ట్రాల్లో ఉత్పత్తి అవుతున్న దుస్తులకు దీటుగా నాణ్యత వచ్చే అవకాశం ఉంది. ఫలితంగా మగ్గాలు నిరంతరం నడవడంతో పాటు యజమానులకు మిగులు.. కార్మికులకు చేతినిండా పని దొరికే అవకాశం ఉంది.

అలా కాకుంటే మేలు

2014 ఎన్నికలకు ముందు కేంద్ర జౌళి శాఖ మంత్రిగా ఉన్న కావూరి సాంబశివరావు సిరిసిల్లకు వచ్చారు. మగ్గాల ఆధునికీకరణకు హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో యూపీఏ స్థానంలో ఎన్డీఏ అధికారంలోకి రావడంతో ఆ ప్రక్రియ మూలనపడింది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం చొరవతో జిల్లా పరిధిలో అయిదువేల మర మగ్గాలను నవీకరించారు. ఒక్కో మగ్గానికి రూ.25 వేల వరకు వెచ్చించారు. సరైన సాంకేతిక వినియోగించకపోవడం.. నవీకరణకు తగ్గట్లు నాణ్యమైన వస్త్రాల ఆర్డర్లు రాకపోవడం.. కొత్త రకమైన సమస్యలతో అదనంగా కార్మికులను నియమించాల్సి రావడంతో భారం ఎక్కువై ఇవి నష్టదాయకంగా పరిణమించాయి. ఫలితంగా ఈ మగ్గాలకు అదనంగా అమర్చిన సామగ్రిని తీసివేశారు. ఫలితంగా ఆ నిధులన్నీ వృథా అయ్యాయి. తాజా మార్పుల్లోనైనా అన్ని రకాలుగా లాభదాయకంగా ఉండే విధంగా మగ్గాలను ఆధునికీకరించాలని యజమానులు, కార్మికులు కోరుతున్నారు.

కల్తీ మసాలాల పట్టివేత



పోలీసులు పట్టుకున్న కల్తీ మసాలాలు, అల్లం, వెల్లుల్లి

సిరిసిల్లపట్టణం, న్యూస్‌టుడే: సిరిసిల్లలో టాస్క్‌ఫోర్స్ పోలీసుల ఆధ్వర్యంలో కల్తీ మసాలాలను సోమవారం పట్టుకున్నారు. గణేశ్‌నగర్‌కు చెందిన వడ్డేపల్లి రాజేశం అల్లం, వెల్లుల్లి, గరం మసాలా, కొబ్బరిపొడి పదార్థాలను కల్తీ చేస్తూ ఎలాంటి అనుమతి లేకుండా అమ్ముతున్నాడనే సమాచారం మేరకు ఎస్సైలు ఉపేందర్, శేఖర్‌ల ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. అతని ఇంటిలో మూడు క్వింటాళ్ల కల్తీ పదార్థాలను స్వాధీనం చేసుకున్నామని, రాజేశంపై కేసు నమోదు చేశామని పోలీసులు వివరించారు.

మనస్తాపంతో వృద్ధురాలి ఆత్మహత్య

ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన గుండారపు గాలవ్వ(60) పురుగుల మందు తాగి సోమవారం ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఆయన కథనం మేరకు... గాలవ్వ భర్త వెంకట్‌రెడ్డి నాలుగేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించగా అందుకు అతను ససేమిరా ఒప్పుకోలేదు. భర్త ఆరోగ్య పరిస్థితిపై బెంగపెట్టుకున్న గాలవ్వ తీవ్ర మనస్తాపానికి గురైంది. ఎవరూ లేని సమయంలో ఇంటి మొదటి అంతస్తు గదిలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. గాలవ్వ పెద్ద కుమారుడు వేణురెడ్డి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ చెప్పారు.

సిరిసిల్ల రూరల్ సీఐగా అనిల్‌కుమార్



సిరిసిల్లగ్రామీణం, న్యూస్‌టుడే : సిరిసిల్ల రూరల్ సీఐగా పనిచేస్తున్న శ్రీధర్ బదిలీపై వెళ్లగా ఆ స్థానంలో పెద్దపల్లి జిల్లాలో ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్న వి.అనిల్‌కుమార్ (సీఐ) బదిలీపై సిరిసిల్లకు వచ్చి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 2004లో ఉద్యోగంలో చేరిన అనిల్‌కుమార్ వేములవాడలో ప్రొబేషన్ ఎస్సైగా ఆరు నెలలు పనిచేసి అక్కడి నుంచి చందుర్తి, కల్వశ్రీరాంపూర్, అడవిముత్తారం, హుస్నాబాద్‌లో పనిచేశారు. అనంతరం ఉద్యోగోన్నతిపై 2014లో కోరుట్ల, పెద్దపల్లి, గోదావరిఖనిలో ఇంటెలిజెన్స్ సీఐగా పనిచేసి బదిలీపై సిరిసిల్లకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తితే నేరుగా తమకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

రాజన్న సన్నిధిలో భక్తుల రద్దీ

(మొదటి పేజీ తరువాయి) వారిని దర్శించుకొని తరించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయంలో స్వామి వారికి వివిధ పూజలు చేసి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఈవో దూస రాజేశ్వర్, ఆలయ సిబ్బంది పర్యవేక్షించి భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టారు. రాజన్న సన్నిధిలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు గోపన్నగారి శంకరయ్య, అర్చకులు పాల్గొన్నారు.

నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

న్యూస్‌టుడే, కరీంనగర్ పట్టణం: జిల్లా పరిషత్ ఖజానా ఖాళీ అయ్యింది.. పాలనాపరమైన కార్యక్రమాలు మినహా ప్రత్యేకంగా జిల్లా పరిషత్ నుంచి గత మూడేళ్లలో జరిగిన అభివృద్ధి అంతంతమాత్రమే.. ప్రత్యేకంగా నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రిని, మంత్రులను కోరినప్పటికీ స్పందన లేదు. గత జడ్పీ సమావేశాల్లో ప్రత్యేక తీర్మానాలు చేయడమే కాకుండా హామీలు తీసుకున్నప్పటికీ ఆచరణ లేదు. జిల్లాల విభజన తర్వాత జడ్పీకి సాధారణంగా రావాల్సిన నిధులు, ఆదాయం సాంకేతిక కారణాలతో ఆగిపోయాయి. వీటన్నింటి ఫలితంగా జడ్పీలో కాగితాల ఖర్చుకు సొమ్ము లేకుండా పోయింది. వచ్చే ఆదాయంలో 35 శాతం అభివృద్ధి పనులకు ఖర్చు చేయాలే కానీ.. నిధులు లేకపోవడంతో అభివృద్ధి పనుల నిధులను కూడా పాలనా నిర్వహణ ఖర్చుల కోసం మళ్లించి ఖర్చు చేసే దుస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు జరగనుంది. ఈ సమావేశానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ హాజరుకానున్నారు. ప్రత్యేకంగా జడ్పీ నుంచి ఆహ్వానం పంపారు. జిల్లా పరిషత్‌కు నిధుల కొరత ఉందని, గతంలో నూతన భవనం శంకుస్థాపన సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి దృష్టికి తీసుకెళ్లగా నిధులను సమకూరుస్తామని హామీ ఇచ్చారు. కానీ ప్రత్యేక నిధులు రాలేదు. ప్రస్తుతం జిల్లా పరిషత్ నిధులు లేక నిస్తేజంగా మారింది. మంత్రి రాకతోనైనా జిల్లా పరిషత్‌కు ప్రత్యేక నిధులు వస్తాయని సభ్యులు ఆశాభావంతో ఉన్నారు. జిల్లా పరిషత్ పరిస్థితిని వివరించేందుకు కూడా ఛైర్‌పర్సన్‌తో పాటు పలువురు సభ్యులు సిద్ధమవుతున్నారు. పది కోట్ల వ్యయంతో భవన నిర్మాణం చేపడుతున్న ప్రభుత్వం అదే దిశగా నిధులు ఇచ్చి జిల్లా పరిషత్‌ను పటిష్ఠం చేయాలని భావిస్తున్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే: అదనపు వరకట్నం కోసం భార్యను వేధించిన సంఘటనలో ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లికి చెందిన పెద్దమైసన్నగారి అశోక్‌పై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...గొల్లపల్లికి చెందిన షార్వాణికి గంభీరావుపేటవాసి అశోక్‌తో 14 సంవత్సరాల కిందట వివాహమైంది. ఆ తర్వాత గొల్లపల్లికి ఇల్లరికం వచ్చాడు. ఎనిమిదేళ్లుగా గల్ఫ్ దేశానికి వెళుతూ వస్తున్నాడు. అదనంగా కట్నం తేవాలని భార్యను మానసిక, శారీరక వేధింపులకు గురిచేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అశోక్‌పై కేసునమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీనివాస్ పేర్కొన్నారు.

అసౌకర్యాలే.. ఆటాడేస్తున్నాయ్!

- ఏళ్లుగా పూర్తికాని క్రీడా పాఠశాల భవనాలు
- అంబేడ్కర్ స్టేడియం.. సమస్యలమయం
- వ్యాయామ ఉపాధ్యాయ సంఘాల్లో విభేదాలు
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం



క్రీడలంటే కేవలం పతకాలు.. ప్రోత్సాహకాలే కాదు.. మానసిక స్థైర్యం పెంపొందించుకునేందుకు ఉపయోగపడుతాయి. చిన్నతనం నుంచి విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తే నవభారత నిర్మాణంలో ముఖ్య భూమిక పోషిస్తారు. దేశాభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తారు.

-ప్రధాని నరేంద్రమోదీ



పరుగుల సాధనలో కవిత

చెడిపోయిన తరువాత ఇలా

సుందరంగా స్టేడియం రన్నింగ్ ట్రాక్..



న్యూస్‌టుడే, కరీంనగర్ క్రీడా విభాగం

కరీంనగర్ నుంచి క్రీడా జట్టు వచ్చిందంటే ఎదుటి వారిలో భయం ఏర్పడేది.. పోటీల్లో తలపడితే పతకాలతో తిరిగి రావడమే.. ఇది గత చరిత్ర.. అనుభవం ఉన్న శిక్షకులు.. సరైన శిక్షణ లేకపోవడం.. ప్రభుత్వపరంగా క్రీడల అభివృద్ధికి ప్రోత్సాహం లేకపోవడంతో క్రీడా ప్రాభవం మసకబారుతోంది. 2006లో మానేరు జలాశయం వద్ద నిర్మాణం ప్రారంభమైన ప్రాంతీయ క్రీడా పాఠశాల భవనం పదేళ్లుగా నిర్మాణ స్థాయిలో నిలిచిపోయింది. క్రీడలకు కేంద్ర బిందువుగా నిలిచిన అంబేడ్కర్ స్టేడియం.. ఇండోర్ గేమ్స్ కోసం నిర్మించిన స్టేడియం ఉపయోగంలోకి రాకపోగా నేడు అందులోనే క్రీడా పాఠశాలను కొనసాగించాల్సి వస్తోంది. సమస్యలు చుట్టుముట్టి అంబేడ్కర్ స్టేడియం కళావిహీనంగా మారిపోయింది. ఎంతో మంది అథ్లెటిక్స్ క్రీడాకారులను తీర్చిదిద్దితున్న రన్నింగ్ ట్రాక్ నేడు కళ తప్పింది.

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో బీఆర్ అంబేడ్కర్ స్టేడియం అన్ని తరహా క్రీడలకు అనువైనది.. అనేక రాష్ట్ర, జాతీయ పోటీలకు సైతం ఆతిథ్యం ఇచ్చి.. ఇతర రాష్ట్రాల క్రీడాకారులు, శిక్షకులు సైతం మెచ్చుకున్న ఘనత ఉంది. క్రమంగా అసౌకర్యాలు చుట్టుముట్టడంతో ప్రాభవం కోల్పోతోంది. కొత్త జిల్లాలు ఏర్పడటంతో క్రీడా నిర్వహణలతో పాటు క్రీడాకారులు సంఖ్య తగ్గుముఖం పట్టింది. రెండేళ్ల కిందట కరీంనగర్ పర్యటనకు వచ్చిన క్రీడా ప్రాధికార సంస్థ ఎండీ దినకర్‌బాబు ఉదయం నుంచి రాత్రి వరకు అనేక విషయాలపై అధికారులు, విద్యార్థులతో మాట్లాడారు. నెల రోజుల్లోనే క్రీడా దుస్తులతో పాటు క్రీడా పరికరాలు అందిస్తామని హామీ ఇచ్చారు. మరో రెండు సార్లు కరీంనగర్‌కు వచ్చినా హామీ మాత్రం నెరవేరలేదు. సొంతంగా క్రీడాకారులు కొనుగోలు చేసుకున్న వాటితోనే శిక్షణ అభ్యసిస్తున్నారు. క్రీడ పాఠశాలలో 4 నుంచి 10వ తరగతి వరకు అభ్యస్తున్న వారి సంఖ్య 170 వరకు ఉన్నా 6వ తరగతి చెందిన విద్యార్థులను మాత్రమే వివిధ అంశాల్లో శిక్షణ ఎంపిక చేస్తారు. జూడో, రెజ్లింగ్, జిమ్నాస్టిక్స్, బాస్కెట్‌బాల్, కనోయింగ్, కయాకింగ్, అథ్లెటిక్స్, ఈత, యోగా అంటి అంశాల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థుల్లో కొంత మంది విద్యార్థులు మాత్రమే పతకాలు సాధిస్తున్నారు.

కనిపించని క్రీడా సందడి

ఆగస్టు మాసం వచ్చిందంటే క్రీడాకారులకు.. వ్యాయామ ఉపాధ్యాయులకు పండుగే. మండల స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ పోటీలతో ఐదు నెలల పాటు పాఠశాల క్రీడా సమాఖ్య, అసోసియేషన్ల క్రీడా పోటీలతో బిజీగా గడుపుతారు. ఐదు నెలల సందడి మొత్తం ఆగస్టు నుంచే ప్రారంభిస్తారు. కానీ కరీంనగర్‌లో క్రీడా పోటీలు ప్రారంభమైనా సందడి కనిపించని పరిస్థితి. రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలో ఎస్.జి.ఎఫ్. కార్యదర్శుల నియామకం సాఫీగా సాగినా కరీంనగర్‌లో గందరగోళానికి దారి తీసింది. ఎస్.జి.ఎఫ్. కార్యదర్శి నియామకం.. రద్దు చేయడం.. మళ్లీ కొత్త కార్యదర్శిని నియమించడంతోనే కాలం గడిచిపోయింది. కొత్తగా మండలాలు ఏర్పడటంతో సమీప ప్రాంతాల్లోనే పోటీల నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. అనేక ప్రాంతాల్లో ఈనెల 30, 31 నాడే మండల స్థాయి పోటీలు నిర్వహిస్తున్నారు. వ్యాయామ విద్య ఉపాధ్యాయులు సైతం రెండుగా విడిపోవడం.. విద్యార్థుల ముందే వాగ్వాదానికి దిగడం చర్చనీయాంశంగా మారింది.

ఒలంపిక్స్ లక్ష్యంగా కసరత్తు



శిక్షకులు రమేశ్‌తో ...

ట్రాక్‌పై ఆమె పాదం మోపితే ప్రత్యర్థుల గుండెల్లో గుబులే.. పోటీలో దిగిందంటే పతకం సాధించడం ఆమె ప్రత్యేకత.. చిన్నతనం నుంచి శక్తికి మించి సాధన చేస్తూ నేడు ఒలంపిక్ పోటీల లక్ష్యంగా కసరత్తు చేస్తోంది.. విజయనగరం జిల్లాకు చెందిన చింత కవిత 3వ తరగతి నుంచే కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో పరుగులో పాల్గొనడం ప్రారంభించింది. అనేక పోటీల్లో పాల్గొని విజయ పరంపర కొనసాగిస్తే విజేతగా నిలుస్తోంది. కడప క్రీడా పాఠశాలలో చదువుకుంటున్న కవితను నగరంలోని పారమిత విద్యా సంస్థల ఛైర్మన్ ఇ. ప్రసాదరావు క్రీడా స్ఫూర్తితో అన్ని విధాలా ప్రోత్సహించేందుకు చేయూతనిచ్చారు. 2013లో కొత్తగా పారమిత అథ్లెటిక్ అకాడమీని ప్రారంభించి కొంత మంది విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లో శిక్షణ ఇప్పించారు. నాలుగేళ్ల కాలంలోనే కవిత అకాడమిలో శిక్షణ పొందుతూ తన ప్రతిభా నైపుణ్యంతో అనేక పతకాలతో పాటు కొత్త రికార్డులను సైతం నమోదు చేసింది. నాలుగేళ్ల కాలంలో 100, 200 మీటర్ల పరుగుతో పాటు 4×100 రిలే పాల్గొని రాష్ట్ర స్థాయిలో 10 బంగారు, రెండు రజత, సౌత్‌జోన్‌లో రెండు బంగారు, జూనియర్ జాతీయ స్థాయిలో బంగారు పతకాలను కైవసం చేసుకుంది. ఆమె ప్రతిభను గుర్తించిన ద్రోణాచార్య అవార్డు గ్రహీత, హైదరాబాద్ గచ్చిబౌలిలో ఉన్న కేంద్ర క్రీడా శిక్షణ కేంద్రం(సాయ్)లో అంతర్జాతీయ అథ్లెటిక్స్ కోచ్‌గా వ్యవహరిస్తున్న నాగపురి రమేశ్ ఆమెకు అండగా నిలిచారు. గోపిచంద్ అకాడమి, మైత్రీ సంస్థ సహకారంతో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. ప్రస్తుతం సాయ్ అకాడమీలో శిక్షణ పొందుతూ ఇటీవల జరిగిన రాష్ట్రసాయి పోటీల్లోనూ రెండు పసిడి పతకాలను తన ఖాతాలో వేసుకుంది. కేరళలలో జరగనున్న జాతీయ పోటీలకు ఎంపికైంది.

ప్రోత్సహిస్తే.. పతకాలే..

యోగాలో సమత



రాయికల్ మండలం మారుముల గ్రామంలో జన్మించిన ఓ విద్యార్థిని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు, తోటి విద్యార్థుల సహకారంతో యోగా శిక్షణ పొందుతూ అనేక క్రీడా పోటీల్లో రాణిస్తోంది. కరీంనగర్ ఉమ్మడి జిల్లా రాయికల్ మండలం దావన్‌పల్లి చెందిన బోడ శంఖులాల్, కళావతిల కుమార్తె సమత ప్రస్తుతం జగిత్యాలలో డిగ్రీ మొదటి సంవత్సరం అభ్యసిస్తున్నారు. 4వ తరగతి వరకు మండలంలోని వడ్డే లింగాపూర్ పాఠశాలలో చదువుకోగా, 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఎల్లారెడ్డిపేట మండలం దూమాల గురుకుల ఉన్నత పాఠశాలలో చదువుకుంది. 6వ తరగతి చదువుతున్న సమయంలోనే అక్కడ వ్యాయామ ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న కిరణ్మయి ప్రోత్సాహంతో యోగాపై మక్కువతో సమత యోగా శిక్షణ నేర్చుకోవడం ప్రారంభించింది. జిల్లా యోగా అసోసియేషన్, పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్, కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని 14 బంగారు, రెండు రజత, రెండు కాంస్య పతకాలను సొంతం చేసుకుంది. 2014 నుంచి ఐదు సార్లు దిల్లీ, జార్ఖండ్, హైదరాబాద్‌లో జరిగిన జాతీయ పోటీల్లో పాల్గొని 4, 5 స్థానాల్లో నిలిచింది. ఇంటర్ చదుతున్న సమయంలోనే జగిత్యాలలోని పాఠశాల విద్యార్థులకు ఉచితంగా యోగా శిక్షణ అందించింది. రాందేవ్‌బాబా ఆశ్రమం ద్వారా శిక్షణ అందించేందుకు అర్హత సాధించిన పలువురికి ఉచితంగా శిక్షణ అందిస్తోంది.

వైద్య కళాశాలపై మాట నిలబెట్టుకోరా?

పెద్దపల్లి ఎంపీ సుమన్‌ను ప్రశ్నించిన పొన్నం



మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

గోదావరిఖని, న్యూస్‌టుడే: స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ వైద్య కళాశాలను రామగుండంలో ఏర్పాటు చేస్తానని ప్రకటించి, ఇప్పటివరకు దానిపై ఎలాంటి కార్యాచరణ చేపట్టకపోవడంపై పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు బాల్క సుమన్ ఎందుకు నోరు మెదపడం లేదని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. ప్రజలను మభ్య పెట్టేందుకు మాటలు చెబుతున్నారా.. చిత్తశుద్ధితో ప్రకటిస్తున్నారా అన్న విషయంలో ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత ఎంపీకి ఉందన్నారు. గోదావరిఖనిలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి స్వయంగా అనేక వేదికలపై రామగుండంలో వైద్య కళాశాల ఏర్పాటు చేస్తానని ప్రకటించారని, దీంతో పాటు అనేక విషయాలపై కూడా వాగ్దానాలు చేశారన్నారు. కానీ ఇప్పటి వరకు ఏ ఒక్కటీ అమలు చేసేందుకు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. వాస్తవాలను జీర్ణించుకోలేని తెరాస నాయకులు విషయాన్ని పక్కదారి పట్టించే విధంగా మాట్లాడటం సరికాదన్నారు. చిత్తశుద్ధి ఉంటే రామగుండంలో వైద్య కళాశాల ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏ రాష్ట్రంలోనైనా కార్పొరేషన్ జిల్లా కేంద్రంగా లేకుండా ఉందా అని ప్రశ్నించారు. రామగుండం కార్పొరేషన్ అయి ఉండి, జిల్లా కేంద్రానికి నోచుకోలేని దౌర్భాగ్యస్థితి మరెక్కడ లేదని, ఇతర జిల్లాలతో పోల్చితే అత్యధిక జనాభా ఉన్న రామగుండం జిల్లా కేంద్రం కోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా ప్రయత్నిస్తామని చెప్పారు. వారసత్వ ఉద్యోగాల పేరుతో సింగరేణి కార్మికులను మోసం చేసిన ప్రభుత్వం తెరాసనే అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే సాగునీటి ప్రాజెక్టులు మొదలయ్యాయని, దీనిపై ఎలాంటి వేదిక పైనైనా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. కార్మికులకు బోనస్ విషయంలో ఎలాంటి నష్టం చేసినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. నాయకులు జి.కుమారస్వామి, బి.రాజలింగం, కె.లింగస్వామి, లక్ష్మీపతి, విజయ్‌మోహన్, కార్పొరేటర్లు ఎం.స్వామి, బి.రాజేశ్, ప్రకాశ్, సుజాత, కవితాదేవి తదితరులు పాల్గొన్నారు.

30న గురుకులాల ప్రవేశ అర్హత పరీక్ష

రామగుండం, న్యూస్‌టుడే: కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల రాజన్న జిల్లాల్లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల (ఎస్.సి.) విద్యాలయాల్లో 2017-18 విద్యా సంవత్సరంలో 5వ తరగతిలో ఖాళీగా ఉన్న 94 సీట్లలో ప్రవేశానికి ఈ నెల 30న అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి ఆర్.అనంతలక్ష్మి తెలిపారు. ఎలాంటి ముందస్తు దరఖాస్తు లేకుండా విద్యార్థులకు నేరుగా పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 30న ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు చింతకుంటలోని గురుకుల విద్యాలయంలో పరీక్ష జరపనున్నట్లు పేర్కొన్నారు. అదేరోజు సాయంత్రం ఎంపికైన విద్యార్థుల జాబితాను విడుదల చేయనున్నట్లు ఆమె వెల్లడించారు.

సిరిసిల్ల

సామూహిక పశువుల పాక నిర్మాణానికి భూమిపూజ

వీర్నపల్లి, న్యూస్‌టుడే: వీర్నపల్లి మండల కేంద్రంలో సామూహిక పశువుల పాక నిర్మాణానికి ఎంపీటీసీ సభ్యురాలు సోమవారం భూమిపూజ చేశారు. పశువుల పాక కోసం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.50 వేల నిధులు మంజూరైనట్లు ఎంపీటీసీ సభ్యురాలు బోడ లక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో తెరాస నాయకుడు మల్లేశం, ఈజీఎస్ సాంకేతిక సహాయకుడు లక్ష్మన్, ఈసీ కృష్ణారెడ్డి, క్షేత్ర సహాయకుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు 'మనటీవీ'లో మనటీచరు పాఠం

సిరిసిల్ల(విద్యా విభాగం), న్యూస్‌టుడే: డిజిటల్ తరగతుల బోధనా కార్యక్రమంలో భాగంగా వెంకంపేట ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పులి రాజు గౌడ్ 'లవణాలు' అనే అంశంపై డిజిటల్ పాఠం రూపకల్పన చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పాఠం మంగళవారం ప్రసారం కానుంది.

చిరునామా మారితే డబ్బులివ్వాలా?

సిరిసిల్ల(విద్యానగర్), న్యూస్‌టుడే: పట్టణంలోని పరమేశ్వరి గ్యాస్ ఏజెన్సీ వారు ఒక ఇంటి నుంచి మరో ఇంటి చిరునామా మార్పిడి కోసం రూ.100 వసూలు చేస్తున్నారని తెలంగాణ చేనేత కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు కుసుమ విష్ణు ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమిటని అడిగితే పట్టించుకోవడం లేదు. పట్టణంలో చాలా మంది కిరాయి ఇళ్లల్లోనే ఉంటున్నారని, ఇల్లు మార్చినప్పుడల్లా డబ్బులు చెల్లించడం కష్టంగా ఉందని తెలిపారు. దీనిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

మౌలిక సదుపాయాలు సమకూరేనా...!

స్థానికులకు తప్పని ఇబ్బందులు

సిరిసిల్ల పట్టణం, న్యూస్‌టుడే

తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతోపాటు కుళాయిల నుంచి మంచినీరు రాకపోవడంతో స్థానికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కార్మికక్షేత్రంలోని నిరుపేదలు అధికంగా నివసించే వార్డుగా పేరున్న గణేశ్ నగర్‌లో సొంతంగా నల్లా కనెక్షన్లు తీసుకునే స్థోమత లేని కుటుంబాలు చాలా ఉన్నాయి. వీధి కొళాయిల నీటి సరఫరా సరిగా లేకపోవడంతో బోరు నీరే వారికి ఆధారం. వార్డులో ఆరు బోర్లు ఉండగా రెండు బోర్లు నీరు లేక పూర్తిగా ఎండిపోయాయి. ప్రజా అవసరాలకు అనుగుణంగా నీరు లేకపోవడంతో నీటికి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వార్డులో ఐదువేల మంది జనాభా ఉండగా 2500మంది ఓటర్లు ఉన్నారు. అప్పటి తెదేపా హయాంలో జన్మభూమి కార్యక్రమం కింద స్థానిక జనాభాకు అనుగుణంగా నిర్మించిన మురుగు కాల్వలే నేటికీ ఉన్నాయి. జనాభా పెరగడంతో అవసరాలకు తగిన విధంగా మురుగు కాలువలు సరిపోక నీరు రోడ్డుపైకి వస్తుంది. రోడ్లన్నీ అపరిశుభ్రంగా మారుతున్నాయి.


రోడ్లపై చెత్తనిల్వలు

సుమారు రూ.50లక్షల వరకు మురుగు కాలువల నిర్మాణానికి వార్డులో నిధులు కావాల్సి ఉంది. ప్రస్తుతం మురుగు కాలువలు శిథిలావస్థకు చేరుకున్నాయి. నీటి కోసం మరో నాలుగు బోర్లు వార్డులో అవసరం ఉంది. రెండు రోజులకు ఒకసారి కుళాయిల ద్వారా మంచినీరు వస్తుంది. వార్డులో మట్టిరోడ్లు దర్శనమిస్తున్నాయి. సీసీ రహదారుల నిర్మాణానికి సుమారు రూ.75లక్షల వరకు నిధులు అవసరం ఉన్నాయని పలువురు పేర్కొన్నారు.


వార్డులో శిథిలమైన మురుగు కాలువ

సామాజిక భవనం నిర్మాణానికి రూ.8లక్షలు మంజూరు కాగా నిర్మాణం ప్రారంభించి అర్ధాంతరంగా ఆపివేశారని మహిళలు పేర్కొన్నారు. వార్డులో తెదేపా హయాంలో పట్టాలు ఇచ్చిందని వాటిని క్రమబద్ధీకరించాలని, బ్యాంకుల్లోకి వెళితే రుణాలు ఇవ్వడంలేదని స్థానిక ప్రజలు పేర్కొన్నారు. అర్హులకు సంబంధించిన అంత్యోదయ కార్డులను అధికారులు తొలగించారని నిరుపేద ప్రజలకు అంత్యోదయ కార్డులు ఇవ్వాలని కోరుతున్నారు. వార్డులో దోమల బెడద అధికమైందని అనారోగ్యం పాలవుతున్నామని పేర్కొన్నారు. వార్డులో చెత్త పేరుకుపోతుందని వార్డును పట్టించుకోవడంలేదని స్థానికులు పేర్కొన్నారు.

కార్మికుల ప్రాంతాన్ని పట్టించుకోవడంలేదు - ఓడ్నాల సత్తయ్య, స్థానికుడు



వార్డులో 25ఏళ్ల క్రితం నిర్మించిన మురుగు కాలువలే నేటికీ ఉన్నాయి. అవి సైతం శిథిలావస్థకు చేరుకున్నాయి. అధికారులు నిధుల మంజూరులో అన్ని వార్డులనూ ఒకేలా చూస్తున్నారు. కొంచం కూడా అభివృద్ధి లేని మా వార్డు అభివృద్ధికి నోచుకోవడం లేదు. కనీసం వీధులను సైతం శుభ్రం చేయడంలేదు. వార్డులో సీసీరోడ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నాం. మా వార్డు అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి. నీటికోసం అనేక సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నాం. రెండురోజులకు ఒకసారి మంచినీరు కొద్దిసేపే వస్తుంది. మా కాలనీలో బోర్లు ఎండిపోతున్నాయి. ప్రతీరోజు నీటికోసం అనేక కష్టాలు పడుతున్నాం. వార్డులో కనీసం నాలుగు బోర్లయినా వేస్తే నీటి కష్టాలు తీరతాయి. కాలనీల్లో వీధికుళాయిలు ప్రతీరోజు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. గణేష్‌నగర్‌లో మంచినీటి ట్యాంకు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి.

ఉపాధి కూలీలకు డబ్బులు చెల్లించాలి

గంభీరావుపేట : ఉపాధి హామీ కూలీలకు గత నాలుగు నెలల నుంచి డబ్బులు రావడం లేదని డబ్బులు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని మాలమహానాడు మండల ప్రధాన కార్యదర్శి బండరమేష్ తెలిపారు. గంభీరావుపేట మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విషయాన్ని ఏపీవో దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. వెంటనే డబ్బులు వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

పురపాలక సంఘం సిబ్బంది స్పందించాలి

సిరిసిల్ల(విద్యానగర్), న్యూస్‌టుడే: స్థానిక సుభాష్‌నగర్‌లోని డ్రైనేజీలను శుభ్రం చేయక నెలపైనే అవుతోంది. చిన్న వర్షం వచ్చినా డ్రైనేజీ అంతా నిండిపోయి దుర్వాసన వస్తోంది. వర్షాకాలం కనుక దోమలతో కూడా తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పురపాలక సంఘం సిబ్బందికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పురపాలక సిబ్బంది శుభ్రం చేయించాలని వారు కోరుతున్నారు.


సుభాష్‌నగర్‌లోని డ్రైనేజీ

సెప్టెంబరు 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి

సిరిసిల్ల, న్యూస్‌టుడే: సిరిసిల్ల(విద్యా విభాగం), న్యూస్‌టుడే: సెప్టెంబరు 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్(బీటీఏ) జిల్లా అధ్యక్షులు మార్వాడి గంగరాజు అన్నారు. స్థానిక శివనగర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2004 సెప్టెంబరు 1 తరువాత నియమితులైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం(సీపీఎస్)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్ మేరకు సెప్టెంబరు 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని పిలుపునిచ్చారు. బీటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షులు కనకయ్య, దేవేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నాగంపేట(గంభీరావుపేట) : గంభీరావుపేట మండలం నాగంపేట ఉన్నత పాఠశాలలో సోమవారం టీసీపీఎస్ఈఏ ఆధ్వర్యంలో సీపీఎస్ ఉద్యోగుల చీకటిదినం గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పాలోజి నారాయణ మాట్లాడుతూ సెప్టెంబరు 1న జిల్లా కేంద్రంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్నట్లు తెలిపారు. ఉద్యోగులంతా దీనికి హాజరు కావాలన్నారు.

ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో సీపీఎస్ విధానానికి నిరసనగా వచ్చేనెల 1న తలపెట్టిన కలెక్టరేట్ కార్యాలయాల ఎదుట ధర్నా గోడ ప్రతులను టీఆర్‌టీఎఫ్ నాయకులు సోమవారం ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు మీస రవి మాట్లాడుతూ సీపీఎస్ 2004 సెప్టెంబరు నుంచి నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ సీపీఎస్ విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలులోకి తీసుకురావడం శోచనీయమని అన్నారు. పాత పెన్షన్ విధానం అమలయ్యేంత వరకు ఉద్యమాలను కొనసాగించాలని అన్నారు. కార్యక్రమంలో మురళి, విశ్వనాథశర్మ, బచ్చు అశోక్, మధుకర్‌రెడ్డి, లక్ష్మన్, వేణుగోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పాత పింఛను విధానమే మేలు

ముస్తాబాద్, న్యూస్‌టుడే: పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని ముస్తాబాద్ మండల చీకోడ్ పాఠశాల ఆవరణలో మండల పీఆర్‌టీయూ సంఘం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూటీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో టీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు హన్మంతరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణం పాత పింఛను విధానాన్ని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉద్యోగసంఘం నాయకులు మల్లిఖార్జున్, సమ్మయ్య, రుద్రదేవ్, బాలకిషన్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయసంఘ నాయకులు

సామూహిక సెలవు గోడప్రతి ఆవిష్కరణ

ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే: పాత పెన్షన్ విధానాన్ని కోరుతూ వచ్చే నెల 1న తలపెట్టిన సామూహిక సెలవు గోడప్రతులను ఎల్లారెడ్డిపేట మండల వనరుల కేంద్రంలో టీఎస్‌సీపీఎస్ఈఏ నాయకులు సోమవారం సాయంత్రం ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర సాహితీ బాధ్యుడు చుక్క కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. సమాజహితాన్ని కోరే పాత పెన్షన్ సాధన కోసం ప్రతి ఒక్కరు సామూహిక సెలవు కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ కలెక్టరేట్ ఎదుట ధర్నాను విజయవంతం చేయాలని కిరణ్‌కుమార్ కోరారు. రవి, అంజయ్య, దేవరాజు, సతీష్, గంగాధర్, పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలని వినతి

గంభీరావుపేట, న్యూస్‌టుడే: గంభీరావుపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ ఆవరణలో వికలాంగుల భవనం కోసం స్థలం కేటాయించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తహసీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చేని వెంకటస్వామి మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు కాలయాపన చేయకుండా స్థలం మంజూరు చేయాలని తెలిపారు. అక్కడ స్థలం ఇవ్వడానికి అవసరమైతే ప్రజాభిప్రాయ సేకరణ చేసి వికలాంగులకు న్యాయం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాడిచెర్ల రాములు, ఉపాధ్యక్షుడు పెరుక పెంటయ్య, సుంకరి మల్లయ్య పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయాలకు మొక్కల వితరణ

ముస్తాబాద్, న్యూస్‌టుడే: ముస్తాబాద్ మండల జడ్పీటీసీ సభ్యుడు జనగామ శరత్‌రావు మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీకార్యాలయాలకు సోమవారం మొక్కలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడియం నుంచి గన్నేరు, అశోక మొక్కలతో పాటు పలు రకాల మొక్కలను కొనుగోలుచేసి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఆయా గ్రామాల సర్పంచులు మొక్కలను సంరక్షించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఇందులో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, తెరాస మండల అధ్యక్షుడు కొమ్ము బాలయ్య జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు సర్వర్‌పాషా, సెస్‌డైరెక్టర్ విజయ రామారావు తదితరులు పాల్గొన్నారు.

30న ఉచిత కంటి వైద్య శిబిరం

ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 30న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు అల్లాడి రాజేశం, ప్రధాన కార్యదర్శి నేవూరి పద్మారెడ్డి సోమవారం తెలిపారు. స్థానిక ఆర్యవైశ్య సంఘ భవనంలో జరిగే ఈ శిబిరంలో వరంగల్‌లోని శరత్ లేజర్ నేత్ర వైద్యశాలకు చెందిన వైద్యుడు డాక్టర్ శరత్‌బాబు నేతృత్వంలోని సిబ్బంది తమ సేవలందిస్తారని చెప్పారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని అన్నారు. మండలంలోని ఉద్యోగులు, పింఛనుదారులు, ఆరోగ్యకార్డులు కలిగి ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తెదేపా నాయకుల సంబరాలు

తంగళ్లపల్లి, న్యూస్‌టుడే : నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి గెలుపొందడంపై తంగళ్లపల్లి మండలంలోని తెదేపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం తంగళ్లపల్లి మండల కేంద్రంలోని తెదేపా కార్యాలయంలో మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా నాయకులు మచ్చ ఆంజనేయులు, తెదేపా మండల అధ్యక్షులు కడారి రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల అందజేత

సముద్రలింగాపూర్(గంభీరావుపేట) న్యూస్‌టుడే: గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్‌లో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద షేక్ అఫ్జల్ బీ కి షాదీ ముబారక్ చెక్కును సోమవారం అందించగా చిలువేరి నర్సవ్వకు కల్యాణ లక్ష్మి చెక్కును గ్రామసర్పంచి బానోతు సరస్వతి చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో వీఆర్వో శంకరయ్య, ఉపసర్పంచి శ్రీనివాస్, నాయకులు దేవయ్య, గోపీనాయక్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

సిరిసిల్ల(విద్యా విభాగం), న్యూస్‌టుడే: మట్టి వినాయకులనే ప్రతిష్ఠించి పూజించాలని పట్టణ సీఐ శ్రీనివాస్ రావు అన్నారు. స్థానిక వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో సోమవారం వినాయకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆయన్ని సన్మానించింది. మట్టి వినాయకులనే ప్రతిష్ఠించి పూజించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రసాయనాలతో తయారుచేసిన వినాయకులను పూజించొద్దన్నారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ దిడ్డి శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ రిక్కుమల్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

పోత్గల్ (ముస్తాబాద్), న్యూస్‌టుడే: ముస్తాబాద్ మండలం పోత్గల్ గ్రామంలో నేతాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మహిళలు సోమవారం సామూహిక కుంకుమపూజలు నిర్వహించారు. అర్చకులు ప్రత్యేకపూజలు చేశారు. అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో యూత్‌సభ్యుల బృందం, ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, జడ్పీటీసీ సభ్యుడు జనగామ శరత్‌రావు, సెస్ డైరెక్టర్ విజయరామరావు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే: ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్‌లోని సత్యసాయి సేవా మందిరంలో ప్రతిష్ఠించిన వినాయకుడి నిమజ్జన వేడుకలను సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. సత్యసాయి సేవా సమితి సభ్యులు ప్రతీ సంవత్సరం మట్టి వినాయక విగ్రహాన్ని మందిరంలో ప్రతిష్ఠిస్తున్నారు. భజనలు, వాయిద్యాల నడుమ ఏకదంతుడిని పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. మహిళలు మంగళహారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం జక్కుల చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ సతీష్, సభ్యులు పాల్గొన్నారు.

గంభీరావుపేట, న్యూస్‌టుడే: గంభీరావుపేట మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద సోమవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా వర్షంలో సైతం భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సీతారంబజార్‌లోని హిందూసేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో ప్రత్యేక పూజలు చేశారు.


వినాయకున్ని పూజిస్తున్న సీఐ


మట్టి వినాయకుడికి మంగళహారతులు సమర్పిస్తున్న మహిళలు


గంభీరావుపేటలో ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ధర్నా

సిరిసిల్ల(విద్యానగర్), న్యూస్‌టుడే: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఆ సంఘ సమితి రాష్ట్ర కన్వీనర్ కొత్తకొండ శ్రీలక్ష్మి అన్నారు. స్థానిక కలెక్టరేట్ ఎదుట ధర్నా సమితి నాయకులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రజకులు 30 లక్షల మంది ఉన్నారని, బీసీ ఏ ఉండటం వలన నేటికీ విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు దూరమవుతున్నాయన్నారు. వీరిపై హత్యలు, అత్యాచారాలు రోజురోజుకీ పెరుగుతున్నాయన్నారు.'రక్షణ చట్టం' కావాలని డిమాండ్ చేశారు. అంటరానితనానికి, వివక్షకు గురి అవుతున్న వీరిని రాజ్యాంగబద్ధంగా ఎస్సీ జాబితాలోనే చేర్చి ఆదుకోవాలన్నారు. వర్షాకాల అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసర్ల వెంకటేశం, బాలయ్య, మల్లేశం, తిరుపతి, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల(గ్రామీణం), న్యూస్‌టుడే: ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో వెనుకబడిన రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రజక ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ శ్రీలక్ష్మి కోరారు. ఖమ్మం జిల్లా భద్రాచలం నుంచి ప్రారంభమైన మహా పాదయాత్ర సోమవారం సిరిసిల్ల మండలం చంద్రంపేటకు చేరింది. ఈ సందర్భంగా చంద్రంపేటలోని రజక సంఘం నాయకులు ఆమెకు పూలమాలలు వేసి, డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కాసర్ల శ్రీనివాస్, దండు శ్రీనివాస్, మైలారపు రవి, మారుపాక రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో సమస్యల మొర

సిరిసిల్ల(విద్యానగర్), న్యూస్‌టుడే: సోమవారం జిల్లా పాలనాధికారి కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో పలువురు బాధితులు వారి సమస్యలను పరిష్కరించాలని వేడుకున్నారు. అధికారులకు వినతులు అందజేశారు.వీరిలో కొందరి ఆవేదనలు..

వికలాంగుల పెన్షన్ అందించాలి

కర్రె గంగవ్వ



నా పేరు కర్రె గంగవ్వ, భర్త భూమయ్యతో కలిసి చంద్రంపేటలో నివాసముంటున్నాం. సంవత్సరం కిందట మోరిలో పడి కాలు విరిగింది. నడవలేని స్థితిలో ఉన్నాను. భర్త డబ్బులతో జీవనం సాగించలేకపోతున్నాం. ప్రభుత్వం దయతలచి వికలాంగుల పెన్షన్ ఇప్పించాలి.

రోడ్లు బాగుచేయించాలి:-గణేష్‌నగర్ ప్రజలు



మేం గణేష్‌నగర్, 20వ వార్డు ప్రజలం. మా రోడ్డేమీ బాగా లేవు. చిన్న వర్షం పడినా డ్రైనేజీలో నీరంతా రోడ్లపైకే. వాహనాదారులకు, పాదచారులకు ఇబ్బందిగా ఉంది. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా పురపాలక సిబ్బంది చొరవ తీసుకొని రోడ్లు బాగు చేయించాలని వేడుకుంటున్నాం.

గురుకుల పాఠశాలను సిరిసిల్లాలో ఏర్పాటు చేయాలి:

గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు



ఇల్లంతకుంటలో ఉన్న బాలికల గురుకుల పాఠశాల భవనంలో మౌలిక వసతులు లేవు. వంటగది, మరుగుదొడ్లు లేవు. విద్యార్థినులకు చాలా ఇబ్బందిగా మారింది. ప్రభుత్వం దృష్టికి ఇదివరకే తీసుకుపోయినప్పటికీ లాభం లేకపోయింది. ఇప్పటికైనా చొరవ తీసుకొని ఇల్లంతకుంటలో ఉన్న పాఠశాలను అన్ని వసతులతో సిరిసిల్లలో ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

భూములు లాక్కోవద్దంటూ రాస్తారోకో

ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం సమీపంలో దళితులకు చెందిన భూములను ప్రభుత్వం లాక్కోవద్దంటూ అఖిలపక్ష కమిటీ, దళిత సంఘాల నాయకులు సోమవారం ఆందోళనకు దిగారు. స్థానిక పాలశీతలీకరణ కేంద్రం వద్ద రిలే నిరాహార దీక్ష చేస్తున్న వారితో కలిసి భారీ ప్రదర్శన నిర్వహించారు. పాతబస్టాండు ప్రాంతంలో ధర్నా, రాస్తారోకో చేశారు. ఎఎస్సై శంకర్‌నాయక్ నేతృత్వంలోని పోలీసులు ఆందోళనకారులకు సర్దిచెప్పారు. అనంతరం తహసీల్దారు మధుసూదన్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఇప్పటికైనా మంత్రి కేటీఆర్ చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘాల జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాసు, దళిత సంఘాలు, అఖిలపక్ష కమిటీ నాయకులు రాగుల రాములు, జక్కుల యాదగిరి, బండారి బాల్‌రెడ్డి, దొమ్మాటి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.


రాస్తారోకో చేస్తున్న అఖిలపక్ష కమిటీ నాయకులు



సీపీఐ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న తుర్కాసిపల్లె ప్రజలు

రెండు పడక గదుల ఇళ్లు మంజూరు చేయాలి

గంభీరావుపేట, న్యూస్‌టుడే: రెండు పడక గదుల ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం సముద్రలింగాపూర్ అనుబంధ గ్రామమైన తుర్కాసిపల్లె గ్రామస్థులు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుర్కాసిపల్లె గ్రామంలో 40 సంవత్సరాల నుంచి బండలు కొట్టుకుంటూ గుడిసెల్లో బతుకుతున్నామని ప్రభుత్వం రెండుపడక గదుల ఇళ్లు మంజూరు చేయాలని తెలిపారు. అనంతరం తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు లచ్చయ్య, లక్ష్మణ్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

సిరిసిల్ల(గ్రామీణం) : సిరిసిల్ల, తంగళ్లపల్లి మండలాల్లోని ఆరు గ్రామాల్లో లబ్ధిదారులకు రూ.1.26 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను తెరాస కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు అంకారపు రవీందర్ సోమవారం అందజేశారు. తంగళ్లపల్లి మండలంలోని తంగళ్లపల్లి, దేశాయిపల్లి, చీర్లవంచ, అంకుసాపూర్, అంకిరెడ్డిపల్లెలోని లబ్ధిదారులకు, సిరిసిల్ల మండలంలోని పెద్దూరు గ్రామ లబ్ధిదారులకు చెక్కులను అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ జవహర్‌రెడ్డి, తెరాస నాయకులు శ్రీనాథ్‌రావు, అంజనేయులు, శ్రీవర్ధన్, పొన్నం చంద్ర తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మితో మేలు


ముస్తాబాద్‌లో చెక్కులను అందిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ముస్తాబాద్, న్యూస్‌టుడే: పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి పథకం ఎంతగానో ఆసరాగా నిలుస్తుందని జడ్పీటీసీ సభ్యుడు జనగామ శరత్‌రావు అన్నారు. సోమవారం ముస్తాబాద్ మండల తహసీల్దారు కార్యాలయ ఆవరణలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మాయిల తల్లిదండ్రులకు అండగా ఉండేందుకు సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. 160 దరఖాస్తులు రాగా 60 మందికి చెక్కులు మంజూరీ చేసినట్లు తహసీల్దారు రమేశ్ తెలిపారు. వాటిని సంబంధిత లబ్ధిదారులకు అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచి నల్ల నర్సయ్యతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, తెరాస మండల అధ్యక్షుడు కొమ్ము బాలయ్య, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు సర్వర్‌పాషా, సెస్ డైరెక్టర్ విజయరామారావు తదితరులు పాల్గొన్నారు.

హరితహారాన్ని విజయవంతం చేయాలి


తాడూరులో ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

తంగళ్లపల్లి, న్యూస్‌టుడే: హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ తెలంగాణ సాంస్కృతిక సారథి ఆకునూరి దేవయ్య బృందంచే సోమవారం తంగళ్లపల్లి మండలం తాడూరులో కళాకారులు కళా ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆటాపాటా కార్యక్రమాలను నిర్వహించారు. మూడో విడత హరిత హారం కార్యక్రమం గురించి, మొక్కల వల్ల కలిగే లాభాలను వివరించారు. ఆయా కార్యక్రమాల్లో ఉప సర్పంచి రాములు, మాజీ సర్పంచి రాజలింగం గౌడ్, శ్రీనివాస్, కళాకారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి : తంగళ్లపల్లి మండలం కస్బెకట్కూర్ గ్రామంలోకి వచ్చే వారికి ఆహ్లాదాన్ని పంచే విధంగా ఉండాలని స్థానిక సర్పంచి పొన్నం మంజుల హైదరాబాద్ నుంచి పలు రకాల పూల మొక్కలను తీసుకువచ్చి హరితహారంలో భాగంగా స్థానిక గ్రామపంచాయతీ పరిసరాల్లో నాటారు. వాటికి రక్షణగా జాలీలను ఏర్పాటు చేశారు. ఆ మొక్కలను ఎంపీడీవో మదన్‌మోహన్, తహసీల్దార్ అంజన్న, ఈవోపీఆర్డీ రవీందర్‌లు సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచి మంజులతోపాటు, మాజీ సర్పంచి లక్ష్మణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

EENADU CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



BUSINESS SERVICES

BUSINESS OFFER

రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కొత్త కాన్సెప్ట్‌తో సొంత ఇల్లు, కారు మరియు జీవితంలో ఆర్థికంగా స్థిరపడాలనుకునే వారికి స్వాగతం ✆ 9063446007/ 9121647479

Sri Maruthi Communication అన్ని రకముల DTHలు లభించును. కేవలం 1490లకు 1 నెల ఉచితం. కేవలం 2190లకే 6 నెలలు ఉచితం. Cell: 99664 76981.

EDUCATION

B.Sc. (Agriculture) icar acredited Low Fee. Limited Seats. Ph.D. (Regular/ Part Time). Cell: 79012 42909, 96761 18505.

COACHING CENTRES

కరీంనగర్ పట్టణంలో కమాన్ దగ్గర మంచి రన్నింగ్‌లో వున్న కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ అర్జెంటుగా అమ్మబడును. Cont: 90598 19709, 79813 63712.

REAL ESTATE

FLAT FOR SALE

కరీంనగర్ బ్యాంకు కాలనీ సీతారాంపూర్ మెయిన్ రోడ్‌కు పడమర వైపు 2వ ప్లాటు ఉత్తరం ఫేసింగ్ గల 61x32 స్వంత ఓపెన్ ప్లాటు అమ్మబడును. సంప్ర॥ 99895 58858, 98669 15957.

TO-LET

Baghatnagar H.No. 7-4-58 2 HBK, 2 No. of portions, 2nd floor, Newly constructed available for rent for families only. Rent per month 6000/-. Near Bhagavati School & Alphores College Complex, Fundus School, Behind Kapeshwara Temple, Municipal & Bore Water for 365 days. ✆ 88011 42919.

జగిత్యాల విద్యానగర్ న్యూ కన్‌స్ట్రక్షన్ బిల్డింగ్‌లో 1 BHK, పెంట్‌హౌస్ అద్దెకివ్వబడును. సంప్రదించండి: 96667 13999.

APARTMENTS

KNR హనుమాన్‌నగర్‌లో (గణేష్‌నగర్ లొకాలిటీ) మహాలక్ష్మి రెసిడెన్సీనందు Flat No: 401 2BHK అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. సంప్ర. ✆ 92901 56212.

JOBS

Tally Erp.9 with GST Course 45 Days. After Job Placements in KNR & HYD. Idea Computers Tally Academy, M.M.Thota, KNR ✆ 81257 91791.

Spoken Hindhi & English Course in Just 45 days. After Job Placements in KNR & Hyd. Idea Computers, M.M.Thota, KNR ✆ 81257 91791.

Wanted Female Typist/ Computer Operator. Vinayaka Diagnostic Center, Civil Hospital Road, KNR. Cell: 99590 33753.

Wanted Faculty: Computer Science, Botony in Vemulawada Degree College. Cell: 97030 85715, 94402 42264.

Wanted Teachers For E/M To Teach English, Social For Classes 1st- 7th Near Khaman,Karimnagar. Cell: 99891 15800.

మీ జిల్లాలోని మా కంపెనీలో జాబ్ చేయుటకు సూ॥వైజర్స్, కం॥ ఆపరేటర్స్, టీం లీడర్స్, ఇంచార్జెస్, రిసెప్షనిస్ట్ కావలెను. జీ: 13,000+OT రూం+మీల్స్ ఫ్రీ. ✆ 7097678969

ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 13 వేలు - 18 వేలు. రూం + మీల్స్ ఫ్రీ. Q: 10th to any P.G. బైక్ సౌకర్యం కలదు. M/F కావలెను. 7330380732/ 7097722976.

తెలంగాణ వార్తలు న్యూస్ ఛానల్‌లో న్యూస్ రిపోర్టర్స్ కావలెను. Q: ఇంటర్, డిగ్రీ. జీ: 18,000/- ✆ 9703241280/ 9393877596.

జీతం: 8000-15000 వరకు ఉచితవసతి భోజనం చదువున్న లేకున్న ఉచిత నర్సింగ్ ట్రైనింగ్ ఇచ్చి స్త్రీ/పులకు నర్సింగ్‌కేర్ జాబ్ చూపించబడును. 9966310431/ 9010137634.

S.K.V.R కంపెనీలకు BSC కెమిస్ట్రీ, ITI అల్‌ట్రేడ్స్ హెల్పర్స్, ప్యాకర్స్, సూ॥ వైజర్స్ కావలెను. జీతం: 10,000/- to 17,000/- PM రూం+మీల్స్ సౌకర్యం. ✆ 9705549598/ 9553633437.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

హేచరీస్ & బ్రీడింగ్ పౌల్ట్రీ ఫామ్‌లో పనిచేయుటకు 2-3 Exp. సూపర్‌వైజర్‌లు కావలెను. Ph: 040-66629542, 99480 94902

వర్నిలో ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు నందు శిక్షణ ఇచ్చి జాబ్ ఇప్పించబడును. Q: 8వ తరగతి ఆపైన. సం॥ ✆: 9000499394, 8978788537.

ఫర్నీచర్ షోరూం కరీంనగర్ పట్టణంలో హార్డ్‌వర్క్ చేయుటకు మూగ పురుష అభ్యర్థులు కావలెను. వెంటనే సంప్రదించండి. సెల్: 99498 63130.

ప్రముఖ జాన్‌డీయర్ ట్రాక్టర్ షోరూంలో సుల్తానాబాద్ మండలంలో పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. వెంటనే సంప్రదించండి. సెల్: 98485 37204.

సమత హాస్పిటల్‌లో పని చేయుటకు ఆయాలు కావలెను. Cont: 98490 53021, 97034 78931.

మీ జిల్లాలో & Hydలో గల కంపెనీలకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీ: 10వేలు to 17 వేలు/ pm రూం+మీ. సౌకర్యం చదువులేని వారికి కూడా ✆ 9951037941.

మీ జిల్లా మండలాల్లో ఉద్యోగం కొరకు 10th, Inter, Deg, ITI (స్త్రీ/పు) కావలెను. జీ: 8-10 వేలు. మీ ఫోన్/పోస్టల్ అడ్రస్ SMS చేయండి. శార్వాణిగ్రూప్స్, wgl. 8008950772.

హెల్పర్స్ కావలెను (M/F) శ్రీకాంత్ గార్మెంట్స్ హోల్‌సేల్ సంప్ర॥ 91779 99591 అడ్రస్ వీరబద్ర టవర్స్, ఆశోక్‌నగర్ KNR.

బాంబే క్లాత్ హౌస్ షాపింగ్ మాల్ జగిత్యాలలో పనిచేయుటకు సేల్స్‌మెన్స్, సేల్స్‌గర్ల్స్, హెల్పర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Cell: 81870 00111.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్, టీమ్‌లీడర్స్, ఇన్‌ఛార్జీలు కావలెను. జీతం: 17,000+ OT కలదు. బోనస్ 2000, రూం+ భోజనం ఫ్రీ. Cell: 81253 05238, 98661 87561.

ప్రముఖ బ్రాండెడ్ ఫుట్‌వేర్ షోరూంనందు సేల్స్‌మెన్‌గా పనిచేయుటకు అనుభవం మరియు ఆసక్తిగల యువకులు అర్జంట్‌గా కావలెను. ✆ 76600 74803.

టాక్స్ కన్సల్టెంట్ వద్ద ఆఫీస్ వర్క్ చేయుటకు అసిస్టెంట్స్ కావలెను. సంప్ర॥ P. హరిమోహన్ టాక్స్ కన్సల్టెంట్ CPI పార్టీ ఆఫీస్ దగ్గర, గణేష్‌నగర్, కరీంనగర్. Cell: 99894 55600.

ఆయాలు, వంటమనుషులు, వాచ్‌మెన్‌లు మరియు డ్రైవర్లు కావలెను. దంపతులకు ప్రాధాన్యత సంప్ర॥ అపోలో నర్సింగ్ హోం, సివిల్ హాస్పిటల్ రోడ్, కరీంనగర్. Cell: 91774 22699.

శ్రీనిధి ఆటో మోటర్స్ మరియు లక్ష్మి ఫైనాన్స్‌లో పనిచేయుటకు అనుభవం గల ఆడ/ మగ కంప్యూటర్ ఆపరేటర్, కలెక్షన్ బాయ్స్, సీజింగ్ బాయ్స్, టెలీకాలర్స్, సేల్స్‌బాయ్స్ మరియు సర్వీస్ కొరకు కావలెను. KNR, Cell: 81870 08899, 81870 08800.

WANTED JOB

ప్రముఖ హోల్‌సేల్ బట్టల షాపులో పనిచేయుటకు M/F 30 సం॥లోపు వర్కర్స్ కావలెను. అడ్రస్: కరీంనగర్, శనివారం మార్కెట్. Cont: 95151 31003, 74168 81660.

FACULTY / TEACHERS

Wanted Lecturers For Degree Subject English, Chemistry Intrested Candidates. Cont: SLN Degree College, Gundlapally, 99899 18782, 99634 59280.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.


ప్రజా అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ◆ పెగడపల్లిలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

పెగడపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి, సంక్షేమమే ధ్యేయంగా తెరాస ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తోందని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. పెగడపల్లి మండలకేంద్రంలో ఆయన మార్కెట్ గోదాం, వ్యవసాయ సహకార బ్యాంకు నూతన భవనాలను పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్, ప్రభుత్వ చీఫ్ విప్ ఈశ్వర్‌లతో కలసి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం, పరిశ్రమలు, గృహ అవసరాలకు 24 గంటల విద్యుత్తు సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో భారీ వ్యయంతో ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు, ఎస్సారెస్పీ పునరుజ్జీవం పనులు పూర్తయితే ఉత్తర తెలంగాణ జిల్లాలకు నీటి కొరత ఉండదన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఈ ఏడాది చివరినాటికి ప్రతి ఇంటికి శుద్ధజలం అందించే పనులు 80 శాతం పూర్తయ్యాయని తెలిపారు. విద్యా, వైద్య సేవలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, వారికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలన్నారు. భూసమస్యలు తలెత్తకుండా భూరికార్డులు ప్రక్షాళన చేసి వచ్చే ఖరీఫ్ నుంచి ఎకరాకు రూ.8 వేలను అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. మండలంలోని లింగాపూర్ చెరువును నేరుగా ఎస్సారెస్పీ నీటితో నింపడం, ఆయకట్టేతర గ్రామాలైన అయితుపల్లి, నందగిరికి సాగునీటిని అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నంది కూడలి వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వివేక్‌తో కలసి నాయకులు ప్రారంభించారు. జడ్పీ ఛైర్‌పర్సన్ తుల ఉమ, కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, టీఎస్కాబ్ ఛైర్మన్ రవీందర్‌రావు, నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ శంకర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ చంద్రశేఖర్‌రావు, జడ్పీటీసీ సభ్యురాలు వసంత, ఎంపీపీ సత్తయ్య, వ్యవసాయ ప్రాథమిక సహకారం సంఘం అధ్యక్షుడు వోరుగంటి రమణారావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజేశ్వర్‌రావు, నాయకులు నరేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, కర్ణాకర్‌రావు, స్వామి, రమేశ్, మల్లారెడ్డి, సురేందర్‌రెడ్డి, మల్లేశం, లక్ష్మీనారాయణరెడ్డి, శోభారాణి, కర్ణాకర్‌రావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


పెగడపల్లిలో మాట్లాడుతున్న చీఫ్‌విప్ కొప్పుల, వేదికపై మంత్రి హరీశ్‌రావు, ఎంపీ బాల్కసుమన్, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు


సభలో పాల్గొన్న మహిళలు


తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

వరంగల్‌లో సెప్టెంబర్ 10న రజక వధూవరుల వివాహ పరిచయ వేదిక

రజక కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వరంగల్‌లో సెప్టెంబర్ 10న పరిచయ వేదిక నిర్వహిస్తుంది.

వేదిక : హోటల్ వైష్ణవి గ్రాండ్, ఫాతిమా కాంప్లెక్స్, ఫాతిమానగర్, ఖాజీపేట్, వరంగల్.

ప్రత్యేకతలివీ.....

◆ వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం. ◆ వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును. ◆ ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్స్' 30 రోజుల కాలవ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం. ◆ ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును.

◆ పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.

రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2100/-.

రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ఐ.డి. ప్రూఫ్ (ఆధార్ కార్డ్/పాస్‌పోర్ట్/డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డ్) తీసుకురావాలి.

ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొనేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 31-08-2017.

వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, ఇంటి నెం. 1-8-205, బాలసముద్రం స్విమ్మింగ్ పూల్ దగ్గర, హన్మకొండ, వరంగల్. ఫోన్స్ : 8008550132, కరీంనగర్ : 8008551132.

వరుడు లేదా వధువులకు సంబంధించిన కార్డ్ సైజ్‌ఫోటో తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజిలు కూడా లభ్యమవుతాయి.

రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net

పీజీసెట్ రెండో విడత ప్రవేశాలు 30నుంచి

శాతవాహన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: కాకతీయ, శాతవాహన విశ్వవిద్యాలయాల్లో 2017-18 విద్యా సంవత్సరం పీజీ ప్రవేశాల కోసం ఈనెల 30 నుంచి సెప్టెంబరు 3 వరకు రెండో విడత ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభం కానుందని కేయూ ప్రవేశాల సంచాలకులు ఆచార్య వి.రవీందర్, సంయుక్త సంచాలకులు డాక్టర్ వై. వెంకటయ్య, డాక్టర్ టి.రాజకొమురయ్య ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. మొదటి దశ ప్రవేశ ప్రక్రియలో ధ్రువపత్రాల పరిశీలనకు హాజరుకాని అన్ని సబ్జెక్టుల విద్యార్థులకు ఇప్పుడు హాజరయ్యే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. అలాగే తొలి విడతలో సీటు పొందిన వారు మరొక కళాశాలలో సీటు కోసం 30 నుంచి వచ్చే నెల 3 వరకు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవాలని సూచించారు. అయితే విద్యార్థులు రూ.200 చెల్లించాల్సి ఉంటుందని, వీరు ధ్రువపత్రాల పరిశీలనకు హాజరు కానక్కర్లేదన్నారు. రెండో విడతలో సీటు పొందిన విద్యార్థులకు సమాచారం చరవాణికి చేరవేయడం జరుగుతుందని, మరిన్ని వివరాలకు www.kudoa.in, www.kakatiya.ac.in వెబ్‌సైటును సందర్శించాలని సూచించారు.

నేటి నుంచి ఐటీఐ ధ్రువపత్రాల పరిశీలన

కరీంనగర్ (గణేశ్‌నగర్), న్యూస్‌టుడే : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలో రెండో విడత ప్రవేశాలకు ఈనెల 29, 30లలో ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని ప్రభుత్వ ఐటీఐ కరీంనగర్ ప్రిన్సిపల్ బి.సత్తయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తొలివిడతలో మిగిలిన సీట్ల భర్తీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొన్న విద్యార్థులు, సమీప ప్రభుత్వ ఐటీఐలో ధ్రువపత్రాల పరిశీలనకు హాజరుకావాలని, తమవెంట ఆన్‌లైన్ అడ్మిషన్ దరఖాస్తు, ఎస్సెస్సీ మార్కుల మెమో, కుల ధ్రువీకరణ పత్రం, నాలుగు నుంచి పదో తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు అసలు పత్రాలతో పాటుగా, ఒక జత నకలు కాపీలను తీసుకెళ్లాలని చెప్పారు. దివ్యాంగులు ఆర్‌డీడీ వరంగల్‌లో ఈనెల 30న హాజరవ్వాలన్నారు. తొలి విడతలో మొత్తం 188 సీట్లకు 126 భర్తీ కాగా, ప్రైవేటులో 1458 సీట్లకు 448 భర్తీ అయినట్లు పేర్కొన్నారు.

3న అండర్-9 జిల్లాస్థాయి చదరంగ పోటీలు

కరీంనగర్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే : జిల్లా చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో సెప్టెంబరు 3న అండర్-9 విభాగం బాలబాలికలకు జిల్లాస్థాయి చదరంగ పోటీలను నిర్వహిస్తున్నట్లు సమాఖ్య అధ్యక్షులు ఎం.అంజయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి ఎ.రాజేందర్ ప్రకటనలో తెలిపారు. 3న నగరంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో స్విస్ లీగ్ పద్ధతిలో పోటీలు జరుగుతాయని తెలిపారు. 1-1-2008 తర్వాత జన్మించిన వారు అర్హులన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులను అక్టోబర్ 6,7,8లలో కరీంనగర్‌లో నిర్వహించనున్న రాష్ట్ర పోటీలకు ఎంపిక చేస్తామన్నారు.

అండర్-19 హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలు 2న

కరీంనగర్ క్రీడావిభాగం : జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2న అల్గునూర్‌లోని ఐరీస్ వరల్డ్ పాఠశాలలో అండర్-19 విభాగంకు ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జి.నర్సయ్య, బి.లక్ష్మణ్ ప్రకటనలో తెలిపారు. ఎస్సెస్సీ మెమోతో ఉదయం 9 గంటలకు వ్యాయామ ఉపాధ్యాయులు నాయుడికి రిపోర్టు చేయాలన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబర్ 21 నుంచి 23 వరకు వరంగల్‌లో జరిగే రాష్ట్ర పోటీల్లో పాల్గొంటారని చెప్పారు.

ఐపీ దాఖలు.. ఇక కష్టతరం

అమలులోకి ప్రత్యేక చట్టం, న్యాయస్థానం

న్యూస్‌టుడే, కరీంనగర్ న్యాయవార్తలు


ప్రైవేటు చిట్‌ఫండ్స్, ఫైనాన్సులు, ఇతర వ్యాపారాలు పెద్దఎత్తున నిర్వహించడం, గుట్టుచప్పుడు కాకుండా బోర్డులు తిప్పేయడం జిల్లాలో కొన్నిచోట్ల జరుగుతున్న తంతు.. డబ్బులు రావాల్సిన బాధితులు ఒక్కసారిగా ఈ విషయం తెలుసుకొని ఆందోళనకు గురై లబోదిబోమంటుండగానే, కొద్దిరోజులకే న్యాయస్థానాల నుంచి ఐపీ నోటీసులు వస్తున్నాయి. నోటీసులు తీసుకున్న బాధితులు డబ్బులు ఇక రావని మానసిక క్షోభకు గురవుతున్నారు. ఎవరైనా సరైన మార్గంలో వ్యాపారాలు నిర్వహించి అనుకోని విధంగా నష్టం వస్తే రుణ దాతలకు డబ్బులు చెల్లించలేని పరిస్థితి ఏర్పడితే కోర్టును ఆశ్రయించుటకు ఇన్‌సాల్వెన్సీ చట్టాన్ని అమల్లోకి తెచ్చారు. దావా దాఖలు చేసిన వ్యక్తి సరైన సాక్ష్యాధారాలు కోర్టుముందు ఉంచితే ఇరువర్గాల వాదనలు విని తదుపరి న్యాయస్థానం తీర్పు ప్రకటిస్తుంది. కోర్టు నుంచి ఐపీ నోటీసులు రావడంతో చాలా మంది అంతా అయిపోయిందనే భ్రమలో ఉంటున్నారు. ఇప్పటి వరకు న్యాయస్థానాల్లో ఎన్నో ఐపీ కేసులు దాఖలైనప్పటికీవాటిలో ఇరువర్గాల సాక్ష్యాధారాలు పరిశీలించి న్యాయస్థానం ఎవరికీ ఐపీ మంజూరు చేసిన దాఖలాలు లేవు. నోటీసులు అందుకొన్న చాలామంది కోర్టుకు వచ్చి తమ వాదనలు చెప్పుకోక పోవడంతో దావా దాఖలు చేసిన వ్యక్తులకు మేలు చేసేవారవుతున్నారు. చిన్న పాటి వ్యాపారుల నుంచి కార్పొరేట్ సంస్థల వరకు ప్రజాధనాన్ని కొల్లగొట్టడానికి, వారికి సంబంధించిన చట్టాలను అడ్డుపెట్టుకుని ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయాలని సంబంధిత చట్టాన్ని రద్దు చేస్తూ, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చింది.

2017 ఏప్రిల్ 1 నుంచి నూతన చట్టం

ఇప్పటి వరకు ఐపీలను డివిజన్ స్థాయిలో ఉన్న సీనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానాల్లో దాఖలు చేసేవారు. నూతన చట్టం ప్రకారం.. ఇన్‌సాల్వెన్సీ వివాదాలను సివిల్ కోర్టు పరిధిలో ఇక నుంచి పరిష్కరించడానికి అధికారాన్ని తొలగించారు. హైదరాబాద్‌లో ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటు చేస్తూ అధికారాలను నిర్వహించుటకు "డెట్ రికవరీ ట్రిబ్యునల్‌కు" ఇచ్చారు. దీంతో రాష్ట్రంలో ఎక్కడివారైనా ఇన్‌సాల్వెన్సీ పిటిషన్ దాఖలు చేయాలంటే హైదరాబాద్ వెళ్లి దాఖలు చేయాల్సిందే. ట్రిబ్యునల్‌లో దాఖలు చేసిన పిటిషన్‌లకు వ్యతిరేకంగా సివిల్ కోర్టులు ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయరాదు. దాఖలైన పిటిషన్‌లను ట్రిబ్యునల్ నిర్ణీత కాలవ్యవధిలో సుమారు 180 రోజులలోగా పరిష్కరించాల్సి వస్తుంది. చట్టంలో తెలిపిన వివరాల ప్రకారం.. పిటిషన్ దాఖలు చేయనిచో వెంటనే పిటిషన్‌ను ట్రిబ్యునల్ తోసిపుచ్చే అధికారం ఉంటుంది. పిటిషన్ దాఖలైన వెంటనే బోర్డు ద్వారా ధ్రువీకరించి రిసల్యూషన్ ప్రొఫెషనల్‌ను నియమిస్తారు. వీరు ఆస్తులను పిటిషన్‌లో పేర్కొన్న వివరాలన్నింటి సమాచారం సేకరించి టిబ్యునల్‌కు అందజేయాల్సి ఉంటుంది. ఫిర్యాదు విచారణకు స్వీకరిస్తే ట్రిబ్యునల్ పబ్లిక్ నోటీసు జారీచేసి రుణదాతలు(ప్రతివాదులు) నోటీసులు జారీ చేస్తుంది. ప్రతివాదులు ఇచ్చే వివరాలను వారికి రావాల్సిన డబ్బుల గురించి ప్రత్యేక సమావేశాలు నిర్వహించి తిరిగి చెల్లింపులు ఎలా జరగాలో చర్చించి నిర్ణయిస్తారు.


भारत का राजपत्र
The Gazette of India
EXTRAORDINARY
PUBLISHED BY AUTHORITY
MINISTRY OF LAW AND JUSTICE
THE INSOLVENCY AND BANKRUPTCY CODE, 2016
No. 31 OF 2016

చట్టం అమలు గురించి జారీచేసిన రాజపత్రం



నూతనంగా అమలులోకి వచ్చిన చట్టం

అర్హతలివీ..

ఎవరైతే అప్పులు చెల్లించలేని పరిస్థితిలో ఉంటారో చట్టంలో పేర్కొన్న విధంగా అర్హతలు ఉంటేనే పిటిషన్‌లు దాఖలు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. పిటిషన్ దాఖలు చేసే వ్యక్తి వార్షిక ఆదాయం రూ.60 వేలకు మించి ఉండరాదు. అతనికి సంబంధించిన స్థిర ఆస్తులు రూ.20 వేలకు మించి ఉండరాదు. అతడు ఇతరులకు చెల్లించాల్సిన బాకీలు రూ.30 వేలకు పైగా ఉండాల్సి ఉంటుంది. గతంలో ఎలాంటి ఐపీ దాఖలు చేసి కోర్టు ఉత్తర్వులు పొంది ఉండరాదు. సొంత గృహం ఉన్నవారు, ఒకవేళ గృహాన్ని అప్పు పొంది నిర్మించినా పిటిషన్ దాఖలు చేసుకునేందుకు అనర్హులు. ఒక్కసారి పిటిషన్ దాఖలు చేసుకుంటే సదరు వ్యక్తి ట్రిబ్యునల్ అనుమతి లేకుండా ఇతర ప్రదేశాలకు ఎక్కడికీ వెళ్లడానికి వీలులేదు. ఆస్తులపై ఎలాంటి లావాదేవీలు జరిపినా, మార్పిడి చేసినా చెల్లదు. దస్త్రాలు సమర్పించక వాటిని దాచి పెట్టడం, నిర్వీర్యం చేయడం, అకౌంటు పుస్తకాల్లో మార్పులు చేర్పులు చేసినా లేదా ట్రిబ్యునల్‌కు తప్పుడు సమాచారం ఇచ్చినా భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. నూతన చట్టం అమలులోకి రావడంతో ప్రజలకు డబ్బులు ఎగొట్టాలని చూసే వారికి ఇకపై కటకటాలు తప్పవు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

మరొకరికి తీవ్రగాయాలు ● మృతదేహంతో రోడ్డుపై గ్రామస్థుల ధర్నా

పాలకుర్తి,న్యూస్‌టుడే: పాలకుర్తి మండలం కొత్తపల్లి బస్టాండ్ వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఓ విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందగా.. మరొకరు స్వల్పగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ రోడ్డుపై గతంలో ప్రమాదాలు జరిగినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. మృతిని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృతదేహం వద్ద షామియానా వేసి, ధర్నా చేశారు. స్థానికుల కథనం ప్రకారం... కొత్తపల్లికి చెందిన గోండ్ల లింగయ్య తన ద్విచక్ర దాహనంపై గ్రామం నుంచి ధర్మారం అడ్డరోడ్డు వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో పెద్దపల్లిలో ఐటీఐ చదువుతున్న అదే గ్రామానికి చెందిన ఇట్టవేణి సదయ్య కుమారుడు కుమార్ (16) రోజూ మాదిరిగానే పెద్దపల్లికి వెళ్లేందుకు బస్టాండ్ వద్ద బస్సు కోసం చూస్తున్నాడు. తన గ్రామం వాడు కావడంతో లింగయ్య అతన్ని వాహనంపై ఎక్కించుకున్నాడు. మృత్యురూపంలో వెనుక నుంచి అతి వేగంగా వచ్చిన టిప్పర్ వారిని ఢీకొట్టింది. దీంతో కుమార్ అక్కడికక్కడే మృతి చెందగా లింగయ్యకు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న గ్రామస్థులు మృతదేహంతో రోడ్డుపై ఆందోళన చేపట్టారు. ధర్మారం మండలంలోని గురుపల్లి, పాలకుర్తి మండల పరిధిలోని జయ్యారం గ్రామాల్లో ఉన్న క్వారీలు, క్రషర్ల నుంచి బండరాళ్లను తరలిస్తున్న భారీ వాహనాలు అధిక లోడు, అతి వేగంతో రాకపోకలు సాగిస్తూ గతంలో కూడా పలు ప్రమాదాలకు కారణమయ్యాయని వారు మండిపడ్డారు. సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మృతిని కుటుంబానికి న్యాయం జరిగేది లేదని తేల్చి చెప్పారు. బసంత్‌నగర్ ఎస్సై సెలవులో ఉన్నందువల్ల ధర్మారం ఎస్సై బాబురావు, పెద్దపల్లి ఎస్సై జగదీశ్వర్, బసంత్‌నగర్ పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని, ఆందోళనకారులను శాంతింపజేశారు. కేసు నమోదు చేసి, జరుపుతున్నారు. కాగా మృతిని తండ్రి సదయ్య బతుకుదెరువు కోసం దుబాయ్ వెళ్లి మూడేళ్లయింది. తల్లి స్వరూప,అన్న దేవేందర్, తమ్ముడు శ్రీనివాస్ ఉన్నారు. కుమార్ ఉన్నత చదువులు చదివి, ప్రయోజకుడవుతాడని అనుకుంటే, తిరిగి రాని లోకాలకు వెళ్లాడని కుటుంబసభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. స్థానిక ప్రజాపతినిధులతో పాటు కేశోరాం సిమెంట్ కార్మిక సంఘం అధ్యక్షుడు కౌశికహరి, రామగుండం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అయోధ్య సింగ్, కన్నాల సింగిల్‌విండో డైరెక్టర్ సూర సమ్మయ్య, కొత్తపల్లి సర్పంచి మల్లెత్తుల కృష్ణవేణి, ఈసాలతక్కళ్ళపల్లి సర్పంచి ముక్కెర శ్రీనివాస్ బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. మృతదేహాన్ని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరచి, ప్రమాదానికి కారణమైన టిప్పర్ యజమానితో పలువురు ప్రజాప్రతినిధుల సమక్షంలో చర్చలు జరిపి, పరిహారం ఇప్పిస్తామని ఎఐలు ఇచ్చిన హామీతో ఆందోళనకారులు తమ ఆందోళన విరమించారు.



కుమార్ (పాతచిత్రం)



మృతదేహంతో రోడ్డుపై ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

జమ్మికుంట మార్కెట్లో పత్తి ధరల వివరాలు

క్వింటాల్‌కు ధర రూ.లో

జమ్మికుంట, న్యూస్‌టుడే:

	అత్యధికం	అత్యల్పం
విడిపత్తి	5,300	4,300
పత్తి (బస్తాలు)	5,000	4,200

యువతి ఆత్మహత్య

జూలపల్లి, న్యూస్‌టుడే: పెద్దాపూర్ పరిధిలోని కల్లెంరెడ్డిపల్లికి చెందిన గొడ్డళ్ల రేణుక (18) అనే యువతి పురుగుల మందు తాగగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు... రేణుక తల్లిదండ్రులకు ఐదుగురు ఆడ, ముగ్గురు మగ సంతానం కాగా తండ్రి చనిపోయాడు. రేణుక కూలీ పని చేసుకుంటుండగా కొద్ది సంవత్సరాలుగా కడుపునొప్పితో బాధపడుతుండేది. ఆసుపత్రిలో చూపించినప్పటికీ నొప్పి నయం కాలేదు. ఆదివారం సాయంత్రం నొప్పి విపరీతంగా ఉండడంతో తట్టుకోలేక పురుగుల మందు తాగింది. చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించగా అదే రోజు రాత్రి మృతి చెందింది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

జలాశయాల నిర్వహణకు రూ.38.71 లక్షలు మంజూరు

తెలంగాణచౌక్ : ఉమ్మడి జిల్లాలోని వివిధ జలాశయాల నిర్వహణకు ప్రభుత్వం రూ.38,71,050 మంజూరు చేసింది. ఇందులో భాగంగా మధ్యతరహా జలాశయాలైన బొగ్గులవాగు, శనిగరం, ఎగువ మానేరు జలాశయాల నిర్వహణకు ఖర్చు చేయనున్నారు.



అంతర్జాల పరికరం.. భావి ఇంజినీర్లకు వరం

- భవిష్యత్ అవసరాలకు నేటి విద్యార్థి సన్నద్ధత
- ఐఐటీ ఖరగ్‌పూర్ నిపుణులతో శిక్షణ

న్యూస్‌టుడే, శాతవాహన విశ్వవిద్యాలయం

వాహన రద్దీ.. ఎక్కడో ఇరుక్కు పోయాం.. అది మన ఇంటికి ఎంత దూరంలో ఉన్నామో గుర్తించి మనం వెళ్లే సరికి కుక్కరులో భోజనం తయారవ్వాలి..

స్నానానికి వేడి నీళ్ల కోసం గీజర్ స్టార్ట్ అవ్వాలి.

ఉదయం పూట తొందర్లో బయటకు వెళ్లినా, మనం ఇంట్లో విద్యుత్తు దీపాలు, ఎల్‌పీజీ ఆపి వేయకుంటే ఆఫీస్ నుంచే వాటికి కట్టివేసే అవకాశం.

రేపటి కార్యక్రమాలు ఏమిటో ముందే నిర్ణయించి పెడితే నిర్దేశిత సమయానికి వాటిని గుర్తు చేయడమే కాదు.. పని స్థితిగతులను వివరించాలి.

మనం ఉన్న దూరానికి బస్, రైల్వే స్టేషన్‌లో పరిస్థితి మనకు అప్‌డేట్ అవ్వాలి.

ఆరోగ్యస్థితి గతులు తెలుసుకుని మన చరవాణి ఏ సమయానికి ఏ మాత్ర వేసుకోవాలి, ఏ రోజుల వైద్యుడిని సంప్రదించాలో మనకు చెప్పడంతో పాటు వైద్యుడి అపాయింట్‌మెంటు తీసుకుంటే సౌఖ్యంగా ఉంటుంది. ఇలాంటి సేవలను భవిష్యత్ తరం కోరుకుంటుంది.

మహా నగరాల్లోని ప్రజానీకం అత్యాధునిక సేవలపై ఆధారపడే రోజులు రానున్నాయి. ఇందుకు బావి ఇంజినీర్లు సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది. ఎందుకంటే భవిష్యత్తు అంతా ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐవోటీ)పై ఆధారపడక తప్పదు. ఈ అంశాలను వివరించి ప్రస్తుతం ఇంజినీరింగ్ విద్యార్థులకు అవగాహన పెంచేందుకు వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాల కార్యశాల నిర్వహించింది. ఐఐటీ ఖరగ్‌పూర్‌తో కలిసి చేపట్టిన వర్క్‌షాప్‌లో విద్యార్థులు ఐవోటీపై అవగాహన పెంచుకోవడం జరిగింది.

భావితరం అవసరం తీర్చేందుకు ఐవోటీ

ఐవోటీ సాంకేతికత అర్థవంతం అధ్యయనం చేయాలి. అంతే కాదు ప్రయోగాత్మక అనుభవం అవసరం. అందుకే ఐఐటీ ఖరగ్‌పూర్ వాగేశ్వరి కళాశాలలో అన్ని విభాగాల విద్యార్థులకు కార్యశాల నిర్వహించింది. ఇందులో ఐవోటీ ప్రయోజనాలు, ఉద్యోగావకాశాలతో పాటు భవిష్యత్తు అవసరాలను తెలుసుకోవడం జరిగింది. టెక్నాలజీ.. పలు రకాల పరికరాలను అంతర్జాలానికి ఎలా అనుసంధానం చేయాలి.. వాటిని నియంత్రించాలి అనే అంశాలపై కార్యశాల కొనసాగింది. 2020 నాటికి ఐవోటీతో ప్రపంచవ్యాప్తంగా 4.5 మిలియన్ ఉద్యోగావకాశాలు అందుబాటులోకి రానున్నాయి. అంటే ఐవోటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తథ్యం. ఐవోటీ సంస్థల నివేదిక ఆధారంగా 2020 నాటికి 50 బిలియన్ ఐవోటీ పరికరాలు ప్రజల కోసం వినియోగంలోకి రానున్నాయి. అయితే అత్యధిక ప్రాధాన్యత గల ఈ రంగంలో నైపుణ్యం గల ఇంజినీర్ల కొరత వేదిస్తోంది. అందుకే ఉన్నత సంస్థలు ఇందుకు అనుగుణంగా భావి ఇంజినీర్లను సన్నద్ధం చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాయి. అంటే విద్యార్థులు ఐవోటీ నైపుణ్యత సాధించి ఉన్నత ఉద్యోగాలను అందిపుచ్చుకో



ఐవోటీపై ఐటీఐ ఖరగ్‌పూర్ రిసోర్స్ పర్సన్ శిక్షణ

వాల్సి ఉంది. ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలు గూగుల్, ఐబీఎం, మైక్రోసాఫ్ట్ ఇప్పటికే అనేక అంకుర సంస్థలలో అత్యధిక పెట్టుబడి పెట్టాయి. ప్రజలకు కావాల్సిన అనేక సృజనాత్మక ఐవోటీ పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రణాళికతో ముందుకెళ్తున్నాయి. స్మార్ట్ సిటీ, స్మార్ట్ గ్రిడ్, స్మార్ట్ హోమ్, స్మార్ట్ ఇండస్ట్రీ, మెడికల్, హెల్త్ విభాగాల్లో ఐవోటీ అనూహ్య మార్పులను తీసుకురానుందని ఐఐటీ ఖగ్‌పూర్ రిసోర్స్ పర్సన్స్ విద్యార్థులకు వివరించారు.

ఉద్యోగాలకు విస్తృత పరిధి



- డాక్టర్ ఎం.రమేశ్, కార్యశాల సమన్వయకర్త

మారుతున్న తరుణానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానంలో మార్పు అవసరం. అలాగే సాంకేతికతకు కావాల్సిన నైపుణ్యత విద్యార్థుల్లో ఉండాలి. దాని కోసమే ఈ కార్యశాల నిర్వహించాం.. ఐవోటీ అనేది వేగంగా పుంజుకుంటున్న సాంకేతికత, విస్తృత ఉద్యోగావకాశాలు గల రంగం. ఇంతటి ప్రాముఖ్యత గల ఈ విభాగంపై విద్యార్థుల్లో సంపూర్ణ అవగాహన అవసరం. సమాజంలో వస్తున్న మార్పులను గమనించి, సాంకేతిక ఆధారంగా ప్రజల అవసరాలను తీర్చాలి. అదే బావి ఇంజినీర్ల సవాలు.

ఉపాధికి సమకాలీన సాంకేతికత



- జీఎస్ అరుణ్ కుమార్, కార్యశాల సమన్వయకర్త

ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఎంబెడెడ్ సిస్టమ్స్‌కి మంచి ప్రాముఖ్యత ఉంది.. ఇప్పుడు ఎంబెడ్డడ్ సిస్టమ్స్‌కు ఇంటర్నెట్ తోడై ఐవోటీగా అవతరించింది. ఇది ప్రస్తుతం ఒక ఎమర్జింగ్ టెక్నాలజీ. ఏదో ఒక రంగానికి పరిమితం కాకుండా అన్ని విభాగాలకు వర్తిస్తుంది. నమ్మదగిన యంత్రాలను, వస్తువులు అందుబాటులోకి ఇది తీసుకురానుంది. అందుకే ప్రస్తుతం ఇంజినీరింగ్ విద్యార్థులు ఐవోటీపై పట్టు సాధిస్తే ఉద్యోగ అవకాశాలు వరిస్తాయి. ఇంజినీరింగ్ తర్వాత ఐవోటీ గురించి ఆరా తీసి నేర్చుకోవడంతో సమయం వృధా. ఇంజనీరింగ్‌లో భాగంగానే అధ్యయనం చేస్తే సంపూర్ణ అవగాహన కలుగుతుంది.

కంప్యూటర్ సైన్స్ ప్రాధాన్యత తెలిసింది



- జి.రాగమయి, సీఎస్ఈ చివరి సంవత్సరం

ఐవోటీలో కంప్యూటర్ సైన్స్ ప్రాముఖ్యత తెలిసింది. ప్రధానంగా ప్రోగ్రామింగ్ ద్వారా పలు రకాల ఎలక్ట్రానిక్ పరికరాలను, సర్క్యూట్స్ ఎలా నియంత్రించాలనేది అనుభవాత్మకంగా తెలుసుకున్నాం. రిసోర్స్ పర్సన్ పాఠ్యాంశాలతో పాటు ప్రయోగాలను చేయించడంతో సందేహాల నివృత్తి సాధ్యం అయింది. రానున్న రోజుల్లో మరింత అధ్యయనం చేసి లోతైన పరిజ్ఞానం సంపాదించాలి. సొంతంగా ఒక అంకురం ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉండేది. ఇప్పుడు ఐవోటీ కార్యశాలతో ఇదే రంగంలో ఏదైనా ఒక అంశంపై నాంది పలకాలనే దృఢ సంకల్పం నెలకొంది.

ప్రకృతి సేద్యానికి చెల్లు 'చీటీ'



- రెండేళ్లయినా జాడలేని రసాయన రహిత సాగు
- పెరిగిన ఎరువులు, పురుగు మందుల వాడకం

ప్రకృతి సాగుతో ప్రయోజనాలు అనేకం



- మొగిలోజు వెంకట్, యువ రైతు, గర్శకుర్తి

మూస విధానాలను అనుసరించి ఆర్థికంగా, శారీరకంగా నష్టపోయాను.. జీవామృతం.. బీజామృతం వంటి విధానాల్లో ఉల్లి, మొక్కజొన్న పంటలను సాగు చేస్తున్నాం.. పూర్తిగా సేంద్రియ విధానంలో సాగు చేస్తున్నాం. పెట్టుబడి చాలా తక్కువ. గతంలో ఎకరాకు రూ.15వేల వరకు ఖర్చు రాగా ఈ విధానంలో రూ.5వేలు మాత్రమే ఖర్చు. పైపెచ్చు ఆరోగ్యకరమైన పంటలు పండిస్తున్నాం.. చాలా సంతృప్తిగా ఉంది. ఉల్లిసాగుతో ఎకరాకు రూ.5వేలు ఖర్చయింది. నా వంతుగా వాతావరణానికి, మానవ ఆరోగ్యానికి హానికరమైన సాగుకు స్వస్తి పలకాలని చెబుతున్నా. గ్రామంలో సహజసిద్ధంగా లభించే వేపాకు, ఆకులు, ఆముదం, మజ్జిగ, నిమ్మరసం, ఆవుపేడ ఇవి ఉచితంగా లభించేవి. ఎకరంలో వివిధ రకాల కూరగాయలను పండిస్తున్నా.

ప్రకృతి విధానంతో పాలీహౌజ్



- సామ ఎల్లారెడ్డి, యువ రైతు

మాది వేములవాడ మండలం లింగంపల్లి గ్రామం. యూరప్ దేశాల్లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశాను. వచ్చే వేతనం ఎక్కువే అయినా ఏదో నిరాశ. మన దేశంలోనే వ్యవసాయం చేయాలని వచ్చాను. విచ్చలవిడి రసాయనిక ఎరువులు, పురుగుమందుల వాడకంతో నేల, మానవ శరీరం విషతుల్యమవుతుందని జాతీయ సర్వే సంస్థలు స్పష్టం చేస్తున్నాయి. ఈ క్రమంలో పాలిహౌజ్‌లో పూర్తిగా ప్రకృతి సాగు విధానాన్నే అనుసరిస్తున్నా.. వివిధ రకాల పూలను ఉత్పత్తి చేసి మార్కెటింగ్ కూడ నేరుగా వినియోగదారునికి చేరేలా సఫలీకృతమయ్యా.. మొక్కజొన్న తదితర పంటలను సాగుచేసి మామూలు దిగుబడికి మించి లాభాలు గడిస్తున్నాం.. ప్రకృతి సేద్యంలో పెట్టుబడే ఉండదు అదీ అరకొరే.. వచ్చేదంతా లాభమే.

'చీటీ' విధానమేదీ.. ఎక్కడా..?

విచ్చలవిడి ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం చీటీ విధానాన్ని తెరపైకి తెచ్చిన విషయం తెలిసిందే. వ్యవసాయ విస్తరణ అధికారి ధ్రువీకరించి చీటి ఇస్తేనే సదరు మందులు, ఎరువులను ఇవ్వాలన్నది ప్రభుత్వ నిబంధన. కానీ సదరు నిబంధన ఎక్కడా అమలవడం లేదు. దీంతో డీలర్లు ఇష్టారీతిగా ఎరువులు, పురుగుమందులను అంటగడుతూ వ్యాపారాన్ని వృద్ధి చేసుకుంటున్నారు. పలు కంపెనీల రకాల ఎరువులు, పురుగు మందులతో పర్యావరణానికి అనుకూలమైనప్పటికీ, తమకు ఎక్కువ కమీషన్ వచ్చే వాటినే విక్రయిస్తూ లాభాలను గడిస్తున్నారు. చీటి విధానం పక్కాగా అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టం చేసినప్పటికీ ఆచరణలో అమలు కాకపోవడం విమర్శలకు తావిస్తోంది.



టీం లీడర్లతో గతంలో ప్రమాణం చేయించిన అధికారులు

న్యూస్‌టుడే, కలెక్టరేట్ (కరీంనగర్)

పర్యావరణానికి, ప్రజారోగ్యానికి ప్రధానంగా సాగునేలకు ప్రతికూలమైన రసాయన, పురుగుమందుల వాడకం జబ్బులా పట్టిపీడిస్తోంది. రైతుల్లో అవగాహన లేకపోవడం.. మూసపద్ధతుల్లో సాగు చేయడం ప్రజారోగ్యానికి పెనుముప్పుగా పరిణమిస్తోంది. ప్రకృతిహిత మందులు, తగిన మోతాదులో ఎరువులు వాడేలా చర్యలు చేపట్టాల్సిన యంత్రాంగం, మొద్దునిద్రలో జోగుతుండటంతో, పాత విధానాలు అప్రతిహతంగా కొనసాగుతున్నాయి. ఏటా వేల కోట్లు పురుగు మందులు, ఎరువులకు వినియోగిస్తుండగా అడ్డుకట్ట పడేదెప్పుడు. రసాయన రహిత వ్యవసాయంపై ప్రభుత్వ యంత్రాంగం ప్రచార ఆర్భాటమే తప్ప ఆచరణలో అటకెక్కడంతో ప్రజారోగ్యాన్ని పట్టించుకునేవారే కరవయ్యారు.

పడకేసిన పరాంపరాగత్ కృషి వికాస్ యోజన

రసాయన ఎరువులు, పురుగు మందులకు స్వస్తి పలుకుతూ సేంద్రియ విధానంలో సాగు చేయాలన్న బృహత్తర ఆశయం రైతుకు అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. 2015 ఆగస్టులో పరాంపరాగత్ కృషివికాస్ యోజన ప్రారంభిస్తున్నట్లు కేంద్రప్రభుత్వం విధి విధానాలు ప్రకటించగా నేటికి అతీగతి లేదు. అట్టహాసంగా కార్యక్రమానికి ప్రాథమిక ప్రక్రియ పూర్తి చేసిన వ్యవసాయ శాఖ క్షేత్రస్థాయిలో మాత్రం అంతా శూన్యమే. సుభాష్ పాలేకర్ విధాన ప్రకారం పర్యావరణ హితంతో పాటు ప్రజారోగ్యానికి అనువుగా సేంద్రియ పద్ధతిలో సాగు చేయాలన్నది దీని ఉద్దేశం. రైతుకు పెట్టుబడి సగానికిపైగా తగ్గించడంతో పాటు దిగుబడి పెంచాలన్నది ప్రధాన లక్ష్యం. అయితే సదరు సంవత్సరం నవంబర్‌లో ఉమ్మడి జిల్లాలోని ప్రతి మండలానికి ఒక క్లస్టర్‌ను ఎంపిక చేసి రైతులను గుర్తించారు. 50 మంది రైతులు క్లస్టర్‌లో ఉండనుండగా వారికి బృంద నాయకునిగా ఒకరిని ఎంపిక చేసి 57 మండలాల నాయకులకు వ్యవసాయ శాఖలో శిక్షణనిచ్చారు. శిక్షణనిచ్చి నిధుల కోసం రెండేళ్లుగా ఎదురుచూస్తుండగా తీరా జిల్లాల విభజన, మండలాల ఏర్పాటు క్రమంలో మళ్లీ క్లస్టర్ల గుర్తింపు ప్రక్రియ చేపడుతున్నారు. ప్రాథమిక దశను దాటకపోవడం ఆరోపణలకు తావిస్తోంది.

ఎరువులు 5 రెట్లు..

ఏటా ఉమ్మడి జిల్లాలో ఖరీఫ్, యాసంగి సీజన్లకు సంబంధించి 5.18 లక్షల హెక్టార్లు సాగవుతోంది. రైతులు పత్తి, వరి, మొక్కజొన్న, అపరాలు తదితర పంటలను సాగు చేస్తున్నారు. అందుకు ఇప్పటికే దాదాపు 12.5 లక్షల బస్తాల రసాయనిక ఎరువులను రైతులు వాడినట్లు వ్యవసాయశాఖ అధికారిక గణాంకాలు తేటతెల్లం చేస్తున్నాయి. 10.15 లక్షల లీటర్ల వివిధ రకాల పురుగు మందులు పంటలపై పిచికారి చేసినట్లు స్పష్టమవుతోంది. గత యాసంగి పంటలతో పోల్చితే ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సాగు విస్తీర్ణం పెరగగా ఎరువుల వాడకం విపరీతంగా పెరుగుతోంది. ప్రకృతి వ్యవసాయం చేపట్టేలా రైతులకు రాయితీపై దేశవాళీ ఆవులు, అలాగే సేంద్రియ ఎరువుల తయారీకి ఎన్‌పీయం దుకాణాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించగా ఏళ్లు గడుస్తున్నా గతి లేకపోవడంతో వెరసి రైతులు రసాయన ఎరువులనే ఆశ్రయిస్తున్నారు.

ఏటా రూ.2100 కోట్ల వ్యయం

రైతులు పంట దిగుబడి పెంచేందుకు పోటీపడి నారుమడి నుంచి పంటకోత దశ వరకు ఎకరాకు 6 నుంచి 8 బస్తాల వరకు రసాయనిక ఎరువులు, 3 నుంచి 4 లీటర్ల వరకు పురుగు మందులు, 5 నుంచి 10 కిలోల వరకు గుళికలను రైతులు వాడుతున్నారు. ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలకు చీడపీడలు ఎక్కువై వారానికి ఒకసారి పురుగు మందును పిచికారీ చేయాల్సి వస్తోంది. అంటే జిల్లా రైతులు కేవలం రసాయనిక ఎరువులు, పురుగు మందులకే దాదాపు రూ.2100 కోట్లు వ్యయం చేసినట్లు తెలుస్తోంది. దీంతో ప్రైవేటు వ్యాపారులు బస్తాపై రూ.80 నుంచి రూ.110 వరకు రైతుల నుంచి అధికంగా వసూలు చేసి భారీగా గడిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో సాగు విస్తీర్ణం :	5.18 లక్షల హెక్టార్లు
ఖరీఫ్, యాసంగి సీజన్లలో ఎరువుల వాడకం :	1.24 కోట్ల బస్తాలు
పురుగుమందుల వాడకం :	40 లక్షల లీటర్లు
విషగుళికల వాడకం :	30 లక్షల కిలోలు
దాదాపు ఏటా రైతాంగ వ్యయం:	రూ.2100 కోట్లు
ఉమ్మడి జిల్లాలో 2015లో పరాంపరగత్ కింద ఎంపిక చేసిన క్లస్టర్లు :	57
రైతుల సంఖ్య :	2850
శిక్షణ పూర్తిచేసుకున్న టీం లీడర్లు:	57 మంది
ఫలితం :	సున్నా

అధికారులేమన్నారంటే..

పరాంపరగత్ కృషి వికాస్ యోజనకు రూ.20 లక్షల నిధులు విడుదలయ్యాయని మళ్లీ క్లస్టర్ల వారీగా రైతులను ఎంపిక చేశామని వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించారు. చీటి విధానం అమలయ్యేలా చూస్తామని, విచ్చలవిడిగా ఎరువులు, పురుగు మందుల వాడకం వద్దని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయమొచ్చేలా చూడాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు.



సాంస్కృతిక సారధి రసమయి బాలకిషన్‌కు మట్టి విగ్రహాన్ని అందిస్తున్న తుల ఉమ

మట్టి గణపతికి జై!!



- పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు
- 20వేలకు పైగా విగ్రహాలను పంపిణీ చేసిన జడ్పీ ఛైర్‌పర్సన్

పర్యావరణ పరిరక్షణలో తనదైన ముద్ర వేసుకుంటున్నారు మన కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ తుల ఉమ.. కాలుష్య నియంత్రణ మండలి సభ్యురాలైన ఆమె.. తన వంతు బాధ్యతగా రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా, జిల్లాలోనూ మట్టి విగ్రహాలను ఉచితంగా అందించి చైతన్యం తీసుకురావాలని నిర్ణయించుకున్నారు. ఆ క్రమంలోనే జిల్లాలో పెద్దఎత్తున వివిధ పరిమాణాల్లో ఉన్న మట్టి వినాయకులను పంపిణీ చేయించారు.

న్యూస్‌టుడే, కరీంనగర్ పట్టణం

వినాయక చవితి పండుగ సందర్భంగా పెద్దఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తారు. ప్రతి కుటుంబంలోనూ విగ్రహాలను పూజించడం ఆనవాయితీ.. గతంలో మట్టి విగ్రహాలనే పూజించేవారు.. ఆధునికత సంతరించుకున్న తరువాత మట్టి స్థానంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ చేరి రసాయన రంగులు పులుముకుని అందంగా ముస్తాబైన గణపతులను ప్రతిష్ఠిస్తున్నారు. అందులో వాడిన రసాయనాలతో చెరువు నీరు కలుషితమవుతోంది. ఈ విధానాన్ని అరికట్టి మట్టి విగ్రహాలను పూజింపజేసి వాటిని నిమజ్జనం చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకునే అవకాశం ఉంది. అందుకోసమే కాలుష్య నియంత్రణ మండలి సభ్యురాలిగా రాష్ట్ర కమిటీలో మట్టి గణపతులను పెద్దసంఖ్యలో తయారు చేయించే ప్రతిపాదన పెట్టి అమలు చేయించడంలో తుల ఉమ ప్రధాన పాత్ర పోషించారు. విగ్రహాలతో పాటు వాటికి అలంకరించే రంగులు కూడా ప్రకృతి సిద్ధమైన మందార, మొగిలి, గులాబి, బంతి వంటి రకరకాల పూలతో తయారు చేసిన రంగులను వినియోగిస్తున్నారు. ఆకారంలోనూ అందంగా ఉండేలా చర్యలు చేపట్టారు. ప్రజలకు ఉచితంగా అందిస్తూ పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతున్నారు.

ఈ ఏడాది 20వేలకు పైగా పంపిణీ

కాలుష్య నియంత్రణ మండలి సభ్యురాలిగా నియమితులైన తర్వాత పాలకమండలి సమావేశంలో మట్టి విగ్రహాల ప్రాధాన్యత గురించి వివరించి వాటిని ప్రజల్లోకి తీసుకురావాలని సూచించారు. 2015-16లో తక్కువ మొత్తంలో మట్టి గణపతుల పంపిణీ జరిగింది. 2016-17లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తొమ్మిది వేలకు పైగా అన్ని రకాల మట్టి విగ్రహాలను జడ్పీ ద్వారా అన్ని ప్రాంతాలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ ఏడాది రాష్ట్రం మొత్తం మీద దాదాపు రూ. కోటితో 1.8 లక్షల విగ్రహాలను కాలుష్య నియంత్రణ మండలి తయారు చేయించింది. వాటిలో 80వేల వరకు జీహెచ్‌ఎంసీ పరిధిలో సరఫరా చేశారు. మిగిలిన వాటిలో 20వేల విగ్రహాలు ఉమ్మడి జిల్లాకు తెప్పించి ఉచితంగా పంపిణీ చేయడమే కాకుండా అన్ని మండలాల పరిధిలో మట్టి విగ్రహాల ప్రాధాన్యంపై సమావేశాలు ఏర్పాటు చేయించి జడ్పీ పాలక వర్గ సభ్యులు అధికారుల సమక్షంలో అవగాహన కల్పించారు. ఈమెతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు, విద్యా సంస్థలు, యువజన సంఘాలు, మట్టి విగ్రహాల గురించి ప్రచారం చేయడంతో వాటికి ప్రాధాన్యత పెరిగింది.

వెలిచాలలో అన్నీ మట్టిగణపతులే..

కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెలిచాల గ్రామంలో మూడేళ్లుగా మట్టి గణపతులకే ప్రాధాన్యం ఇస్తున్నారు. అక్కడి సర్పంచి, జడ్పీటీసీ సభ్యురాలు, ఎంపీపీ ఇతర ప్రజాప్రతినిధులు, యువజన, మహిళా సంఘాలు ఏకమై ఈ విషయంలో ఏకతాటిగా నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది గ్రామంలో 26 మట్టి గణపతులను నవరాత్రుల కోసం ప్రతిష్ఠించగా అందులో జిల్లా పరిషత్ ద్వారా ఐదు అడుగుల ఎత్తుగల రెండు విగ్రహాలను కూడా ఏర్పాటు చేశారు.



మట్టి విగ్రహాలను అందిస్తున్న వెలిచాల సర్పంచ్

మట్టిగణపతులనే పూజించాలి



- తుల ఉమ, జడ్పీ ఛైర్‌పర్సన్

ప్రజల్లో ఉన్న ఆసక్తిని గమనించి దానికి అనుగుణంగా పని చేపట్టినట్లయితే ఏదైనా సాధించవచ్చని గమనించాను. పర్యావరణ పరిరక్షణ విషయంలో మట్టి గణపతులను పూజించాలని ప్రచారం చేయడంతో పాటు వాటిని ప్రజలకు ఉచితంగా అందిస్తూ అవగాహన కల్పిస్తున్నాను. నేను ప్రజాప్రతినిధిగా లేకపోయినా కొందరికైనా మట్టి గణపతులను కొనుగోలు చేసి ఉచితంగా పంపిణీ చేయడం అలవాటు..

బొమ్మపలుకు

క్రీడలకు సెలవు.. పశువులకు నెలవు





కరీంనగర్‌లోని అంబేడ్కర్ స్టేడియం నిర్వహణ గాలికి వదిలేశారు. మైదానం అధ్వానంగా మారగా.. కనీసం గడ్డిని చదును చేసే పరిస్థితి లేదు. దీంతో బయటి నుంచి పశువులు వచ్చి స్టేడియంలో మేస్తున్నాయి.. అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.. నేడు 'క్రీడా దినోత్సవం' అయినా అధికారులు కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు.

-ఈనాడు, కరీంనగర్

వైద్య కళాశాలతో జిల్లా రూపురేఖలు మార్పు

అఖిల పక్ష సమావేశంలో వక్తలు ఉద్ధృతంగా ఉద్యమించాలని నిర్ణయం



సమావేశంలో పాల్గొన్న అఖిలపక్షం నాయకులు

మెట్‌పల్లి పట్టణం, న్యూస్‌టుడే: జగిత్యాల జిల్లాలో వైద్య కళాశాలను ఏర్పాటు చేస్తే జిల్లా రూపురేఖలు మారి సామాన్య పేదబడుగు బలహీన వర్గాల వారికి అవకాశం ఉంటుందని అఖిలపక్షం నాయకులు అభిప్రాయపడ్డారు. సోమవారం మెట్‌పల్లి పట్టణంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటుకై సాధన కమిటీ ఆధ్వర్యంలో అఖిలపక్షం నాయకుల రౌండ్ టెబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతు జగిత్యాల జిల్లా కేంద్రానికి ఇటు కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ మూడు జిల్లా మధ్యలో ఉన్న జగిత్యాలను ప్రధాన కేంద్రంగా చేసుకుని మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తే ఇక్కడి ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ప్రమాదాలు జరిగినపుడు అత్యున్నతమైన ఆసుపత్రికి తీసుకెళ్లాలంటే సుమారు 80 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోంది, దీంతో స్థానికులు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నారన్నారు. ఇకనైన ఈప్రాంత రాజకీయ నాయకులు, ప్రజాసంఘాలు, మహిళ సంఘాలు, యువజన సంఘాలు, విద్యార్థి సంఘాలు అందరు ఏకమై సమష్టిగా పోరాడాలని, తెలంగాణ రాష్ట్రంతో పాటు మెట్‌పల్లి డివిజన్ కేంద్రాన్ని ఏవిధంగా సాధించామో అదే పంతంలో మెడికల్ కళాశాల వచ్చే వరకు ఉద్యమించాలని పిలుపినిచ్చారు. అఖిలపక్షం నాయకులు సాంబారి ప్రభాకర్, మ్యాక లక్ష్మణ్, బండ శంకర్, గంప శ్రీనివాస్, కొమిరెడ్డి లింగారెడ్డి, మహంకాలి రాజన్న, ఆఫీజ్, కొటగిరి వెంకటస్వామి, రాజరత్నాకర్, మార్గం లింగారెడ్డి, గొల్లపల్లి రామాగౌడ్, ప్రదీప్, చెట్‌పల్లి లక్ష్మణ్, గుంటుక సదాశివ్, దయ్యరాజారాం, గుర్రాల విక్రమ్‌పటేల్, పొట్టప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థ మెరుగుపడుతుంది



నూతన జిల్లాలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తే విద్యా వ్యవస్థ మెరుగుపడుతుంది. చాలా మంది విద్యార్థులు జిల్లా ఉన్నత కళాశాలలు లేక దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకుంటున్నారు. నూతనంగా ఇక్కడ ఈ కళాశాలను ఏర్పాటు చేస్తే విద్యా వ్యవస్థతో పాటు విద్యార్థులను ఆదుకున్నవారవుతారు.

- భాజోజి భాస్కర్, భాజపా జిల్లా అధ్యక్షుడు

మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత



కొత్తగా ఏర్పడిన జగిత్యాల జిల్లాకు మొదట ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేయాలి. జిల్లా మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసి జిల్లా ప్రజలతో పాటు విద్యార్థులకు సౌకర్యం కల్పించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది. మెడికల్ కళాశాల ఏర్పాటు చేసే వరకు సమష్టిగా పోరాడుదాం.

- అయిల్నేని సాగర్‌రావు, తెదేపా జిల్లా అధ్యక్షుడు

పార్టీలకు అతీతంగా ఉద్యమించాలి



మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసే వరకు పార్టీలకు అతీతంగా ఉద్యమించాల్సిన అవసరం ఉంది. జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల వారు సమష్టిగా ముందుకు కదిలి ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లాల్సి ఉంది. కళాశాలను ఏర్పాటు చేస్తే ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

-టీవీ.సత్యం, విశ్వబ్రహ్మణ సంఘం, జిల్లా అధ్యక్షుడు

చక్కెర కర్మగారాన్నీ తెరిపించాలి



జగిత్యాల జిల్లాలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే ఏకైక రైతు ఆధారిత ఫ్యాక్టరీ అయినా ముత్యంపేట చక్కెర కర్మగారాన్ని తెరిపించి ఇటు రైతులను, అటు ప్రజలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఫ్యాక్టరీ మూతపడడం శోచనీయం. దీనికై జిల్లా అఖిలపక్షం కూడా కృషి చేయాలి.

- బెజ్జరపు శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు

ప్రజలకు ఖర్చులు తగ్గుతాయి



జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వం వైద్యకళాశాలను ఏర్పాటు చేస్తే జిల్లా ప్రజలతో పాటు గ్రామీణ, పక్క జిల్లాల ప్రజలకు కూడా ఎంతో మేలు. ప్రమాదాలకు గురైనప్పుడు త్వరగా వైద్యసేవలు అందించి వారి ప్రాణాలను కాపాడినట్లవుతుంది. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి వెంటనే మెడికల్ కళాశాలను జగిత్యాల జిల్లాలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

-గిరి నాగభూషణం, జగిత్యాల బల్దియా మాజీ ఛైర్మన్

1న సీపీఎస్ ఉద్యోగుల మహాధర్నా



నిరసన ప్రదర్శన చేస్తున్న జాక్టో సభ్యులు, ఉపాధ్యాయులు

కరీంనగర్ విద్యా విభాగం, న్యూస్‌టుడే : హైదరాబాద్‌లో వచ్చే నెల 1న సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండు చేస్తూ నిర్వహించే మహాధర్నాలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగం సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాముక కమలాకర్, చీటి భూపతి రావు పేర్కొన్నారు. కార్ఖనగడ్డలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం ధర్నాకు సంబంధించిన గోడపత్రికను వారు ఆవిష్కరించి మాట్లాడారు. సెప్టెంబరు 1, 2004న సీపీఎస్ అమలు జీవో వచ్చిన సందర్భంగా ఆ రోజును ఉపాధ్యాయ, ఉద్యోగ జీవితాల్లో చీకటి దినంగా పరిగణిస్తూ అదేరోజు మహాధర్నాను చేపట్టడం జరిగిందని చెప్పారు. ధర్నాలో పెద్ద ఎత్తున ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షుడు ఎం.శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు నాగరాజు, టపస్, డీటీఎఫ్, ఎస్టీయూ, ఆర్‌యూపీపీ నాయకులు మురళీధర్‌రావు, తిరుపతి, అనీటల్, బాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీపీస్ రద్దుకు జాక్టో నిరసన : సెప్టెంబరు 1, 2004 నుంచి అమల్లోకి వచ్చిన కాంట్రిబ్యూటరీ పింఛను విధానం(సీపీఎస్)ను రద్దు చేసి, పాత పింఛను విధానాన్ని వర్తింపజేయాలని డిమాండు చేస్తూ ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి కరీంనగర్ ఆధ్వర్యంలో పలు ఉపాధ్యాయ సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు పలువురు సోమవారం కరీంనగర్‌లోని కలెక్టరేట్ ముందు నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా జాక్టో స్టీరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. పింఛను బిక్ష కాదని, ఉద్యోగుల హక్కు అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానాన్ని అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత జీవోలను రద్దు చేసి, పాత పింఛను విధానాన్ని వర్తింపజేయాలని డిమాండు చేశారు. నిరసన కార్యక్రమంలో ఎస్టీయూ, పీఆర్టీయూ తెలంగాణ, టీటీఎఫ్, తెడీటీఎఫ్, టీఆర్టీయూ సంఘాల జిల్లా సభ్యులు కటకం రమేశ్, ఎస్.ప్రభాకర చారి, పల్లేపాటి వేణుగోపాల్ రావు, చొల్లేటి శ్రీనివాస్, బానోతు మోహన్‌నాయక్, రామాంజనేయులు తదితరులతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగిత్యాలలో ఒకరికి డెంగీ

జగిత్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో ఒకరికి డెంగీ సోకినట్లు వైద్యాధికారులు ధ్రువీకరించారు. స్థానిక మెహబూబ్‌పురాకు చెందిన ఖలీలొద్దీన్ తీవ్రజ్వరంతో బాధపడుతూ కరీంనగర్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య పరీక్షల్లో అతనికి డెంగీ సోకినట్లు నిర్ధారించిన అక్కడి వైద్యులు జగిత్యాల జిల్లా వైద్యాధికారులకు సమాచారం అందించారు. ప్రస్తుతం ఖలీలొద్దీన్‌కు అక్కడి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కాగా జిల్లా కేంద్రంలో డెంగీకేసు నమోదు కావడంతో స్పందించిన జిల్లా వైద్యశాఖ మెహబూబ్‌పురాలో మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించి కాలనీవాసుల రక్తనమూనాలు సేకరించనుంది. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఉప వైద్యాధికారి జైపాల్‌రెడ్డి 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

పొలంలో పడి రైతు మృతి



సత్యనారాయణరెడ్డి (పాతచిత్రం)

గంగాధర : గంగాధర మండలం కాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు దోర్నాల సత్యనారాయణరెడ్డి (36) పొలంలో ఆదివారం రాత్రి ప్రమాదవశాత్తు పడిపోయి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. హెడ్‌కానిస్టేబుల్ రాంమోహన్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. సత్యనారాయణరెడ్డి ఎప్పటిలాగే పొలం పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చే క్రమంలో పొలం ఒడ్డుపై ప్రమాదవశాత్తు కాలు జారి పొలంలో పడిపోయి అపస్మారక స్థితిలోకి చేరాడు. స్థానికులు గమనించి కరీంనగర్‌లోని ఓ ఆసుపత్రిలో చేర్పించగా అప్పటికే మృతి చెందాడు. మృతుడి భార్య అంజలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఆందోళన



మృతదేహంతో ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు

ఎరడపల్లి(శంకరపట్నం), న్యూస్‌టుడే: శంకరపట్నం మండలంలోని ఎరడపల్లి గ్రామ శివారులో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దూడం రాజమౌళి(47) మృతిచెందాడు. ఎస్సై ఎల్.శ్రీను కథనం ప్రకారం..ఎరడపల్లి గ్రామానికి చెందిన దూడం రాజమౌళి, కనకం భూపతి తిమ్మాపూర్ మండలంలోని ఓ ప్రైవేటు కళాశాలలో అటెండర్లుగా పనిచేస్తున్నారు. విధులు ముగించుకొని స్కూటీ వాహనంపై ఇంటికి బయలు దేరారు. ఎరడపల్లి గ్రామ శివారులోకి చేరుకోగానే ఎదురుగా వస్తున్న ఓ ద్విచక్రవాహనం స్కూటీని ఢీకొట్టింది. దీంతో వాహనం వెనక కూర్చున్న రాజమౌళి రోడ్డు కిందపడటంతో వెనకాల నుంచి వస్తున్న ట్రాక్టర్ అతనిపై నుంచి వెళ్లింది. తీవ్ర గాయాలపాలైన అతన్ని చికిత్స కోసం 108వాహనంలో కరీంనగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా రాజమౌళి మృతి చెందినట్లు ఎస్సై పేర్కొన్నారు. రాజమౌళి భార్య శోభారాణి ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ రాజమౌళి కుటుంబ సభ్యులు, బంధువులు నాలుగు గంటల పాటు ఆందోళన చేపట్టారు. కరీంనగర్ నుంచి ఎరడపల్లి గ్రామానికి తరలించిన మృతదేహం అంబులెన్స్‌లో ఉండగానే రోడ్డుపై ఆందోళన చేపట్టారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. రాజమౌళి మృతికి ట్రాక్టర్ యాజమాని, డ్రైవర్ కొయ్యడ రాములు కారణమంటూ అతడి ఇంటి ఎదుట మృతదేహంతో ఆందోళనకు దిగారు. సంఘటన స్థలానికి హుజూరాబాద్ గ్రామీణ వలయాధికారి రవికుమార్ చేరుకొని బాధిత కుటుంబ సభ్యులు, బంధువులతో మాట్లాడి ఆందోళన విరమింపజేశారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

కరీంనగర్ విద్యా విభాగం, న్యూస్‌టుడే : జిల్లాలోని కేజీబీవీల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు, సిబ్బంది సమస్యలు పరిష్కరించడంతో పాటు వారికి సమాన వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తూ టీఎస్‌యూటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి జి.ఆశోక్ మాట్లాడుతూ.. ఏడాది కాలంగా వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని అనేక రుపాల్లో వారు పోరాటాలు కొనసాగిస్తున్నా, పరిష్కారం కావడం లేదన్నారు. జీతాల పెంపుదలకు కేజీబీవీ సొసైటీ తీర్మానం చేసి రెండు నెలలైనా ఇప్పటి వరకు ఉత్తర్వులు ఇవ్వలేదని తెలిపారు. ముఖ్యమంత్రి చెప్పిన ప్రకారం రాష్ట్రంలోని కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానాలు ఉండవద్దని, వారందరినీ రెగ్యులర్ చేయకుండా, 9వ పీఆర్సీ ప్రకారమే వారికి వేతనాలు చెల్లిస్తున్నారన్నారు. సమాన పనికి సమాన వేతనాన్ని చెల్లించాలని గతేడాది సుప్రీంకోర్టు తీర్పునివ్వడంతో జడ్పీ, ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులతో సమానంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆశోక్, జిల్లా సభ్యులు బి.శ్రీనివాస్, కె.నర్సయ్య, కె.రజిత తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యం ప్రకారం సమస్యల పరిష్కారం



మాట్లాడుతున్న జిల్లా రెవెన్యూ అధికారి ఆయేషామస్రత్‌ఖానం

కరీంనగర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : డయల్ యువర్ కలెక్టర్‌కు వచ్చే ప్రజా సమస్యలను ప్రాధాన్యతక్రమంలో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఆయేషామస్రత్‌ఖానం అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో జిల్లా అధికారులతో కలిసి డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి పలువురు ఫోన్ చేసి సమస్యలను వివరించగా వాటిని పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వీణవంక మండలం నర్సింగపూర్ నుంచి స్వరూప మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇల్లు బిల్లు ఇంతవరకు రాలేదని తెలుపగా పరిశీలించి ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. జమ్మికుంట మండలం కోరపల్లి నుంచి ప్రకాశ్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపి రెండు నెలలు గడిచినా చర్యలు తీసుకోలేదని తెలుపగా విచారణ నివేదిక అందగానే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రామడుగు మండలం గోపాల్‌రావుపేట నుంచి రాజయ్య మాట్లాడుతూ ఫింఛన్ రావడం లేదని తెలుపగా ఎంపీడీఓకు దరఖాస్తు చేసి అట్టి దరఖాస్తు కాపీని డీఆర్డీవో కార్యాలయంలో ఇవ్వాలని, పింఛను మంజూరయ్యేలా చూస్తామని అన్నారు. జమ్మికుంట మండలం అంకుశపూర్ నుంచి షాజి మాట్లాడుతూ.. పద్మశాలి సంఘ భవనం నిర్మాణం పేరిట జిల్లా పరిషత్ నిధులతో స్వంత భవనం నిర్మించుకున్నారని తెలుపగా విచారణ చేసి చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా.రాజేశం, డిఆర్డీఓ వెంకటేశ్వర్‌రావు, డీఈఓ రాజీవ్, జడ్పీ సీఈఓ పద్మజారాణి, జిల్లా వ్యవసాయ అధికారి వాసిరెడ్డి శ్రీధర్, ఆర్డీఓ బూరుగు రాజాగౌడ్, కలెక్టరేట్ పరిపాలన అధికారి డిండిగాల రవీందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దేలయన్న
దేశంబు తెలుగేను
తెలుగు రేడ నేను
తెలుగొకండ
ఎల్లవారు వినగ
ఎరుగవే బాసాడి
దేశభాషలందు
తెలుగు లెస్స
– శ్రీకృష్ణదేవరాయలు

తెలుగు వెలుగులేవీ?

మాటల్లో తప్ప.. చేతల్లో అమలేదీ?

ప్రభుత్వ కార్యాలయాల్లో ఆంగ్లానికే ప్రాధాన్యం

కర్ణాటక, తమిళనాడు విధానం భేష్

విద్యాలయాల్లో ఆంగ్లానికే అగ్రభాగం

నేడు తెలుగు భాషా దినోత్సవం





కరీంనగర్ జిల్లా పాలనాధికారి కార్యాలయం

ఆంగ్ల పదాలతో కార్యాలయం

న్యూస్‌టుడే, కరీంనగర్ కలెక్టరేట్

ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగులోనే దస్త్రాలు నిర్వహించాలి. కార్యవర్తనాలు మాతృభాషలోనే జరగాలి. తదనుగుణంగా ఉద్యోగులకు శిక్షణనివ్వాలని ప్రభుత్వం పదేపదే ఆదేశాలిస్తున్నా, ఆచరణలో మాత్రం అటకెక్కింది.. 'మాటలు కోటలు దాటుతున్నా, చేతలు గడప దాటలేదన్నట్లు'గా ఉంది మాతృభాష పరిస్థితి.. తెలుగు భాషా మాధుర్యాన్ని భావితరాలకు అందించాల్సిన అవసరముందన్నది సుస్పష్టం.. కాళోజీ, సినారే, మండలి బుద్ధప్రసాద్ ఇలా ఎందరో మాతృభాషను విశ్వవ్యాప్తం చేసేందుకు అహర్నిశలు శ్రమించారు. కానీ ఆచరణలో ఆ మహనీయుల మాటలు ఆచరణకు నోచుకోవడం లేదు. జిల్లాలో కలెక్టరేట్ నుంచి జిల్లా కార్యాలయాలు, డివిజన్, మండల కార్యాలయాల్లో తెలుగును అమలు చేస్తున్నది అతికొద్దిమందే.. చిన్న చిన్న దస్త్రాల నుంచి కీలకమైన దస్త్రాల వరకు ఆంగ్ల భాషకే ప్రాధాన్యతనివ్వడం ఆందోళనకర పరిణామం..

బ్రిటిష్ పరిపాలన కాలంలో ఆంగ్లభాష ప్రాంతీయ భాషలకు ప్రాధాన్యం లేకుండా చేసింది. పరిపాలనా పరంగా ఆంగ్లంలోనే ప్రత్యుత్తరాలు సాగాయి. నేటికీ అదే విధానం కొనసాగుతోంది. తెలుగును అధికారికంగా అమలు చేయాలని స్పష్టంగా చెబుతున్నా, క్షేత్రస్థాయిలో పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో ఆంగ్లానికి అలవాటుపడిన ఉద్యోగులు, అధికారులు తెలుగు పదాలను మరిచిపోయారు. దస్త్రమంటే తెలియని ఉద్యోగులు, అధికారులు ఉన్నారంటే మాతృభాష పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.. గత పాలనాధికారి వీరబ్రహ్మయ్య పరిపాలనలో తెలుగే ఉండాలని స్పష్టంగా నిర్దేశించారు. ఆంగ్లంలో పంపిన దస్త్రాలను తిప్పిపంపారు. తెలుగులో వస్తేనే సంతకం చేయడంతో అధికారులు తెలుగులో దస్త్రాలను రూపొందించేందుకు ఒకరకంగా కుస్తీపడ్డారు. మాతృభాషలో దస్త్రాలను రూపొందించడంలో చాలా వెనుకబడి ఉండటంతో ప్రత్యేకంగా నల్గొండ జిల్లా నుంచి తెలుగు భాషా నిపుణులని తెప్పించి అధికారులు, ఉద్యోగులకు శిక్షణనిచ్చారు. ఏ దస్త్రాన్ని ఎలా రూపొందించాలి..? ఆంగ్ల పదాలకు సరిపడు తెలుగు అర్థాలు, అసలు తెలుగు దస్త్రాన్ని ఎలా తయారుచేయాలో క్షుణ్నంగా వివరించారు. పలువురు జిల్లా అధికారులు, డివిజనల్ అధికారులు, కలెక్టరేట్‌లోని ప్రత్యేక విభాగాలకు శిక్షణనిప్పించారు. గత జిల్లా రెవెన్యూ అధికారి వీరబ్రహ్మయ్య సమన్వయకర్తగా వ్యవహరించారు. జిల్లా మొత్తం అన్ని శాఖలకు శిక్షణనివ్వాలని నిర్ణయించగా వీరబ్రహ్మయ్య బదిలీపై వెళ్లడంతో పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది.

ఒక్కసారి ఆలోచించండి..

కాకి కోకిలలా పలకమంటే పలుకలేదు. కోకిల కాకిలా కూయమంటే కూయదు. ఇది ప్రకృతి సహజం. అలాంటప్పుడు మనకు తెలియని భాషను మనం ఎందుకు నెత్తికెక్కించుకోవాలి! అమ్మ భాష తెలుగును వదిలి ఆంగ్లభాషనే ఎందుకు ఆదరించాలి. తమిళులకు, కన్నడిగులకు అమ్మభాషతో రాని నష్టాలు మనకు వస్తాయనుకోవడం భ్రమే..

కార్యాలయ నామఫలకాలు ఆంగ్లంలోనా..

జిల్లా కార్యాలయాల నుంచి డివిజన్ కార్యాలయాల వరకు ఇప్పటికీ ఆంగ్లంలోనే నామఫలకాలు ఉండటం విశేషం.. జిల్లాలో శాఖలు 38 వరకు ఉండగా విభాగాలు 45కు పైగా ఉన్నాయి. సదరు విభాగాలు, కార్యాలయాలను సూచించే నామఫలకాలు ఆంగ్లంలోనే ఉన్నాయి. నామఫలకాలు తెలుగులోనే ఉండాలని రెండేళ్ల కిందట జిల్లా కార్యాలయాలకు స్పష్టంగా ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ క్రమంలో పలు శాఖలు తమ పేర్లను తెలుగులోకి మార్చగా, మరిన్ని కార్యాలయాలు తెలుగులోకి మార్చినట్లుగా మార్చారు. కార్పొరేషన్ అనే పేరును తెలుగులో రాయగా అసలు ఆ పదానికి తెలుగు అర్థం రాయకపోవడం విడ్డూరం. కలెక్టరేట్‌లోని విభాగాలకు ఇంకా ఆంగ్లంలోనే నామఫలకాలు ఉండటం విమర్శలకు తావిస్తోంది.

తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు భేష్

తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో తప్పనిసరిగా మాతృభాషను అమలు చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పనిసరిగా దస్త్రం సదరు ప్రాంతీయ భాషలో ఉండాల్సిందే.. ఎవరైనా ఇతర భాషల్లో దస్త్రాన్ని పంపిస్తే శాఖాపర చర్యలే.. అలాగే దుకాణ సముదాయాలకు, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాలయాలు ఇతర ఏవైనా మాతృభాషలో బోర్డులు ఉండాలి. ఒకవేళ అంగ్లభాషలో ఉంటే పైన తప్పనిసరిగా మాతృభాషలో ఏర్పాటు చేయాల్సిందే.. నామఫలకాలు ఇతర భాషల్లో జరిమానాలు విధిస్తున్నారు. దీంతో తప్పనిసరిగా తమిళ, కన్నడ భాషలు అమలవుతుండగా, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఇక ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాల్లో 12వ తరగతి వరకు మాతృభాష తప్పనిసరిగా అమలు చేస్తున్నారు. దీంతో భాషపై పట్టు సాధిస్తుండగా విశ్లేషణ నైపుణ్యం పెరుగుతుందని పలు సంస్థలు స్పష్టం చేశాయి.

శిక్షణతో తెలుగుకు వైభవం

పరిపాలనలో తెలుగు భాషకు ప్రాధాన్యం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తదనుగుణంగా జిల్లా పాలనాధికారి సర్ఫరాజ్ అహ్మద్ చర్యలు చేపట్టాలని ఉద్యోగులు, అధికారులు కోరుతున్నారు. గత పాలనాధికారి వీరబ్రహ్మయ్య చేపట్టిన విధానాలను అమలు చేస్తే తెలంగాణ రాష్ట్రంలో తెలుగును అమలు చేస్తున్న తొలి జిల్లాగా కరీంనగర్‌కు గుర్తింపు లభించే అవకాశం ఉంది. భాషా నిపుణులతో శిక్షణ తరగతులు నిర్వహించి జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో నిర్వహిస్తే తెలుగు భాష భావితరాలకు అందుతుందని ఉద్యోగవర్గాలు అభిలషిస్తున్నాయి.



తెలుగు వెలుగులెక్కడ?

ఆదర్శం.. ఈ అధికారులు

తెలుగును ఉగ్గుపాలుగా ఒంటబట్టించుకున్న ఈ ఉద్యోగులు జీవన గమనంలోనూ నేస్తంగా మలుచుకున్నారు. మాతృభాషంటే ఎనలేని అభిమానం కావడంతో వారి వారి పరిధుల్లో అక్షరీకరిస్తూ భావిపౌరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఒకరు కార్యవర్తనాల్లో తనదైన శైలిని చాటుతుంటే మరొకరు పాటల రచన, వ్యాఖ్యానంలో పర పదాలకు స్థానమివ్వని నైజం.. ఆపై తెలంగాణ మాండలికానికి చిరునామాగా నిలుస్తున్నారు.

కార్యవర్తనాల్లో ప్రత్యేకం నటరాజ్



బుద్ధప్రసాద్ నుంచి అవార్డు తీసుకుంటున్న నటరాజ్

ప్రభుత్వ కార్యాలయమంటే ఆంగ్లమే అగ్రభాగం.. కార్యవర్తనాలు, జీవోలు, తదితర అంశాలన్నీ ఆంగ్లంలోనే సాగుతుండగా.. తెలుగును కార్యవర్తనాల్లో అమలు చేస్తూ సైనికుడిగా అక్షరసేవ చేస్తున్నాడు నటరాజ్.. కరీంనగర్ కలెక్టరేట్‌లో భూకొలతలు, రికార్డుల శాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించే వి.నటరాజ్‌కుమార్‌ది మండలంలోని తీగలగుట్టపల్లి గ్రామం.. ప్రస్తుతం డిప్యూటేషన్‌పై పెద్దపల్లి కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్నారు. అయితే చిన్నతనంలోనే తెలుగు లేఖలు రాసే అలవాటున్న నటరాజ్ ప్రముఖుల ప్రశంసలు అందుకొన్నారు. దినచర్యలో మాట్లాడే మాటలు, రాసే రాతల్లో పరాయి భాషకే ప్రాధాన్యతనిస్తుండటంతో వారిలో మార్పునకు తన ప్రయత్నం దోహదపడుతుందనేది అతని అభిప్రాయం.. ఉమ్మడి జిల్లాలోని రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి కలెక్టరేట్లన్ని కలిపి ఈ ఒకేఒక్కడు నటరాజ్ తెలుగు అమలుకు సైనికుడి పాత్ర పోషిస్తున్నాడంటే అతిశయోక్తి కాదేమో. 2010లో ఉద్యోగంలో చేరిన నటరాజ్ తొలిరోజు నుంచి తెలుగులో నివేదికలు రూపొందించడం, కార్యవర్తనాలు నిర్వహించడం, ఉత్తర, ప్రత్యుత్తరాలు నిర్వహిస్తున్నారు. ఇతని సేవలకు మెచ్చిన ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం అధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్ 2013లో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

రచన.. వ్యాఖ్యానమైనా తెలుగుకే ప్రాధాన్యం - ఆదర్శం.. రవీందర్



కలెక్టరేట్ పరిపాలన అధికారి డిండిగాల రవీందర్‌ది ప్రత్యేక శైలి. విధి నిర్వహణలో స్వతహాగా దస్త్రం తయారుచేసే అవకాశం లేకపోవడంతో ప్రవృత్తితో సంతృప్తి పొందుతున్నారు. 'జానపద బ్రహ్మ'గా బిరుదు పొందిన రవీందర్ తెలంగాణ మాండలికాన్ని పాటల రచనలో విస్తృతం చేస్తున్నారు. రవీందర్‌ది జగిత్యాల జిల్లాలోని మల్యాల మండల కేంద్రం స్వస్థలం. చిన్నతనం నుంచి పరిసర ప్రజలు మాట్లాడే మాటలను గమనించడం, పొలాల్లో మహిళలు పాడే పాటలను లోతుగా తెలుసుకోవడం అలవాటుగా ఉండేది. ఈ క్రమంలో తెలంగాణ యాసలో పాటలు రాస్తూ జానపదాల రచనకు శ్రీకారం చుట్టారు. 1984లో ఎంఎస్సీ పూర్తి చేసి ఉద్యోగాన్వేషణలో ఉంటూనే, జానపద కళాకారుడిగా గుర్తింపు పొందారు. 1984లో ప్రభుత్వ ఉద్యోగం సాధించగా జిల్లాలోని కోరుట్ల, మెట్‌పల్లి, కొడిమ్యాల, హుజురాబాద్, సిరిసిల్ల తదితర ప్రాంతాల్లో విధులు నిర్వహించి, ప్రస్తుతం కలెక్టరేట్ పరిపాలన అధికారి(ఏఓ)గా విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగం రాకముందు వరకు తెలుగు రచనలు, వ్యాఖ్యానాలతో తీరికలేకుండా గడపగా ప్రస్తుతం విరామం దొరికినప్పుడల్లా ప్రవృత్తిని కొనసాగిస్తున్నారు. మొట్టమొదటిసారి తెలుగు జానపద ఆడియో రికార్డింగ్‌ను ప్రారంభించి అందరి మన్ననలు పొందారు. జానపద కెరటాలు అనే ఆడియో క్యాసెట్‌ను విడుదల చేశారు. 1989లో అప్పటి కలెక్టర్ ఐవీ సుబ్బారావు ఉన్న సమయంలో అక్షర ఉజ్వల సమితిల ఏర్పాటు దృష్ట్యా పాటలను పాడి అలరించారు. ఇప్పటివరకు 165 పాటలను అందించారు. గతేడాది జరిగిన గోదావరి అంత్య పుష్కరాలపై పాటను రాసి పాడిన ఆడియో సీడీని అప్పటి కలెక్టర్ నీతూప్రసాద్ ఆవిష్కరించారు.

'ఎల్లంపల్లి'కి భారీగా వరద నీరు

అంతర్గాం, న్యూస్‌టుడే: మండలంలోని శ్రీపాద ఎల్లంపల్లి జలాశయంలోకి 2 రోజులుగా ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద నీరు అధికంగా వచ్చి చేరుతోంది. దీంతో 1 మీటర్‌కు పైగా నీటి మట్టం పెరిగింది. శనివారం ఉదయం 144.80 మీటర్ల నీటిమట్టం ఉండగా సోమవారం సాయంత్రం 6 గంటలకు అది 145.76 మీటర్లకు చేరింది. అదేవిధంగా 12.2493 టీఎంసీల నీటి నిల్వ ఉండగా అది 14.3373 టీఎంసీలకు పెరిగింది. సోమవారం సాయంత్రం ప్రాజెక్టులో ఇన్‌ఫ్లో 3,757 క్యూసెక్కులు ఉండగా ఔట్‌ఫ్లో 660 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు నుంచి ఎన్టీపీసీకి 242 క్యూసెక్కులు, హైదరాబాద్ తాగునీటి సరఫరాకు 220 క్యూసెక్కులు సింగరేణి జైపూర్ విద్యుత్తు థర్మల్ కేంద్రానికి 90 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు. కాగా, జలాశయం పూర్తి సామర్థ్యం 148 మీటర్లు, నీటి నిల్వ 20.175 టీఎంసీలు కాగా ఆ మేరకు నీటిమట్టం కూడా పెరుగుతూ వస్తోంది. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు జలాశయం వద్ద నీటి నిల్వ వివరాలను నమోదు చేస్తూ, పర్యవేక్షిస్తున్నారు.



145.76 మీటర్లకు చేరిన నీటిమట్టం

విజేతలుగా మంథని, రామగుండం జట్లు

జగిత్యాల క్రీడా విభాగం, న్యూస్‌టుడే: జగిత్యాల పట్టణం మినీ స్టేడియంలో పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో పందొమ్మిది ఏళ్ల లోపు విభాగంలో జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల బాల, బాలికల జట్లకు ఖోఖో పోటీలను సోమవారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఈ పోటీలను బల్దియా అధ్యక్షురాలు టి.విజయలక్ష్మి ప్రారంభించారు. మొత్తం 12 బాలుర జట్లు, 14 బాలికల జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. చివరగా హోరాహోరీగా తలపడిన జట్లలో బాలుర విభాగంలో మంథని గురుకుల పాఠశాల జట్టు మొదటి స్థానం, మేడిపల్లి సాంఘిక గురుకుల సంక్షేమ పాఠశాల జట్టు రెండో స్థానం సాధించగా, బాలికల విభాగంలో మొదటి రెండు స్థానాల్లో రామగుండం, మల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జట్లు నిలిచాయి. కార్యక్రమంలో ప్రభుత్వ ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాల ప్రధానాచార్యుడు రామశర్మ, పోటీల నిర్వాహక కార్యదర్శి మధుజాన్సన్, పీడీలు ఎల్.హరిరాం, బి.రాజశేఖర్, అనిత, అనూష తదితరులు పాల్గొన్నారు.



ఖోఖో పోటీలో తలపడుతున్న జట్లు

Junior Inter

STUDY PLAN

Physics

Every student who wants to study Physics seriously, must collect and revise frequently all the basic formulae with detailed description along with related units from all the chapters (Follow the prescribed text book for this task.) Don't forget that text book reading is mandatory. Keenly go through every paragraph of each chapter/ subtopic.

ప్రతిభ

To get a glamourous score...

How to avoid Physics-O-Phobia?

Physics cannot exist without the continuous and compulsory support of Mathematics. Mathematics is the back bone of Physics. A student who wants to get a glamourous score (especially in competitive exams like IIT-JEE, NEET, AIIMS, JIPMER, EAMCET etc.,) in Physics, must have thorough working knowledge of school level Mathematics. The algebra, the trigonometry, the geometry and elementary ideas from calculus are much needed. Have good grip over the mathematical formulae from the above said topics to avoid, physics-O-Phobia. Finally remember "Mathematics is the Language of Physics."

- Go through solved examples, Summary and points to ponder (given at the end of each chapter.)
- For answering objective questions in Physics successfully and rapidly in various competitive exams, every student must have sound knowledge in following areas: Angles, directions, conversion of units, ratios (percentage of changes) and hand rules (Right hand rule & left hand rule). Derivatives & integrals.
- Work seriously on various graphs related to the chapters (Chapters 3, 5, 8, 10, 12, 13 & 14 from Text book).
- Concentrate on Universal Formulae like,
  i) $F_{net} = ma$ ii) $C_p - C_v = R$ iii) $\Delta U = n.C_v.\Delta T$
  iv) $PV = nTR$ v) $\frac{C_p}{C_v} = r$ vi) $\Delta Q = \Delta U + \Delta W$
- For fast calculations while answering objective questions it is worth remembering various physical constants in a easy way.

Ex: 1) $G = 6.67 \times 10^{-11}\ Nm^2\ Kg^{-2}$

2) $R = \frac{25}{3}\ J\ mol^{-1}\ k^{-1} = 2\ Cal\ mol^{-1}\ k^{-1}$

3) Wien's Constant, $b = 2.9 \times 10^{-3}$ m.k

4) Stefan's Constant

$\sigma = 5.67 \times 10^{-8}\ Wm^{-2}\ K^{-4}$

★ Every student who wants useful result in competitive exams must concentrate more on the following chapters:

1. Motion in a straight line (Chapter 3)
2. Motion in a plane (Chapter 4)
3. Laws of motion (Chapter 5)
4. Work, Energy and power (Chapter 6)

Core chapters in Physics (chapters 1–4)

5. System of particles and Rotational motion (Chapter 7)
6. Oscillations (Chapter 8)
7. Thermodynamics (Chapter 13)

★ One must have good grip on vectors (Addition, Resolution, Scalar multiplication with a vector, Dot Product & cross product).

First year chapters linked with Second year chapters

- Oscillations (Linked with Waves, Wave optics & Electromagnetic Waves of Second Year).
- Motion in straight line, Motion in a plane, Work Energy & Power are core chapters which are connected to second year topics like motion of charged particle through electric, magnetic fields & their combined fields.
- Thermodynamics, Thermal expansion of Gases & kinetic theory are chemistry overlapped chapters (one shot two birds!!)

Some useful tips for competitive exams:

- Don't neglect the chapter like physical World, units & Measurements, Kinetic Theory.



★ From the chapter "Physical World," questions on fundamental forces of nature, contribution of Indian Scientists (Sir C.V.Raman, S.Chandra Sekhar, J.C.Bose, S.N.Saha, S.N.Bose, H.J.Bhabha) are expected.

Ex. 1. The correct ascending order of fundamental forces of nature is - (To answer this remember GWESi: Gravitational Force, Weak nuclear Force, Electromagnetic Force & Strong Nuclear Force is increasing order).

2. The discovery of C.V.Raman is "in the field of inelastic scattering of light by molecules of a medium (Raman effect)."

★ Concentrate on link between technology & Physics (Table 1.2 in page No. 7 of I Year Text Book July, 2017 edition).

3. Relative strengths of fundamental forces of nature is 10^{-39}, 10^{-13}, 10^{-2}, 10^{0} (ascending order).

4. Conservation laws are applicable for physical quantities which are scalars as well as vectors.

★ Practice the numerical problems involving most important Laws of conservation of mass, moles, energy, linear momentum, angular momentum, electric charge.

★ Plane angle $(\theta) = \frac{\text{arc length}}{\text{radius}}$

★ Solid angle (Ω)

$= \frac{\text{intercepted area by a curved surface}}{(\text{radius})^2}$

Ex: The solid angle subtended by the curved surface of a hemi-sphere at the centre of its circular cross-section is

$$\frac{\frac{1}{2} \times 4\Pi r^2}{r^2} = 2\ \Pi \text{ Steradian.}$$

★ Concentrate on accuracy & precision (Both are NOT related to each other. Be Careful!!)

★ In calculating the errors in series combination of two springs, use the formula


$$\frac{1}{K} = \frac{1}{K_1} + \frac{1}{K_2} \Rightarrow \frac{\Delta K}{K^2} = \frac{\Delta K_1}{K_1^2} + \frac{\Delta K_2}{K_2^2}$$

(obtained by differentiation).


(This method can be extended to two capacitors in series, two resistors in parallel, two thin lenses in contact which are covered in second year chapters).

★ For all uniform motions i.e., with uniform speed or uniform velocity, use the formula S = tv.

★ For an object which is speeding up,



★ For an object which is slowing down



★ When a body starts from rest and moves with uniform acceleration, it will always speed up in the direction of acceleration and its path will be a straight line.

★ In the formulae such as

$S = Vt + \frac{1}{2}at^2$, 'S' is NOT distance travelled but it is displacement suffered by the body. Misunderstanding of this is a source of many possible mistakes.

★ Falling is easier than rising. This makes many vertically projected up body problems easy.

★ When a body moves along a straight line with uniform acceleration (a), the difference between the displacements during successive seconds will always have a magnitude 'a'.

★ If two objects 'A' & 'B' with an initial separation 'D', moving in mutual perpendicular directions with velocities V_A & V_B respectively then

1) if 'A' moves towards 'B', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_B}{\sqrt{V_A^2 + V_B^2}}$$

2) if 'B' moves towards 'A', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_A}{\sqrt{V_A^2 + V_B^2}}$$

★ In non-uniform circular motion, rate of change of speed gives the tangential acceleration

$\left(a_t = \frac{dv}{dt}\right)$ and rate of change of velocity gives the total acceleration which is the vector sum of the tangential and normal accelerations.

★ To remember which is a conservative force & which field is a conservative field use the memory links:

1) GEMS are conservative forces (Gravitational Force, Electric Force, Magnetic Force & Spring Force are conservative forces).


2) GEM is conservative field (Gravitational Field, Electric Field & Magnetic Field are Conservative Fields).

3) GEM forces are field forces (forces which require no physical contact)

★ Other forces between collection of atoms or molecules where physical contact is necessary are friction, normal force, tension, compression, buoyancy force & viscous force.

★ Non-conservative forces are friction, air resistance & viscous drag.

★ Tension is a force exerted by a string or rope or wire on a body that is tied to its end. Observe the diagram and notice that tension always pulls a body and never pushes.



★ Condition of equilibrium (both static & dynamic), $\Sigma F = 0$.

★ If an object is on the verge of option (i.e. about to move) maximum force of friction is involved & use $f_{max} = \mu_S.N$, remember normal contact Force 'N' need NOT be equal to weight of object.

★ When a block is on a rough horizontal surface and we apply a horizontal force on it to move pulling and pushing need the same force.

Expected Chapter wise Weightage for I.P.E (2017-18)

Name of the Chapter	VSAQ (2 Marks each)	SAQ (4 Marks each)	LAQ (8 Marks each)
1. Physical World	1	-	-
2. Units and Measurements	1	-	-
3. Motion in a straight line	1 (or)	1	-
4. Motion in a plane	1	1	-
5. Laws of Motion	1	1	-
6. Work Energy & Power	1 (or)	1	1
7. System of particles and Rotational Motion	1	1	-
8. Oscillations	-	-	1
9. Gravitation	1 (or)	1	-
10. Mechanical Properties of Solids	1 (or)	1	-
11. Mechanical properties of Fluids	1 (or)	1	-
12. Thermal properties of Matter	1	1	-
13. Thermodynamics	1 (or)	1	1
14. Kinetic Theory	1	-	-

Note: I.P.E paper contains '3' sections (A, B & C)

☛ Section-A contains Total '10' Questions (S.No. 1 to 10). All the '10' Questions should be answered. For each correct explanation 2 marks. ($10 \times 2 = 20$ marks)

☛ Section-B contains Total '8' Questions (S.No. 11 to 18). Any six questions should be answered. For each correct explanation '4' marks. ($6 \times 4 = 24$ marks)

☛ Section-C contains Total '3' Questions (S.No. 19 to 21). Any two Questions should be answered. For each correct explanation '8' marks. ($8 \times 2 = 16$ marks)



Writer:
G.V. Chandra Sekhar
Subject Expert

BANK EXAMS English

In many competitive examinations especially Bank Examinations these days as you know, English is one of the subjects in which your knowledge is tested. In fact your proficiency in English comes handy and plays a decisive role not only in the written exam but also in the interview and in your job and career later. Therefore it is imperative on your part to have a good working knowledge of English.

ప్రతిభ

English plays a decisive role in..



Writer:
M.Somasekhar Prasad
Senior Faculty
RACE Institute

Generally in these exams questions are set to test a candidate's ***four*** language skills namely *Reading, Writing, Listening and Speaking*. While in the written exam his /her reading and writing skills are put to test, in the interview his/her listening and speaking skills are tested. Acquiring some sound knowledge in these skills needs a prolonged and well planned practice. Again in the *Preliminary* exam, 30 questions in English language are to be answered in 15 - 20 minutes. Candidates need to have *speed* and *accuracy here* and a thorough *practical knowledge* of aspects like grammar and vocabulary immensely helps them. That "How to acquire these four skills and practical knowledge in them" may be a big question before you. In fact this is the problem of most of the candidates who appear for bank and other competitive exams.

★ According to one survey only 10 percent of Indians today can understand what is said and written in English and just two percent of us are really proficient in this language! Among us again there are many great writers than great speakers in English.

★ There are two ways in which you can acquire skills to use English effectively. First of all, pick up the habit of reading English newspapers and magazines daily. This helps you understand grammar, usage and vocabulary, besides improving your levels of general awareness. Listening to people who speak in English and watching English programmes on T V will also help you understand better the nuances in listening and speaking skills. Secondly, learn English grammar and other aspects in an orderly and systematic way. One popular method is first of all to have a thorough knowledge of *Parts of Speech*. This is essential as it makes learning about other things like the use of *Articles, Tenses, Voice and Transformation Sentences easier*.

Parts Of Speech

Parts of Speech are nothing but different kinds of words in English. There are about *one million words* in the language today and all these words, depending on the roles they play in a sentence, can be divided into eight groups. They are *Nouns, Pronouns, Verbs, Adverbs, Adjectives, Prepositions, Conjunctions, and Interjections*. Let us talk about Nouns in a nutshell.

Nouns

What is a Noun? The word Noun is from the Latin word,"Nomen" meaning 'Name'. So a noun is a 'word used for the name of a person, place and a thing'. Here 'Thing' means visible items like gold, silver, and wood, and invisible items like, anger, hunger, love, and wisdom. In the following examples:

1) **Balu** is a great **singer.**
2) **Bengaluru** is a beautiful **city**.

Here Balu, singer, Bengaluru and city are nouns. Since there are many thousands of nouns, experts have divided them into Five groups and they have some striking and distinctive features.

Kinds of Nouns

1) Proper Nouns
2) Common Nouns
3) Collective Nouns
4) Abstract Nouns
5) Material Nouns



Proper Nouns

It is a noun used for the name of a particular person, place, or a thing. In the above examples both Balu and Bengaluru are proper nouns.

Features:

1) They usually begin with a capital letter. For example Modi, Prasad, London, Mumbai.
2) We do not generally use Articles with them (Except in some special cases).

Common Nouns:

It is a noun used in general or commonly. We can use them to anybody without any restrictions. For example in place of Balu, we can say 'Suneetha is a singer or Geethamadhuri is a singer' Therefore they are called Common Nouns.

Features:

1) Most of Them have both singular and plural forms. For example, boy - boys, book - books, teacher - teachers.
2) We as a rule use Articles with them (except in some special cases).

Collective Nouns

It is a noun used for a group of persons and a collection of things. For example in the sentence 'The class is studying grammar', the word "class" stands for a group of students.

Features:

1) Most of them have both singular and plural forms. For example team - teams, army - armies, pack - packs, family - families.
2) We use Articles with them (except in some special cases).

Abstract Nouns

These are nouns used for our ideas, thoughts, feelings and stages in our life. For example Anger, Hunger, Love, and Knowledge, Childhood, Motherhood, English and Physics. are Abstract nouns. As these nouns stand for 'Shapeless' or 'Formless' things, we call them "Abstract Nouns". As the word Motherhood is 'drawn' from the common noun, Mother, and the word Childhood is 'taken' from the common noun Child, they are called "Abstract" Nouns.

Features:

1) Most of them have only one form. (in journalism some use words like 'deaths', 'moneys', 'hungers').
2) We do not usually use Articles with them (except in some special cases when talking about a particular situation like 'The health of the CM is improving').

Send your feedback to
pratibhadesk@eenadu.net

Material Nouns

Nouns used for the names of materials are Material Nouns. Gold, Silver, Iron, Copper, and Sugar. Since these materials have a shape and form, we can call them "Concrete Nouns".

Features:

1) Most of them have only one form.
2) We do not use Articles with them (except in some special cases like in comparisons - 'The Iron of India is superior to the Iron of Japan')

★ **Note:** For some grammarians, Nouns are of just two kinds - Concrete Nouns and Abstract Nouns. They put Proper Nouns, Common Nouns, Collective Nouns, and Material Nouns under the 'Concrete Nouns' category.

In many Competitive exams questions on Nouns often appear. Here are a few examples:

1. Mohan (1)/ always gives me (2)/ some good (3)/ advices (4)/. No error (5).

(Answer 4 as Advice has no plural form)

2. This (1)/ chair (2)/ is made (3)/ of the Iron (4)/ No error (5).

(Answer 4 as no Article is used before a material noun when used in a general sense).

3. My son (1)/ has learnt (2)/ alphabets (3)/ very easily (4)/ No error (5).

(Answer 3 as 'alphabet' is used in singular to mean 'English letters')

Countable Nouns

Nouns which have both singular and plural forms are Countable Nouns. Most of our Common Nouns and Collective Nouns are Countable Nouns.

Uncountable Nouns

Nouns which cannot be counted as 1, 2, 3, are Uncountable Nouns. Most of our Abstract Nouns, and Material Nouns come under this group.

Some Special Points

1) Some nouns are always plural: Trousers, shorts, ashes, tidings, riches, alms, proceeds, spectacles, scales, annals, stairs, customs, and wages. They usually take a plural verb except words like 'wages'- "The wages of sin is death" (The Bible). It also takes a plural verb some times like in the sentence,'Their wages are paid in full'.
2) Some Nouns are always Singular: information, luggage, money, fun, health, luck, staff, poetry, paper, stationery, harm, rubbish, pollution, leisure, conduct.
3) Some Nouns are Plural in form but Singular in meaning: innings, civics, linguistics, news, gallows. and subjects like physics, economics, mathematics.
4) Some Nouns are Singular in form but Plural in meaning: police, infantry, alphabet, cattle, poultry, peasantry, clergy.
5) Some Nouns have only one form but we can use them both as Singular and Plural: head quarters, deer, sheep, means, species, yolk.

A thorough knowledge of nouns helps you a lot in many ways and especially it helps you understand other Parts of Speech easily. And using just nouns, you can write powerful, and excellent sentences. Here are some such sentences:

✪ "I have nothing to offer but blood, toil, tears, and sweat"
- Winston Churchill

✪ "Friends, Romans, countrymen, lend me your ears; I come to bury Caesar, not to praise him"
- Shakespeare

✪ "The only thing we have to fear is fear itself"
- Shakespeare

✪ "Surely goodness and mercy shall follow me all the days of my life"
- The Bible

✪ "When beggars die there are no comets seen; The heavens themselves blaze forth the death of princes"
- Shakespeare

ఉద్యోగాలు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

★ ఖాళీలు: 66

★ టెక్నికల్ సూపరింటెండెంట్ - 3. అర్హత: హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

★ వర్క్ షాప్ సూపరింటెండెంట్ - 1. అర్హత: మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ.

★ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) - 1. అర్హత: టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం అవసరం.

★ వయసు: 30 సంవత్సరాలకు మించకూడదు.

★ మెడికల్ అటెండెంట్ - 34. అర్హత: పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ లేడీ మెడికల్ అటెండెంట్ - 15. అర్హత: మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన విద్యార్హతతోపాటు కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 2.

★ జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 9. పదోతరగతితోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో ఐటీఐ అవసరం. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ ఎవల్యూషన్ అసిస్టెంట్ - 1.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ ఎంపిక: కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు రుసుము: రూ.100. ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్లకు ఫీజు నుంచి మినహాయింపు లభిస్తుంది.

★ చివరి తేది: ***24 సెప్టెంబరు***

★ వెబ్ సైట్: **www.sscsr.gov.in**

హాయ్! బుజ్జీ!!

అక్క బాటలో నడిచేద్దామా!

జీవితానికి కొలమానం
డబ్బు కాదు సంతృప్తి,
సంతోషం
- భర్తృహరి



ఈ రోజు జాతీయ క్రీడా దినోత్సవం

సింధు అక్క తెలిసే ఉంటుందిగా... పరిచయం చేయక్కర్లేని పేరు... బ్యాడ్మింటన్‌లో దూసుకుపోతోంది.... ఆమధ్య ఒలింపిక్స్‌లో పతకం పట్టేసి బోలెడంత పేరు తెచ్చేసుకుంది... మరి ఇప్పుడైతే ఏకంగా ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజతం సంపాదించేసింది... ఇది మొదటిసారేం కాదు... ఇది వరకే ఈ అక్కకు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రెండు పతకాలొచ్చాయి... అయితే ఇవన్నీ ఒక్కసారిగా వచ్చిపడలేదు.... ఎంతో శ్రమ, సాధనతో సాధ్యమయ్యాయి.... మరి సింధు అక్క అన్ని విజయాలు ఎలా సాధిస్తుందో తెలుసుకుందామా!

ఇన్నిన్ని విజయాలు... భలే భలే పతకాలు... వరుసగా ఒక్కొక్కటిగా సింధు అక్క దగ్గరకొచ్చేస్తున్నాయ్. ఆమె లక్ష్యాలకు గెలుపు సూత్రాలేంటో చూద్దాం.. వాటిని మనమూ పాటించేద్దాం. ఎక్కువ ఇష్టపడుతున్నది అటు ఆటైనా ఇటు చదువైనా గెలుపు మంత్రంతో దూసుకుపోదాం. క్రమశిక్షణ, ప్రణాళిక, పట్టుదలతో అనుకున్నది సాధించేద్దాం. ఇంతకీ అక్క ఇందుకు ఏం చేసిందో ముందు చూద్దాం.

సింధు అక్క చిన్నప్పుడు సరదాగా బ్యాడ్మింటన్ ఆట ఆడటం మొదలుపెట్టింది. దానిపైనే ఎంతో ఇష్టం పెంచుకుంది. బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గోపీచంద్‌ని ఆదర్శంగా తీసుకుని ఎనిమిదేళ్ల వయసు నుంచే ఈ ఆటలో ముందుకు నడిచింది. అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడానికి కష్టపడింది.

నిజానికి ఈ అక్క వాళ్ల అమ్మానాన్న వాలీబాల్ క్రీడాకారులు. చిన్నప్పుడు వాళ్ల నాన్న వాలీబాల్ ఆడుతుంటే పక్కనే ఉన్న కోర్టులో ఈ అక్క బ్యాడ్మింటన్ ఆడేది. ఆ ఆసక్తి మరింత పెంచుకుని బ్యాడ్మింటన్‌లోనే శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రకరకాల పోటీల్లో ఆడేది. మీకు తెలుసా? సింధు అక్క అంత చిన్నవయసులోనే ఎప్పటికప్పుడు లక్ష్యాన్ని గురిగా పెట్టుకునేది. తన ముందున్న పోటీనే కసిగా ఆడేది. అలా అండర్ - 10లో ఆడితే అందులో గెలవడమే తన లక్ష్యం. అండర్ - 13లో ఆడుతున్నప్పుడు ఆ స్థాయిలో విజయం సాధించాలి అనుకునేదట. అంచెలంచెలుగా మెరుగ్గా ఆడటం నేర్చుకుంది. ఏ రంగంలోనైనా ఎదగాలంటే ఒక్కో మెట్టు ఎక్కి ఇలా ముందుకు వెళ్లాల్సిందే.



మనం పరీక్షలకు ముందు ఉదయాన్నే లేచి చదువుకోమంటే మారాం చేస్తాం... కానీ ఈ అక్క తన విజయాల కోసం చిన్నప్పటి నుంచే బోలెడంత సాధన చేసేది. అండర్ - 10 నుంచే గోపీ చంద్ దగ్గర శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రోజూ గంటల తరబడి కష్టపడేది. ఒలింపిక్స్ సమయంలోనైతే మూడు నెలల ముందు నుంచే సాధన చేసేది. ప్రణాళికతో ముందుకెళ్లింది. బలహీనతల్ని అధిగమించడానికి తగిన జాగ్రత్తలు తీసుకుంది. ఫిట్‌నెస్ కోసం తనకెంతో ఇష్టమైన ఐస్‌క్రీం, బిర్యానీలాంటి వాటిని తినడం కూడా మానేసిందట. ఒకసారి గెలిచానని అలాగే ఉండిపోకుండా మళ్లీ కొత్త లక్ష్యం పెట్టుకుంటూ దానికోసం మళ్లీ శ్రమిస్తూనే ఉంది.

■ 'ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే లక్ష్యాల్ని ఏర్పాటు చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. ఓటమితో ఆగిపోవద్దు. కష్టపడాలి. త్యాగాలు చేయాలి. అన్నింటికీ మించి భయం లేకపోవడమే మన అతి పెద్ద బలం' అంటూ మనకు సందేశం ఇస్తోంది సింధు అక్క. మనమూ ఈ అక్కను ఆదర్శంగా తీసుకుందాం. మనకు నచ్చిన రంగంలో గెలుపు కోసం ఇప్పటి నుంచే ముందుకు నడుద్దాం. ఏమంటారు మరి!?

2012- వరల్డ్ ర్యాంకింగ్స్‌లో చోటు	2013- ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం	2014- ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో కాంస్యం	2016- ఒలింపిక్స్‌లో రజతం	2017- తాజా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Exact = సరైనది
- సుతుడు = కొడుకు

నవ్వుల జల్లులు!

కిట్టు: నాకు చాలా భయంగా ఉందిరా...
బిట్టు: ఎందుకు?
కిట్టు: మన బడిలో ప్రదర్శనకు ఉంచిన బొమ్మను పగలగొట్టేశా్రనా...
బిట్టు: ఎంత పనిచేశావురా. అసలే ఆ బొమ్మ వందేళ్ల క్రితందట.
కిట్టు: అయితే ఫర్వాలేదులే. నేనింకా కొత్తదేమో అనుకున్నా!

టీచర్: రఘూ! ఈ మధ్య బడికి రావట్లేదేంటి?
రఘు: మీరే కదా టీచర్! ఇంటి దగ్గర కష్టపడి చదవమన్నారు!

- బి. రామారావు, నిజామాబాద్

ఒకే ఒకటి

ఆధారాలతో తెలుగు పదాలు నింపండి

1. Poet క
2. Dream క
3. Elephant క
4. Eye క
5. Frog క
6. Stick క
7. Story క
8. Pen క

- కె.గోపాల పిళ్లై, సంతపేట


చిలిపి ప్రశ్న



విదేశాల్లో ఉన్న వారు ఇక్కడి బంధువులతో ఎలా మాట్లాడతారు?

- గుడ్ల అన్నాజీరావు, పొందూరు

ఎవరు భిన్నం?



పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

O	X	B	E	N	O	H	P	O	X	A	S
T	R	I	A	N	G	L	E	M	A	X	A
T	E	P	M	U	R	T	A	C	Y	F	C
K	C	J	Q	K	F	R	C	L	A	L	L
Z	O	L	H	I	I	O	O	C	O	U	A
Y	R	U	O	M	R	P	I	J	L	T	R
P	D	G	B	D	H	N	N	T	L	E	I
I	E	A	I	O	O	A	I	U	E	M	N
A	R	O	N	M	B	P	R	B	C	U	E
N	N	E	R	Z	Y	C	R	A	S	R	T
O	S	A	O	R	G	A	N	A	D	D	F
T	H	R	A	T	I	U	G	O	H	I	K

ACCORDION, BANJO, CELLO, CLARINET, DRUM, FLUTE, GUITAR, HARMONICA, HARP, MARIMBA, ORGAN, PIANO, RECORDER, SAXOPHONE, TRIANGLE, TRUMPET, TUBA, XYLOPHONE

జవాబులు: ఒకే ఒకటి: 1.కవి 2.కల 3.కరి 4.కన్ను 5.కప్ప 6.కర్ర 7.కథ 8.కలం
చిలిపిప్రశ్న: నోటితోనే! ఎవరుభిన్నం: a


డాల్ఫిన్లు గుంపులుగా నిద్రిస్తాయా?



ప్రశ్న: డాల్ఫిన్ల సంగతులేంటి? అవి గుంపులుగా నిద్రిస్తాయట నిజమేనా?

- షేక్ బికారి, హైదరాబాద్

జవాబు: డాల్ఫిన్లు సముద్రపు నీటిలో నివసించే వేల్స్ జాతికి చెందిన అతి తెలివైన క్షీరదాలు. ఇవి ప్రపంచవ్యాప్తంగా లోతైన సముద్రపు నీటిలో చేపల్ని ఆహారంగా తీసుకుంటూ జీవిస్తాయి. ఇవి మామూలుగా బూడిద రంగులో ఉంటాయి. వీపు భాగం మాత్రం నల్లగా ఉంటుంది. డాల్ఫిన్లు చలాకీతనానికి పేరొందినవి. ఇవి నీటి నుంచి ఉపరితలంలోని గాల్లోకి గెంతుతూ చూపరులకు ఆహ్లాదం కల్గిస్తాయి. సముద్రంలో నావల వెంటే ఈదుతుండటం వాటికి సరదా. ఆవిధంగా అవి తమ శక్తి, సామర్థ్యాలను పెంపొందించుకుంటాయని శాస్త్రవేత్తల భావన. ఇవి ఒంటరిగా ఉండకుండా ఐదు నుంచి వందల సంఖ్యలో గుంపులుగా ఉంటాయి.



జీవశాస్త్రజ్ఞుల పరిశోధన ద్వారా డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు అవి నీటిలో ఒక వృత్తాకార మార్గంలో ఈదుతూ ఉంటాయి. అవి నిద్రించేటప్పుడు ఒక సమయంలో వాటి మెదడులోని సగభాగం మాత్రం నిద్రావస్తలోకి జారుకుంటుంది. మిగతా సగం మేల్కొని ఉంటుంది. అందువల్ల మందలోని ఒక్కో డాల్ఫిన్ ఆ మంద నుంచి విడిపోకుండా వాటితో కలిసే ఉండటానికి వీలవుతుంది. డాల్ఫిన్లు మేలుకొని ఉన్నప్పుడు ఈలల ద్వారా సంకేతాలు పంపుకుంటాయి. తద్వారా అవి ఒక దాని ఉనికిని మరొటి సులభంగా కనిపెట్టగలవు. కానీ అవి నిద్రలో ఉన్నప్పుడు అలా శబ్దాలు చేస్తే శత్రువులను ఆ ధ్వనులు ఆకర్షిస్తాయి. అందువల్ల వాటి ప్రాణాలకే ప్రమాదం. అందుకే డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు ఒంటరిగా ఉండకుండా గుంపులుగా ఏర్పడి వృత్తాకార మార్గంలో నిశ్శబ్దంగా తిరుగుతూ ఉంటాయి.

- ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు, హైదరాబాద్

సాంస్కృతిక వికాసానికి జాగృతి దోహదం

జాగృతి రాష్ట్రవ్యాప్త కవితాంజలిలో ఎమ్మెల్సీ నారదాసు

జగిత్యాల పట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణ సాంస్కృతిక వికాసానికి జాగృతి దోహదపడుతోందని ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు అన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో స్థానిక గీతా భవనంలో సోమవారం రాత్రి నిర్వహించిన రాష్ట్రవ్యాప్త కవి సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ కళల పరిరక్షణ కోసమే జాగృతి ఆవిర్భవించిందని ఉద్యమ సమయంలో సంస్థ ద్వారా మహిళల హక్కుల పరిరక్షణ, యువకుల వృత్తి నైపుణ్యాలను వెలికితీయడంలో ప్రధానపాత్ర పోషించిందని ప్రశంసించారు. సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో ప్రత్యేక రాష్ట్రం సాధించినప్పటికీ భౌగోళిక రాజకీయ విముక్తులమైనా సాంస్కృతిక అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ భాష, యాస, అస్తిత్వాన్ని, చరిత్రను కాపాడుకోవాలని వలసవాదులు గతంలో వీటిపట్ల మనల్ని అవమానపరిచి మన ఆత్మగౌరవం దెబ్బతీశారని అన్నారు. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సాంస్కృతిక పునాది నిర్మించాలని లక్ష్యాలను సాధించుకోవాలని జాగృతి ద్వారా ఇది సాధ్యమవుతుందని పేర్కొన్నారు. 31 జిల్లాల్లో కవులను సమీకరించి చేపట్టిన కవితాంజలి కార్యక్రమ రూపకర్త ఎంపీ కవిత కృషిని నారదాసు కొనియాడారు. కవులు సామాజిక అంశాలపై స్పందించాలని మంచిని ప్రోత్సహిస్తూ సమస్యలూ, చెడుపై సలహాలిచ్చేవిధంగా కవిత్వం ఉండాలని సూచించారు. తెరాస నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి పరిరక్షణలో జాగృతి సేవలు అభినందనీయమని అన్నారు. అనంతరం ప్రముఖ చరిత్రకారులు జైశెట్టి రమణయ్యను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన కవులు తమ కవితా సాహిత్యాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్‌ఆచార్య, జాగృతి జిల్లా శాఖ అధ్యక్షుడు అమర్‌దీప్, కన్వీనర్ భైరం హరికిరణ్, మిసాక్‌అహ్మద్, సాహితీవేత్తలు దాస్యం సేనాధిపతి, సంగవేని రవీంద్ర, జమున తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నారదాసు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ప్రమాదాల నివారణకు మంగళవారం ఆంజనేయస్వామిని ఎలా పూజించాలి? సింహ ద్వారంపై వక్రతుండ వినాయకుడి ప్రతిమ పెడితే అదృష్టం కలిసొస్తుందా?,08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: పిల్ల నచ్చింది (శ్రీకాంత్, రచన).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా బటర్ కర్రీ' మీచేతివంట 'వాల్‌నట్ బ్రౌనీ', 'తందూరీ ఆలూ', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ మంచూరియా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

'కింగ్' నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక చిత్రమాలిక

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: అగ్ని (నాగార్జున), 10-00: మార్నింగ్ షో: మురళీ కృష్ణుడు (నాగార్జున, రజని), మధ్యాహ్నం: 1-00: మాటినీ: కెప్టెన్ నాగార్జున (నాగార్జున, ఖుష్బూ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఆకాశ వీధిలో... (నాగార్జున, రవీనాటాండన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: గీతాంజలి (నాగార్జున, గిరిజ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – పాల కాయలు & మంగై అగ్రి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – పాల రొట్టె, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – స్పైసీ మింట్ పాప్‌కార్న్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - ఆకాకరకాయ పులుసు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - శైవ మీన్ కుజుంబు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – కార్న్ అండ్ స్పినాచ్ సూప్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బెండకాయ సలాడ్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అజ్వాయిన్ రాజ్మా కట్‌లెట్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్) – బర్మెస్ కోకోనట్ & చికెన్ నూడుల్స్ సూప్ అండ్ టొంగై, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - పూల్ మఖనీ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – రాగి కుకీస్ & బేక్డ్ పొటాటో, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – కొబ్బరి పులావ్, మ.2.30: చోటా షెఫ్ – టెంకాయ పొంగణాలు, మ.3.30: ఆహారవీధిలో – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - తీపి ఉండ్రాళ్ళు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీమహాగణపతి ఆలయం, బరంపురం, ఒడిశా, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధి వినాయక మందిరం, రేజింతల్, సంగారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ,10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 29-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - ఆంజనేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 అలిమేలు మంగ చరితం - నృత్యరూపకం, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 లక్ష్మీ తిరుపతమ్మ కథ, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం - శ్రీనివాసగద్యం - హనుమాన్ చాలీసా, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర 09-30 దేవీసప్తసతి - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీలలితా సహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 కనకధారస్తోత్రం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11.00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్‌చాలీసా, 06-00 శ్రీలలితా సహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృత కలశం, 08-00 మహాగణపతిం (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై.. జై.. గణేశా, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

జీ తెలుగు — **ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: ఇద్దరమ్మాయిలతో, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బుజ్జిగాడు.

మా — **ఉదయం:** 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: శ్రీరామదాసు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమ పువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: నీకు నేను నాకు నువ్వు, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని — **ఉదయం:** 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: **మా ఆవిడ మీదొట్టు మీ ఆవిడ చాలా మంచిది,** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: బిల్లా, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్.

HBO — **ఉదయం:** 06-40 రష్ అవర్ 2, 08-25 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 10-26 బ్రూస్ లీ : ది లెజెండ్, **మధ్యాహ్నం:** 11-59 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-28 ది ఇటాలియన్ జాబ్, **సాయంత్రం:** 04-26 వెల్‌కమ్ టు ది జంగిల్, 06-15 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్ మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్, **రాత్రి:** 09-00 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 10-54 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్.

కొర్రమీను, బొమ్మె చేపల పెంపకం

కొర్రమీను, బొమ్మె చేపల పెంపకంలో తీసుకోవల్సిన జాగ్రత్తలను కంపసాగర్ కేవీకే శాస్త్రవేత్త కె.వీరాంజనేయులు సూచించారు. వీటిని గాలి పీల్చే చేపలు అంటారు. ఇవి అనుబంధ శ్వాసాంగాలతో గాలిని పీల్చుతుంటాయి. అందువల్ల నీటి బయట కూడా చాలా సమయం బతుకగలుగుతాయి. ఇవి మాంసాహార చేపలు. వీటిలో కొవ్వు, ముళ్ళు చాలా తక్కువ. మాంసకృత్తులు, ఇనుము, అయోడిన్, విటమిన్లు ఎ,డి,ఇ,కె తోపాటు ముఖ్యమైన అమైనో ఆమ్లాలు అధికంగా ఉంటాయి. కొలెస్ట్రాల్ అసలు ఉండదు.

ఆహారపు అలవాట్లు: ఇవి బతికి ఉన్న జీవులను ఆహారంగా తీసుకోవడానికి ఇష్టపడతాయి. అనుబంధ ఆహారం కూడా వీటికి అలవాటు చేయవచ్చు. పిల్ల దశలో ఎక్కువగా జంతు సంబంధ ప్లవకాలను, లార్వాలను తింటాయి. ఫింగర్‌లింగ్ దశ, పూర్తిగా పెరిగిన చేపలు చిరుకప్పలను, చిన్న చిన్న చేపలను ఆహారంగా తీసుకుంటాయి. ఆహారాన్ని వేటాడి పట్టుకుని తినడం వీటికి ఇష్టం.


కొర్రమీను చేపలు

ప్రత్యుత్పత్తి: కొర్రమీను చేపలు జూన్-ఆగస్టు, నవంబర్-డిసెంబర్ మాసాల్లో సంతానోత్పత్తి జరుపుతాయి. ఇవి నీటిలో కలుపు మొక్కల మధ్య గుడ్లు పెడతాయి. గుడ్లు పెట్టడం, పిల్లల పరిరక్షణను ఆడ, మగ చేపలు కలిసి చేపడతాయి. గుడ్లు 1.2-1.5 మి.మీ. పరిమాణంలో పసుపు రంగులో ఉంటాయి. 24-35 గంటల్లో గుడ్ల నుండి పూర్తిగా ఎదగని చేప పిల్లలు వస్తాయి. గుడ్డు నుండి బయటికి వచ్చిన తొలిరోజు చేపపిల్ల 3.0-4.5 మి.మీ. పొడవు ఉంటుంది. 10 రోజుల్లో నారింజ రంగులోకి మారుతుంది. తరువాత శరీరం నలుపు, బూడిద వర్ణంలోకి మారుతుంది.

పెంపకం: కొర్రమీను చేపలను మోనోకల్చర్ (ఒకే జాతికి చెందిన చేపల పెంపకం) పద్ధతిలో పెంచుతారు. ఇవి అన్ని రకాల మంచినీటి కుంటల్లో పెరుగుతాయి. తక్కువ ఆక్సిజన్, తక్కువ లోతు ఉన్న నీటిలో కూడా వీటిని పెంచవచ్చు. నీరు పారే కాలువలు, పెద్ద జలాశయాల్లో కేజ్ చట్రాలను అమర్చి ఈ చేపలను విజయవంతంగా పెంచవచ్చు, చెరువులోని నీటిని తీసివేసి మళ్లీ చెరువును నింపే వసతి ఉన్నప్పుడు.. ఎక్కువ సాంద్రతలో చేప పిల్లలను వేసి అధికోత్పత్తి పొందవచ్చు, వేసిన చేప పిల్లల సంఖ్య, సరైన ఆహారం, నుంచి యాజమాన్య పద్ధతులను బట్టి ఉత్పత్తి ఉంటుంది. ఇవి సగటున 60-70 సెంటిమీటర్ల పొడవులో కనబడతాయి. సాధారణంగా 9 నెలల్లో 300-500 గ్రా., 11 నెలల్లో 500-800 గ్రా. తూకం పెరుగుతాయి. ఈ సైజు చేపలకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంటుంది.

– న్యూస్‌టుడే, త్రిపురారం

పశుపోషణలో ఇప్పుడు చేపట్టాల్సిన చర్యలు

వర్షాకాలం పశుగ్రాసాలకు అనుకూలంగా ఉంటుంది. వర్షాధారంగా అలసంద, పిల్లిపెసర వంటి పశుగ్రాసాల్ని మిశ్రమపంటగా సాగు చేసుకోవటం ద్వారా సత్ఫలితాలు ఉంటాయని సంగారెడ్డి పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు రామారావు రాథోడ్ తెలిపారు. అధిక విస్తీర్ణంలో పశుగ్రాసాల్ని సాగు చేసుకుని వేసవి కాలానికి సైలేజి రూపంలో నిల్వచేసి భద్రపరుచుకోవాలన్నారు. ప్రస్తుతం పశుపోషణలో ఆచరించాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు.

- వర్షాకాలంలో నీరు, మేత పరిసరాలు, వాతావరణం కలుషితమవటం, పశువులు ఈదురగాలులు, వర్షపు జల్లులకు గురికావటం, కొట్టాల్లో రొచ్చు, చెత్తాచెదారం చేరటం, నత్తలుండే ప్రదేశాల్లో మేపడం, జోరీగలు, గోమార్లు, దోమల సంఖ్య పెరగటం, వ్యాధిగ్రస్త పశువుల కళేబరాలను ఆరుబయట పడేయటం వల్ల పశువులకు గొంతువాపు, జబ్బవాపు, గాలికుంటు, దొమ్మ తదితర అంటువ్యాధులు, జీర్ణాశయపు జలగవ్యాధి, కుందేటివెర్రి, థైలేరియాసిస్ వంటి వ్యాధులు కూడా సోకుతాయి. వ్యాధుల నివారణకు శుచి-శుభ్రత పాటించాలి. నీరు, మేత కలుషితం కాకుండా చూడాలి. క్లోరినేషన్ చేసిన నీటిని వాడాలి. పశువుల్ని దూర ప్రాంతాలకు తరలించకూడదు.
- దోమలు, పేలు, మిన్నల్లులు వంటి బాహ్య పరాన్నజీవుల నిర్మూలనకు మందులు పిచికారీ చేస్తుండాలి. తడిసిన, కుళ్ళిన గడ్డిని పశువులకు మేపకూడదు. తప్పని పరిస్థితుల్లో ఎండబెట్టి మేపాలి. దాణా, పశుగ్రాసాలు తడిసి బూజు చేరకుండా జాగ్రత్తగా భద్రపరచాలి.
- పశువుల నీటి తొట్టిల్లో అయోడోఫర్, మెడిక్లోర్ వంటి మందుల్ని కలుపాలి. మరుగు నీరు వెంటనే పోయేలా చూడాలి.
- ఉరుములు, మెరుపులు, వర్షపు జల్లుల సమయంలో పశువులను బయటకు వదలకూడదు.
- వర్షాకాలంలో పాకల్లో తేమఎక్కువగా ఉంటే పుట్‌రాట్‌వంటి గిట్టల సమస్యలు ముఖ్యంగా సంకరజాతి ఆవుల్లో ఉత్పన్నమవుతాయి. కాబట్టి పాకల్లో నేలను పొడిగా ఉంచాలి. పుట్‌రాట్ చికిత్సకు మందులు వాడాలి.

– న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

ప్రజా ఫిర్యాదులపై తక్షణం స్పందించాలి

సిరిసిల్లపట్టణం, న్యూస్‌టుడే: ప్రజావాణిలో సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అందించే ఫిర్యాదుల పట్ల అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తక్షణమే స్పందించాలని జిల్లా సంయుక్త పాలనాధికారి షేక్ యాస్మిన్‌బాషా అన్నారు. సిరిసిల్ల కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పలువురి నుంచి ఆమె ఫిర్యాదులను తీసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిసారించాలని, వంద శాతం ఫిర్యాదుల పరిష్కారం చేయాలని అన్నారు. అలసత్వం వహించే అధికారులపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. అనేక శాఖల్లో ఫిర్యాదులను పరిష్కరించడంలో జాప్యం జరుగుతుందని, బాధితులు అనేక మంది ప్రజావాణికి ఒకే సమస్యపై వస్తున్నారని, సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికైనా తమ పనితీరు మార్చుకోవాలని అన్నారు. మొత్తం 79 దరఖాస్తులు రాగా వాటిలో రెండు పడక గదుల ఇళ్ల కోసం 55 దరఖాస్తులు, ఇతర దరఖాస్తులు 24 ఉన్నాయి. అనంతరం కలెక్టరేట్‌లో డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ 8 మంది తమ సమస్యలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్యాంప్రసాద్ లాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


ఫిర్యాదులు స్వీకరిస్తున్న జేసీ యాస్మిన్‌బాషా

జానపద జాతరను జయప్రదం చేయాలి

జిల్లా కేంద్రంలో ఈ నెల 29న జరిగే జానపద జాతర వేడుకలను పట్టణ, జిల్లా ప్రజలు భాగస్వాములై జయప్రదం చేయాలని జిల్లా సంయుక్త పాలనాధికారి షేక్ యాస్మిన్‌బాషా అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ జానపద జాతర పేరుతో జరగనున్న ఈ కార్యక్రమం వాసవి కల్యాణ మండపంలో సాయంత్రం 5.30 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు గ్రామీణ కళారూపాల ప్రదర్శన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం జిల్లా భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.


మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

కేజీబీవీ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని ధర్నా

సిరిసిల్ల(విద్యా విభాగం), న్యూస్‌టుడే: కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల సిబ్బందిని రెగ్యులర్ చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేకే.మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట కేజీబీవీ ఉపాధ్యాయులు సోమవారం ధర్నా నిర్వహించి, జిల్లా రెవెన్యూ అధికారి శ్యాంప్రసాద్‌లాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన హాజరై వారికి సంఘీభావం తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలు వారి సమస్యలు పరిష్కారం అవుతాయనుకొని ఆశపడ్డారని, కాని కేవలం ముఖ్యమంత్రి కుటుంబమే లబ్ధిపొందిందన్నారు. ఏ రంగంలో కూడా ఉద్యోగ నియామకాలు జరగలేదని, కేవలం పోలీసు రంగంలోనే నియామకాలు జరిగాయన్నారు. భారత రాజ్యాంగానికి విరుద్ధంగా ప్రజలు ఆందోళనలు, ధర్నాలు చేపట్టకుండా ప్రజాస్వామ్య హక్కులు, పౌరహక్కులను కాలరాస్తున్నారన్నారు. రాష్ట్రంలో మొత్తం 7000 మంది కేజీబీవీలు ఉన్నారని, వారికి కనీస వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. 10వ పీఆర్సీ ఆధారంగా ప్రత్యేకాధికార్లు, ఉపాధ్యాయులు, ఉద్యోగులకు వేతనాలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పాకాల శంకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి జక్కని నవీన్, ఉపాధ్యాయులు మధుసూదన్, రవీందర్, మహేందర్, జంగిటి రాజు, అనిత తదితరులు పాల్గొన్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడెపు రవీందర్, టీజేఏసి జిల్లా కన్వీనర్ బియ్యంకార్ శ్రీనివాస్, సీపీఎం నాయకులు పంతం రవి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మూషం రమేష్, సీపీఐ నాయకులు గుంటి వేణు సంఘీభావం తెలిపారు.

పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయం

వేములవాడ గ్రామీణం, న్యూస్‌టుడే: పాల ఉత్పత్తి దారుల సంక్షేమమే ధ్యేయమని కరీంనగర్ డెయిరీ ఛైర్మన్ రాజేశ్వర్‌రావు అన్నారు. సోమవారం అగ్రహారం పాల కేంద్రం ముందు కల్యాణ మండపంలో పాల ఉత్పత్తిదారుల కుటుంబాల పిల్లలకు ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమం జరిగింది. వేములవాడ, చందుర్తి, కోనరావుపేట, బోయినపల్లి మండలాలకు చెందిన 272 మంది విద్యార్థులకు రూ. 2,17,600ల విలువ గల ఉపకార వేతనాలను, సహజ మరణం పొందిన పలువురు పాడి రైతుల కుటుంబాలకు ఆర్థిక సాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ డెయిరీ సామర్థ్యంను 2 లక్షల నుంచి 5 లక్షల లీటర్లకు చేరుకోవడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని చెప్పారు. పాల ఉత్పత్తులను పెంచడానికి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన డెయిరీల ఏర్పాటుకు స్థలాలను పరిశీలన చేస్తున్నామన్నారు. పౌడర్ ఫ్యాక్టరీ, పాల ఉత్పత్తుల తయారీ కోసం 30 ఎకరాల స్థలంను కొనుగోలు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. పాడి పశువులకు 80 శాతం రాయితీపై తెలంగాణ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ బీమా సౌకర్యం కల్పిస్తుందన్నారు. ఇందుకు బీమా సంస్థలకు రూ.1.60 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. ఇంకా డెయిరీని విస్తరించి పాడి రైతులకు మెరుగైన సదుపాయాలు కల్పించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సహాయ మేనేజరు జి.రవీందర్, డైరెక్టర్ ఎం.ప్రభాకర్‌రావు, పర్యవేక్షకులు అనంతరెడ్డి, ఎల్లయ్య, శ్రీనివాస్, దేవరాజు, తిరుపతి, పాల ఉత్పత్తిదారులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తున్న ఛైర్మన్ రాజేశ్వర్‌రావు

జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక

ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే: ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో రెండు రోజులపాటు నిర్వహించిన ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల్లో గొల్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 21 మంది విద్యార్థులు ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్, పీఈటీ మధుకర్‌రెడ్డి సోమవారం తెలిపారు. అండర్-17 వాలీబాల్ విభాగంలో విద్యార్థినులు సహస్ర, రమ్య, అమూల్య, సంధ్య, సజ్ఞ, రూపిక, మనూషా, నిషాంత్, అండర్-14 వాలీబాల్ విభాగంలో వైష్ణవి, పూజిత, సహజ, రత్నమాల, కబడ్డీ, ఖోఖో విభాగాల్లో కల్పన, బావన, స్వాతి, నరేశ్, అనిల్, సాయికిరణ్, కబడ్డీ పోటీల్లో శ్రీవాణి, గణేశ్, వీరేందర్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. క్రీడల్లో రాణించిన విద్యార్థులను ఉపాధ్యాయులతోపాటు ఎస్‌ఎమ్‌సీ ఛైర్మన్ గరుగుల రమేశ్‌గౌడ్, సర్పంచి నాజీం అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు



ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లించాలని ధర్నా

సిరిసిల్ల(విద్యానగర్), న్యూస్‌టుడే: ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లించాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) జిల్లా కార్యదర్శి అజ్జు వేణు డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఐ నాయకులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2007లో మండెపెల్లి, ఇందిరమ్మ కాలనీ, సారంపెల్లి శివారులో అప్పటి ప్రభుత్వం ఇళ్లులేని నిరుపేదలకు పట్టాలు ఇచ్చిందని, ఇందిరమ్మ పథకంలో ఒక్కొక్క ఇల్లు నిర్మాణానికి రూ. 70,000 ఇచ్చిందని తెలిపారు. కూలీలు చేతిలో చిల్లిగవ్వ లేకపోయినప్పటికీ అప్పులు చేసి బేస్‌మెంట్, రెంటల్, రూఫ్ వరకు ఇళ్లు కట్టారని, ప్రభుత్వాలు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించక అవి పూర్తికాలేదన్నారు. వడ్డీలు కట్టలేక పేదల బతుకులు రోడ్లమీద పడ్డాయన్నారు. ఇప్పటికైనా పేదప్రజలకు న్యాయం చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల మల్లేశం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మంత్రి చంద్రన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు బూర శ్రీనివాస్, పోలు కొమరయ్య తదితరులు పాల్గొనగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి మద్దతు తెలిపారు.


181 టోల్‌ఫ్రీ నెంబరు గోడప్రతులను ఆవిష్కరిస్తున్న జేసీ, అధికారులు

మహిళా హెల్ప్‌లైన్ ప్రారంభం

సిరిసిల్లపట్టణం, న్యూస్‌టుడే: మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహిళా హెల్ప్‌లైన్‌ను వినియోగించుకోవాలని జిల్లా సంయుక్త పాలనాధికారి యాస్మిన్‌బాషా అన్నారు. సిరిసిల్లలోని కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం మహిళా హెల్ప్‌లైన్ 181 గోడ ప్రతులను అధికారులతో కలిసి ఆమె ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళా హెల్ప్‌లైన్ టోల్‌ఫ్రీ నెంబరును గృహహింస, లైంగిక వేధింపులు, వరకట్న వేధింపులు, బాల్య వివాహాలు, ఆడపిల్లల అమ్మకం, అక్రమ రవాణా నివారణకు వినియోగించుకొని రక్షణ పొందాలని పేర్కొన్నారు. అన్యాయం జరిగినా పలు సందర్భాల్లో పోలీస్ స్టేషన్‌లకు వెళ్లి ఫిర్యాదు చేయడానికి వెనుకడుగు వేసే బాధిత మహిళలకు ఈ 181 టోల్‌ఫ్రీ నెంబరుకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో శిశుసంక్షేమ శాఖ రీజినల్ ఆర్గనైజర్ గుగులోతు రేణ, జిల్లా అధికారి ఎం.సరస్వతి, జిల్లా రెవెన్యూ అధికారి శ్యాంప్రసాద్‌లాల్, డీఆర్‌డీవో రవీందర్, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి కృషి

సిరిసిల్లపట్టణం, న్యూస్‌టుడే: సిరిసిల్లలోని కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో సోమవారం దివ్యాంగులకు శిశు సంక్షేమ శాఖ రీజినల్ ఆర్గనైజర్ గుగులోతు రేణ ట్రైసైకిళ్లను పంపిణీ చేశారు. గంభీరావుపేట మండలం కొత్తపల్లికి చెందిన దివ్యాంగుడు మల్కాపురం దేవరాజు, శ్రీగాధకు చెందిన దండల పెంటయ్యలకు అందజేశారు. వైకల్యంతో ఇబ్బందులు పడుతున్న దివ్యాంగులకు ట్రైసైకిళ్లను, కావాల్సిన ఇతర సామాగ్రిని ప్రభుత్వం అందిస్తుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త పాలనాధికారి షేక్ యాస్మిన్‌బాషా, శిశు సంక్షేమ శాఖ అధికారి ఎం.సరస్వతి తదితరులు పాల్గొన్నారు.


ట్రైసైకిళ్లు పంపిణీ చేస్తున్న రేణ